



# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక | PEN POWER TELUGU DAILY | ప్రశ్నించడం మన హక్కు

సంపుటి : 9 సంచిక : 69 పేజీలు :12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : కాకినాడ శనివారం 15 నవంబర్ 2025 వెల : 5/-రూ ॥

VOLUME :9 ISSUE : 69 PAGES :12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : KAKINADA SAT 15 NOVEMBER 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Kakinada,Ongole,Visakhapatnam,Bapatla,Narasarao Peta, YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur


# ఏపీలో త్వరలో డ్రోన్ ట్యాక్సీలు...

## గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీగా నవ్యాంధ్రప్రదేశ్

- ఏపీలో కొత్త శకం... డ్రోన్, స్పేస్ సిటీలకు చంద్రబాబు, పీయూష్ గోయల్ శంకుస్థాపన
- ఏపీని గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీగా తీర్చిదిద్దుతున్నాం
- విశాఖలో సీఐఐ సదస్సు వేదికగా చారిత్రాత్మక ఘట్టం
- రాష్ట్రంలో డ్రోన్ సిటీ, ట్విన్ స్పేస్ సిటీలకు వర్చువల్ శంకుస్థాపన
- కార్యక్రమంలో పాల్గొన్న సీఎం చంద్రబాబు, కేంద్ర మంత్రులు
- చంద్రబాబు దార్శనికతను కొనియాడిన కేంద్ర మంత్రి పీయూష్ గోయల్
- ఓర్వకల్లులో 300 ఎకరాల్లో డ్రోన్ సిటీ నిర్మాణం
- ఈ ప్రాజెక్టులతో భారీగా పెట్టుబడులు, ఉద్యోగావకాశాలు







పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏరోస్పేస్, అంతరిక్ష రంగా ల్లో చారిత్రాత్మక ముందడుగు వేసింది. దేశంలోనే తొలిసారిగా ఏర్పాటు కానున్న 'డ్రోన్ సిటీ', 'ట్విన్ స్పేస్ సిటీస్' ప్రాజెక్టులకు ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్ర వాణిజ్య–పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ శుక్రవారం వర్చువల్ విధానంలో శంకుస్థాపన చేశారు. విశాఖపట్నంలో జరుగుతున్న సీఐఐ భాగస్వామ్య సదస్సు ఈ కార్యక్రమానికి వేదికైంది. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రులు రామ్మోహన్ నాయుడు, శ్రీనివాస వర్మ, రాష్ట్ర మంత్రులు టీజీ భారత్, బీసీ జనార్ధన్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కేవిస్ విజయానంద్, ప్రభుత్వ సలహాదారులు డాక్టర్ సతీష్ రెడ్డి, ఇస్రో ఛైర్మన్ ఎస్ సోమనాథ్ తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ, డ్రోన్, స్పేస్ సిటీలకు శంకుస్థాపన చేసుకోవడం రాష్ట్ర చరిత్రలో ఒక మైలురాయి అని అభివర్ణించారు. "సాంకేతికతలో 'ఫస్ట్ మూవర్స్ అడ్వాంటేజ్'ను అందిపుచ్చుకోవడంలో మేం ఎప్పుడూ ముందుంటాం. ఇప్పటికే క్వాంటం వ్యాలీని జనవరిలో ప్రారంభించబోతున్నాం, రాష్ట్రాన్ని గ్రీన్ హైడ్రోజన్ హబ్‌గా తీర్చిదిద్దుతున్నాం. ఇప్పుడు ఈ రెండు ప్రాజెక్టులతో మరో ముందడుగు వేశాం. త్వరలోనే రాష్ట్రంలో డ్రోన్ ట్యాక్సీలను అందుబాటులోకి తెస్తాం. ఇందుకు అవసరమైన డ్రోన్ ట్రాఫిక్ కంట్రోల్ సిస్టమ్‌ను ఏర్పాటు చేయాల్సి ఉంది. ఈ ప్రాజెక్టులకు కేంద్ర ప్రభుత్వం పూర్తి సహాయ సహకారాలు అందిస్తే, వీటిని మరింత వేగంగా, అద్భుతంగా తీర్చిదిద్దుతాం" అని చంద్రబాబు తెలిపారు. కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి చంద్రబాబు దార్శనికతను ప్రశంసించారు. "ఒకప్పుడు దేశంలో ఐటీకి గుర్తింపు లేని సమయంలోనే దాని భవిష్యత్‌ను ఊహించి, అవకాశాలను అందిపుచ్చుకున్న ఘనత చంద్రబాబుది. ఇప్పుడు డ్రోన్లు, స్పేస్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, క్వాంటం టెక్నాలజీ వంటి భవిష్యత్ రంగాల్లో కూడా ఆయన ముందున్నారు.

వివరాలు 2లో..



# బీహార్ ఎన్నికల్లో ఎన్డీఏ విజయభేరి

- బిహార్ ప్రజలు అన్ని రికార్డులు బద్దలుకొట్టారు
- బీహార్ ఎన్నికల ఫలితాలపై మోదీ, నితీశ్, జైశంకర్ ఏమన్నారంటే...!

- ప్రజలు అద్భుత తీర్పు ఇచ్చారన్న మోదీ
- వికసిత్ భారత్‌పై విశ్వాసం పెట్టుకున్నారన్న అమిత్ షా
- కూటమి ప్రభుత్వం పట్ల విశ్వాసంతో ప్రజలు గెలిపించారన్న జైశంకర్

పెన్ పవర్ డెస్క్:బీహార్ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి విజయం సాధించడంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్రమంత్రి అమిత్ షా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ తదితరులు 'ఎక్స్' వేదికగా స్పందించారు. రాష్ట్ర ప్రజలు అద్భుతమైన తీర్పు ఇచ్చారని ప్రధానమంత్రి మోదీ పేర్కొన్నారు. బీహార్‌లో సుపరిపాలన, అభివృద్ధి గెలిపించాయని అన్నారు. బీహార్ అభివృద్ధికి నూతన సంకల్పంతో పని చేసేందుకు ఈ చారిత్రక విజయం మరింత శక్తినిస్తుందని అన్నారు. సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్' వేదికగా ప్రధాని మోదీ తన సందేశాన్ని పంచుకున్నారు. "సుపరిపాలన విజయం సాధించింది. అభివృద్ధి విజయం సాధించింది. ప్రజా సంక్షేమ స్ఫూర్తి విజయం సాధించింది. సామాజిక న్యాయం విజయం సాధించింది" అని ఆయన పేర్కొన్నారు.

వివరాలు 2లో..

### బీహార్ లో కమలం హవా

**92 బీజేపీ**

**81 జేడీయూ**

- క్లీన్ స్వీప్ చేసిన ఎన్డీఏ కూటమి
- ఏకంగా 200 సీట్లకు పైగానే ఆధిక్యత
- మహాఘట్ బంధను షాక్
- 35 స్థానాల్లో మాత్రమే లీడ్
- తేజస్వీతో సహా టాప్ లీడర్ల వెనుకంజ
- నితీష్ కుమార్ మంత్రులు ముందంజలో
- ఏ దశలోనూ ఎన్డీఏకి పోటీ ఇవ్వని మహాఘటబంధన్
- సీమాంచల్లో జేడీయూకి షాక్
- అన్ని స్థానాల్లో ఎన్డీఏ కూటమిదే హవా

## 'యాక్షన్ టెసా'కు మంత్రి లోకేశ్ ఆఫర్... ఏపీలో తయారీ యూనిట్



వివరాలు 2లో..

- యాక్షన్ టెసా సీఈవో వివేక్ జైన్‌తో మంత్రి నారా లోకేశ్ భేటీ
- విశాఖలో జరుగుతున్న సీఐఐ సమ్మిట్‌లో కీలక చర్చలు
- ఏపీలో తయారీ యూనిట్ ఏర్పాటు చేయాలని లోకేశ్ ఆహ్వానం
- సెకండరీ ఎండిఎఫ్ యూనిట్‌పై మంత్రి ప్రతిపాదన
- ప్రభుత్వ ప్రతిపాదనను పరిశీలిస్తామన్న కంపెనీ సీఈవో
- దేశంలోనే ప్రముఖ ఇంజనీర్డ్ కలప తయారీ సంస్థ యాక్షన్ టెసా

## జానపద గాయకురాలి నుంచి ఎమ్మెల్యేగా..

### అతిచిన్న వయస్సులో అలీ నగర్ నుంచి గెలిచిన మైథిలీ ఠాకూర్



వివరాలు 2లో..

- సమీప ఆర్జేడీ అభ్యర్థి బినోద్ మిశ్రాపై 11 వేల పైచిలుకు ఓట్ల తేడాతో గెలుపు
- గెలుపు అలీ నగర్ ప్రజలదేనన్న మైథిలీ ఠాకూర్
- బీజేపీ పట్ల ప్రజలు విశ్వాసం ఉంచారన్న మైథిలీ ఠాకూర్

## బీహార్ ఫలితాలు నిజంగా ఆశ్చర్యపరిచాయి.. అందుకే మేం ఓడిపోయాం

- బీహార్ ఎన్నికలు మొదటి నుంచి న్యాయంగా జరగలేదన్న రాహుల్ గాంధీ
- రాజ్యాంగ, ప్రజాస్వామ్య పరిరక్షణకు పోరాడుతున్నామన్న కాంగ్రెస్ నేత
- బీహార్‌లో 61 స్థానాల్లో పోటీ చేసి 6 స్థానాల్లో గెలిచిన కాంగ్రెస్



పెన్ పవర్ డెస్క్:బీహార్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ స్పందించారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్' వేదికగా ట్వీట్ చేశారు. బీహార్‌లో ఫలితాలు ఆశ్చర్యకరంగా ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. బీహార్ ఎన్నికలు మొదటి నుంచి న్యాయంగా జరగలేదని ఆయన ఆరోపించారు. ఈ కారణంగానే తమ పార్టీ ఓటమి పాలైందని తెలిపారు.రాజ్యాంగం,

వివరాలు 2లో..

## "టైగర్ అభీ జిందా హై"...

### తిరుగులేని విజయంతో విమర్శకుల నోళ్లు మూయించిన నితీశ్ కుమాం



- బీహార్ ఎన్నికల కౌంటింగ్‌లో ఎన్డీఏ ఘన విజయం
- "టైగర్ అభి జిందా హై" నినాదాన్ని నిజం చేసిన ఫలితాల సరళి
- ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ నాయకత్వానికే ప్రజల పట్టం
- విమర్శలను తిప్పికొట్టి తన రాజకీయ పట్టు నిలుపుకున్న నితీశ్
- 'జంగిల్ రాజ్' నుంచి రాష్ట్రాన్ని గట్టెక్కించిన నేతగా చెరగని ముద్ర

వివరాలు 2లో..

## పరకామణి కేసు ఫిర్యాదుదారు సతీశ్ కుమార్ ది హత్యే...

### డాక్టర్ల ప్రాథమిక నిర్ధారణ

- పోస్టుమార్టంలో వెలుగులోకి వచ్చిన కీలక నిజాలు
- తల వెనుక గొడ్డలితో నరికినట్లు గుర్తింపు
- శరీరంలో పలుచోట్ల విరిగిన ఎముకలు
- దర్యాప్తు కోసం 12 ప్రత్యేక పోలీసు బృందాల ఏర్పాటు
- తాడిపత్రి సమీపంలో రైలు పట్టాలపై లభ్యమైన మృతదేహం



వివరాలు 2లో..

# అభివృద్ధికి మార్గాలు ఇవే




పెన్ పవర్ డెస్క్:పెట్టుబడులు, నూతన ఆవిష్కరణలు, భాగస్వామ్యాలే రాష్ట్ర అభివృ ద్ధికి మూలస్తంభాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. విశాఖపట్నంలో జరుగుతున్న 30వ సీఐఐ భాగస్వామ్య సదస్సు ప్రారంభ ప్లీనరీలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. సీఐఐ భాగస్వామ్య సదస్సును కేవలం పెట్టుబడుల కోసం మాత్రమే చూడొద్దని నెట్వర్కింగ్ కోసం, మేధోపరమైన చర్చల కోసం, ఆవిష్కరణల కోసం ఏర్పాటు చేశామని అన్నారు. సౌదీ, రష్యా, యూకే, ఆస్ట్రేలియా, జర్మనీ, శ్రీలంక, జపాన్, కెనడా తదితర దేశాల ప్రతినిధులు ఈ సదస్సుకు హాజరు కావటం సంతోషాన్ని కలిగిస్తోందన్నారు. పరస్పరం పెట్టుబడుల భాగస్వామ్యంతోనే

వివరాలు 2లో..

- విశాఖపట్నంలో 30వ సీఐఐ భాగస్వామ్య సదస్సు
- అభివృద్ధికి పెట్టుబడులు, ఆవిష్కరణలే కీలకమన్న సీఎం చంద్రబాబు
- పరిశ్రమల ఏర్పాటుకు 50 వేల ఎకరాల ల్యాండ్ బ్యాంక్
- ప్రకృతి వ్యవసాయం, ఆక్వా రంగాల్లో ఏపీకి అగ్రస్థానం
- గ్లోబల్ బ్రాండ్‌గా గుర్తింపు పొందిన అరకు కాఫీ
- కేంద్రంలో సుస్థిర ప్రభుత్వం పెట్టుబడులకు అనుకూలం అని వెల్లడి

# ఎడిటర్ వ్యూ

## పవన్ దూకుడు.. ఫలితం త్వరలోనే.. !

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్.. పలు అంశాలపై నిశితంగా దృష్టి పెడుతున్నారు. తన శాఖలకు సంబంధించే కాకుండా.. తన పార్టీకి చెందిన కందుల దుర్గేష్, నాదెండ్ల మనోహర్ శాఖలకు సంబంధించి కూడా ఆయన పర్యవేక్షణ చేస్తున్నారు. ఆయా శాఖల్లో జరుగుతున్న పరిణామాలు.. వెలుగు చూస్తున్న అ క్రమాలపై పవన్ ఓ కన్నేస్తున్నారు. ఈ క్రమంలోనే బియ్యం అక్రమ రవాణా సహా.. అటవీ సంపద అక్ర మాలు.. పంచాయతీ నిధులు వంటివాటిపై దృష్టి పెట్టారు.గతంలో బియ్యం అక్రమ రవాణాపై పవన్ ప్రత్యేకంగా దృష్టి పెట్టారు. ముఖ్యంగా కాకినాడ పోర్టు నుంచి రేషన్ బియ్యం తరలి పోకుండా చర్యలు తీసుకుంటున్నట్టు చెప్పారు. అదేసమయంలో రేషన్ మాఫియా పై ఉక్కుపాదం మోపుతున్నట్టు కూడా ప్రకటించారు. ఇక, ఇప్పుడు అటవీ సంపద, భూములు, ముఖ్యంగా ఎర్రచందనం వంటి వాటిని సీరియస్‌గా తీసుకున్నారు. అయితే.. ఇక్కడే పలు సందేహాలు తెరమీదికి వస్తున్నాయి. పవన్ ఇప్పటి వరకు ఆగ్రవేశాలు ప్రదర్శించినా.. వాటి లో రిజల్ట్ మాత్రం కనిపించలేదు. ఇదీ.. ఇప్పుడు జరుగుతున్న చర్చ. తాజాగా పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని కార్నర్ చేస్తున్నారన్న వాదన వైసీపీ నుంచి వినిపిస్తున్న నేపథ్యంలో పవన్ ఇప్పటి వరకు తీసుకున్న నిర్ణయాలు.. ఇచ్చిన ఆదేశాలతో ఏమేరకు సక్సెస్ అయ్యారన్నది ప్రశ్న. అయితే..గతంలో సోషల్ మీడియాపై ఉక్కుపాదం మోపి.. పోసాని కృష్ణ మురళి సహా అనేక మందిని లైన్‌లోకి తీసుకువచ్చినట్టే.. ఇప్పుడు కూడా అదే తరహాలో అక్రమార్కు లకు చెక్ పెడతారని జనసేన వర్గాలు చెబుతున్నాయి.అదేవిధంగా రేషన్ అక్రమాలకు సంబంధించిమాజీ మంత్రి పేర్ని నాని కుటుంబంపై కూడా అప్పట్లో చ ర్యలు తీసుకున్నారు. దీంతో కృష్ణాజిల్లాలో అక్రమాలు దారిలో పడ్డాయి. ఇలానే ఇప్పుడు దృష్టి పెట్టిన సమస్యలు కూడా పరిష్కారం అవుతాయని పరిశీలకులు చెబుతున్నారు. ఇతర నేతల మాదిరిగా పవన్ తొందర పడే మనస్తత్వం లేదని. ముందుగా అధ్యయనం చేసి.. నెమ్మదిగా కార్యాచరణను ప్రారంభిస్తారని అంటున్నారు. చివరకు అక్రమార్కులకు చుక్కలు చూపించడం ఖాయమని జనసేన వర్గాలు చెబుతున్నాయి.

### బీహార్ ఫలితాలు నిజంగా ఆశ్చర్యపరిచాయి..

## అందుకే మేం ఓడిపోయాం

- మొదటి పేజీ తరువాయి

ప్రజాస్వామ్య పరిరక్షణకు తాము పోరాడుతున్నామని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. ఈ ఫలితాలను సమీక్షిస్తామని ఆయన స్పష్టం చేశారు. ఇది రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడానికి జరుగుతున్న పోరాటమని ఆయన వ్యాఖ్యానించారు. మహాఘట్‌బంధన్‌పై విశ్వాసం ఉంచి ఓటు వేసిన ఓటర్లకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ-జేడీయూ కూటమి 200కు పైగా స్థానాలు గెలుచుకోగా, ఆర్జేడీ-కాంగ్రెస్ నేతృత్వంలోని మహాఘట్‌బంధన్ 34 సీట్లకు పరిమితమైంది. కాంగ్రెస్ పార్టీ 61 స్థానాల్లో పోటీ చేసి 6 స్థానాల్లో మాత్రమే విజయం సాధించింది. బీహార్‌లో కాంగ్రెస్ పార్టీకి ఇది రెండో అత్యంత దారుణ ఓటమి. 2010లో కాంగ్రెస్ పార్టీ 4 స్థానాలు మాత్రమే గెలుచుకుంది.

# బీహార్ ఎన్నికల్లో ఎన్డీఏ విజయభేరి

- మొదటి పేజీ తరువాయి

"రాబోయే కాలంలో బీహార్ అభివృద్ధి కోసం మరింత చురుకుగా పనిచేస్తాం. రాష్ట్ర మౌలిక సదుపాయాలకు, సంస్కృతికి కొత్త గుర్తింపును అందిస్తాం. ఇక్కడి యువ శక్తి, మహిళా శక్తికి ఉజ్వల భవిష్యత్తు కోసం తగిన అవకాశాలు కల్పిస్తామని భరోసా ఇస్తున్నాను" అని మోదీ తెలిపారు.ఎన్డీయేకు ఈ చారిత్రక విజయాన్ని అందించిన బీహార్ ప్రజలకు ప్రధాని మోదీ ప్రగాఢ కృతజ్ఞతలు తెలిపారు. ఈ ప్రజా తీర్పు, ప్రజలకు సేవ చేయడానికి, బీహార్ కోసం కొత్త సంకల్పంతో పనిచేయడానికి తమకు మరింత శక్తినిస్తుందని అన్నారు. ఈ విజయం వెనుక ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ కృషి ఎంతో ఉందని ప్రశంసించారు. "ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ జీకి, ఎన్డీయే కుటుంబ సహచరులైన చిరాగ్ పాశ్వాన్ జీ, జితన్ రామ్ మాంఝీ జీ, ఉపేంద్ర కుష్వాహా జీలకు ఈ అద్భుత విజయానికి నా హృదయపూర్వక అభినందనలు" అని ఆయన పేర్కొన్నారు.అదేవిధంగా, ప్రతిపక్షాలు ప్రచారం చేసిన ప్రతీ అబద్ధాన్ని గట్టిగా తిప్పికొడుతూ, తమ అభివృద్ధి అజెండాను ప్రజల్లోకి తీసుకెళ్లిన ఎన్డీయే కార్యకర్తల అవిశ్రాంత శ్రమ వల్లే ఈ విజయం సాధ్యమైందని మోదీ అన్నారు. ప్రతి కార్యకర్తను హృదయపూర్వకంగా అభినందిస్తున్నట్లు తెలిపారు.

ఇక, వికసిత్ భారత్‌పై విశ్వాసం పెట్టుకున్న ప్రతి ఒక్కరి విజయమిదని అమిత్ షా పేర్కొన్నారు. జంగల్ రాజ్, బుజ్జగింపు రాజకీయాలు చేసేవారు ఏ వేషంలో వచ్చినా వారికి దోచుకునే అవకాశం లభించదని పేర్కొన్నారు.

బీహార్ ఎన్నికల్లో ప్రజలు ఎన్డీయే కూటమికి చారిత్రాత్మక తీర్పు ఇచ్చారని కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి ఎస్. జైశంకర్ అన్నారు. అపూర్వ విజయం సాధించిన నేపథ్యంలో ఆయన మోదీ, నితీశ్ తదితరులకు అభినందనలు తెలియజేశారు. డబుల్ ఇంజిన్ సర్కార్ సారథ్యంలోనే బీహార్‌లో సుపరిపాలన, అభివృద్ధి కొనసాగుతుందని అన్నారు.మోదీ, నితీశ్ ప్రభుత్వాల అభివృద్ధి, సంక్షేమ విధానాలపై ప్రజల నమ్మకానికి ఈ విజయం నిదర్శనమని జేపీ నడ్డా పేర్కొన్నారు. జంగల్ రాజ్, అవినీతిని రాష్ట్ర ప్రజలు తిప్పికొట్టారని అన్నారు. సుపరిపాలన, సుస్థిరత, అభివృద్ధికి ఓటు వేశారని అన్నారు.అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి ప్రభుత్వం పట్ల విశ్వాసంతో ప్రజలు అఖండ మెజారిటీతో గెలిపించారని బీహార్ ముఖ్యమంత్రి, జేడీయూ అధినేత నితీశ్ కుమార్ పేర్కొన్నారు. తమకు అపూర్వ విజయాన్ని అందించిన ఓటర్లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఎన్నికల్లో మద్దతుగా నిలిచిన ప్రధానమంత్రి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అందరి మద్దతుతో బీహార్ మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు.

### 'యాక్షన్ టెసా'కు మంత్రి లోకేశ్ ఆఫర్...

## ఏపీలో తయారీ యూనిట్

ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావాలని ప్రముఖ ఇంజనీర్డ్ కలప ప్యానెల్ తయారీ సంస్థ 'యాక్షన్ టెసా'ను రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ ఆహ్వానించారు. విశాఖపట్నంలో జరుగుతున్న సీఐఐ భాగస్వామ్య సదస్సులో మంత్రి నారా లోకేశ్, యాక్షన్ టెసా ఎండీ, సీఈఓ వివేక్ జైన్‌తో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఏపీలో తయారీ యూనిట్ ఏర్పాటుకు గల అవకాశాలను లోకేశ్ వివరించారు.రాష్ట్రంలో సెకండరీ లేదా శాటిలైట్ ఎండీఎఫ్ (మీడియం డెన్సిటీ ఫైబర్‌బోర్డ్) తయారీ యూనిట్‌ను ఏర్పాటు చేయాలని మంత్రి లోకేశ్ సూచించారు. "ప్రస్తుతం ఉత్తరాఖండ్‌లోని సితార్‌గంజ్‌లో ఉన్న మీ ప్రధాన తయారీ కేంద్రం 7.5 లక్షల క్యూబిక్ మీటర్ల సామర్థ్యంతో పనిచేస్తోంది. ఏపీలో మరో యూనిట్ ఏర్పాటు చేస్తే, పెరుగుతున్న డిమాండ్‌కు అనుగుణంగా అదనపు తయారీకి మద్దతు లభిస్తుంది" అని ఆయన పేర్కొన్నారు.

మంత్రి లోకేశ్ ప్రతిపాదనపై వివేక్ జైన్ సానుకూలంగా స్పందించారు. ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనలను తప్పకుండా పరిశీలిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా తమ సంస్థ కార్యకలాపాలను వివరిస్తూ.. ఢిల్లీ కేంద్రంగా పనిచేస్తున్న తమ సంస్థలో ప్రస్తుతం 2,846 మంది ఉద్యోగులు ఉన్నారని తెలిపారు. 2018లో ఏడో తరం కాంటిరోల్ టెక్నాలజీని, ఉత్తరి వైవిధ్యం కోసం డోమ్ టెక్నాలజీని ప్రవేశపెట్టినట్లు వివరించారు. 1970లో ప్రారంభమైన యాక్షన్ టెసా సంస్థ ఇంజనీర్డ్ కలప ఉత్పత్తులతో పాటు పాదరక్షలు, ఎలక్ట్రానిక్స్, రియల్ ఎస్టేట్ వంటి పలు రంగాల్లో కార్యకలాపాలు నిర్వహిస్తోంది. 2025లో రూ.4,865 కోట్ల వార్షిక రెవెన్యూ సాధించిన ఈ సంస్థకు దేశవ్యాప్తంగా విస్తృతమైన నెట్‌వర్క్ ఉంది.

## "టైగర్ అభీ జిందా హై"...

బీహార్ అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపునకు ముందు పాట్నాలోని జనతాదళ్ (యునైటెడ్) కార్యాలయం వెలుపల వెలిసిన ఓ భారీ పోస్టర్ అందరి దృష్టిని ఆకర్షించింది. "టైగర్ అభీ జిందా హై" (పులి ఇంకా బతికే ఉంది) అన్నదే దాని సారాంశం. శుక్రవారం ఓట్ల లెక్కింపు ప్రారంభమై, ఫలితాలు సరళి వెలువడుతున్న కొద్దీ ఆ నినాదం కేవలం ప్రచారం కోసం కాదని, బీహార్ రాజకీయాల్లో ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ చెక్కుచెదరని శక్తికి నిదర్శనమని స్పష్టమవుతోంది.ఎన్నికల సంఘం వెల్లడిస్తున్న ట్రెండ్స్ ప్రకారం, ఎన్డీఏ కూటమి స్పష్టమైన ఆధిక్యంతో దూసుకుపోతోంది. మొత్తం 243 స్థానాలున్న అసెంబ్లీలో, మ్యాజిక్ ఫిగర్ 122 కాగా, ఎన్డీఏ మధ్యాహ్నం 2:30 గంటల సమయానికే 200కు పైగా స్థానాల్లో ఆధిక్యంలో నిలిచింది. ఈ భారీ ఆధిక్యం కేవలం కూటమి లెక్కలనే కాకుండా, బీహార్‌లో ఎన్డీఏకు నితీశ్ కుమారే అసలైన గుర్తింపు అనే వాస్తవాన్ని మరోసారి రుజువు చేసింది.

**'జంగిల్ రాజ్' నుంచి సుపరిపాలన వైపు..**

1951లో పాట్నా జిల్లాలోని భక్తియార్‌పూర్‌లో ఓ సాధారణ కుటుంబంలో నితీశ్ కుమార్ జన్మించారు. ఆయన తండ్రి కవిరాజ్ రామ్ లఖన్ సింగ్ ఆయుర్వేద వైద్యుడు, స్వాతంత్ర్య సమరయోధుడు. బీహార్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ (ప్రస్తుతం ఎన్ఐటీ పాట్నా) నుంచి ఇంజినీరింగ్ పట్టా పొందిన ఆయన, జేపీ ఉద్యమం స్ఫూర్తితో సోషలిస్టు రాజకీయాల్లోకి అడుగుపెట్టారు. కేంద్ర మంత్రిగా పలు శాఖలు నిర్వహించి, చివరకు బీహార్ ముఖ్యమంత్రిగా తనదైన ముద్ర వేశారు.నితీశ్ పాలన గురించి చెప్పాలంటే, 2005కు ముందు రాష్ట్రాన్ని పట్టిపీడించిన 'జంగిల్ రాజ్'ను ప్రస్తావించాల్సిందే. లాలూ ప్రసాద్ యాదవ్ పాలనలో (1990-2005) బీహార్ అరాచకానికి, కుల ఘర్షణలకు, రాజకీయ నేరాలకు కేంద్రంగా మారింది. "భూరాబాల్ సాఫ్ కరో" (భూమిహార్, రాజ్‌పుత్, బ్రాహ్మణ, లాలా అనే నాలుగు అగ్ర కులాలను తుడిచిపెట్టండి) వంటి నినాదాలు ఆ కాలంలోనే పుట్టుకొచ్చాయి. అలాంటి భయానక వాతావరణం నుంచి రాష్ట్రాన్ని గట్టెక్కించి, శాంతిభద్రతలను నెలకొల్పిన ఘనత నితీశ్‌కే దక్కుతుందని విశ్లేషకులు చెబుతారు.

**విమర్శలను తట్టుకుని..**

"శారీరకంగా అలసిపోయారు, మానసికంగా రిటైర్ అయ్యారు" అంటూ జన్ సురాజ్ పార్టీ నేత ప్రశాంత్ కిశోర్, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే వంటి వారు నితీశ్‌పై తీవ్ర విమర్శలు చేశారు. ఆయన బీజేపీకి కేవలం ఒక 'మాస్క్'గా మిగిలిపోయారని ఆరోపించారు. అయితే ఈ ఎన్నికల ఫలితాలు ఆ విమర్శలను పటాపంచలు చేశాయి. మహిళలు రికార్డు స్థాయిలో ఓటింగ్‌లో పాల్గొనడం (తొలి దశలో 69%, రెండో దశలో 74%), ఈబీసీ/మహాదళితుల వంటి బలమైన సామాజిక వర్గాలు ఆయన వెంటే నిలవడం నితీశ్ గెలుపులో కీలక పాత్ర పోషించాయి.

2016లో సంపూర్ణ మద్యపాన నిషేధం, మహిళా విద్యకు ప్రోత్సాహం, రహదారుల నిర్మాణం, గ్రామీణ సేవలు, సంక్షేమ పథకాలు వంటివి ఆయన పాలనకు బలాన్నిచ్చాయి. తన రాజకీయ ప్రయాణంలో ఎన్నో ఎత్తుపల్లాలు చూశారు. బీజేపీతో పొత్తు, ఆ తర్వాత విడిపోవడం, 2014 లోక్‌సభ ఎన్నికల్లో కేవలం రెండు సీట్లకే పరిమితమవడం వంటివి ఆయనకు ఎదురుదెబ్బలే. అయినా తన రాజకీయ చాతుర్యంతో మళ్లీ నిలదొక్కుకుని రికార్డు స్థాయిలో 9వ సారి ముఖ్యమంత్రిగా ప్రమాణం చేశారు.ఈ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమిలో జేడీ(యూ) కన్నా బీజేపీ ఎక్కువ స్థానాల్లో ఆధిక్యంలో కొనసాగుతోంది. ఇది కూటమిలో బీజేపీ 'పెద్దన్న' పాత్ర పోషిస్తోందనడానికి సంకేతం. అయినప్పటికీ, బీహార్‌లో ఎన్డీఏ విజయానికి నితీశ్ కుమారే చోదకశక్తి అని, ఆ కూటమికి ఆయనే మస్కట్ అని ఈ ఫలితాలు స్పష్టం చేస్తున్నాయి.

## ఏపీలో త్వరలో డ్రోన్ ట్యాక్సీలు...

- మొదటి పేజీ తరువాయి

దేశంలోనే తొలిసారిగా డ్రోన్, స్పేస్ సిటీలను నెలకొల్పిన ఘనత ఆయనకే దక్కుతుంది. ప్రధాని నరేంద్ర మోదీ, సీఎం చంద్రబాబు కలిసికట్టుగా దేశం కోసం, రాష్ట్రం కోసం పనిచేస్తున్నారు" అని కొనియాడారు.

**డ్రోన్ సిటీ ప్రత్యేకతలు**

కర్నూలు జిల్లా ఓర్వకల్లులో 300 ఎకరాల విస్తీర్ణంలో ఈ డ్రోన్ సిటీ నిర్మాణం కానుంది. అంతర్జాతీయ స్థాయిలో డ్రోన్ల డిజైన్, తయారీ, సేవలు, పరిశోధన-అభివృద్ధి (ఆర్అండ్‌డీ) కేంద్రంగా దీనిని తీర్చిదిద్దనున్నారు. ఇక్కడ అధునాతన తయారీ పార్కులు, టెస్టింగ్, సర్టిఫికేషన్ సెంటర్లు ఏర్పాటు చేస్తారు. 25,000 మందికి రిమోట్ పైలట్ శిక్షణ ఇస్తారు. ఈ ప్రాజెక్టు ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా 40,000కు పైగా ఉద్యోగాలు లభిస్తాయని అంచనా. దీనికోసం రాష్ట్రవ్యాప్తంగా 50 సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్‌లను కూడా ఏర్పాటు చేయనున్నారు. ప్రభుత్వం పరిశ్రమలకు 20% క్యాపిటల్ సబ్సిడీ, 100% ఎస్‌జీఎస్‌టీ రాయితీ వంటి ప్రోత్సాహకాలను అందిస్తోంది. ఈ సిటీలో పెట్టుబడులకు అల్ట్రోబోటిక్స్, అకిన్ అనలిటిక్స్, సెన్సెల్లైజ్, ఏరోస్ ఇండస్ట్రీస్ వంటి సంస్థలు ప్రభుత్వంతో అవగాహన ఒప్పందాలు కుదుర్చుకున్నాయి.

**ట్విన్ స్పేస్ సిటీస్ వివరాలు**

శ్రీ సత్యసాయి, తిరుపతి జిల్లాల్లో దేశంలోనే తొలిసారిగా 'ట్విన్ స్పేస్ సిటీస్' ఏర్పాటు కానున్నాయి. భారత అంతరిక్ష రంగంలో ప్రైవేట్ పరిశ్రమల భాగస్వామ్యాన్ని పెంచడమే ఈ ప్రాజెక్టు ప్రధాన లక్ష్యం. ఉపగ్రహాల ప్రోటోటైప్ తయారీ, స్పేస్ టెక్ స్టార్టప్‌ల కోసం ఇంక్యుబేషన్ సెంటర్లు, ఉపగ్రహ విడిభాగాల తయారీ, లాంచ్ లాజిస్టిక్స్ సపోర్ట్ వంటి అంశాలకు ఇక్కడ ప్రాధాన్యత ఇస్తారు. రాబోయే 10 ఏళ్లలో ఈ స్పేస్ సిటీ ద్వారా రూ.25,000 కోట్ల పెట్టుబడులు, 35,000కు పైగా ఉద్యోగాలు వస్తాయని ప్రభుత్వం అంచనా వేస్తోంది. 'ఏపీ స్పేస్ పాలసీ 4.0'లో భాగంగా రూ.100 కోట్లతో ప్రత్యేక 'స్పేస్ టెక్ ఫండ్'ను కూడా ఏర్పాటు చేశారు. బ్లూ స్పేస్, ఎథర్నల్ ఎక్స్‌ప్లోరేషన్ గిల్డ్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థలతో ప్రభుత్వం ఒప్పందాలు చేసుకుంది. ఈ రెండు ప్రాజెక్టులు 'స్వర్ణాంధ్ర 2047' విజన్ లక్ష్యాల సాధనలో కీలకం కానున్నాయని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

## అభివృద్ధికి మార్గాలు ఇవే

- మొదటి పేజీ తరువాయి

అభివృద్ధి సాధించగలమనే విషయాన్ని గుర్తించాలని సీఎం కోరారు. సింగపూర్ వాలా చిన్న దేశమైనా అమరావతి మాస్టర్ ప్లాన్ రూపొందించి ఇచ్చిందని తెలిపారు.

**ఏపీ ప్రకృతిసొగసులో అగ్రస్థానం... పర్యాటక రంగంలో పెట్టుబడులకు అనుకూలం**

ఆర్గానిక్ ఉత్పత్తిగా అరకు కాఫీ గ్లోబల్ బ్రాండ్‌గా ఎదిగిందని, ఆక్వా ఉత్పత్తులు, ప్రకృతి వ్యవసాయంలోనూ ఆంధ్రప్రదేశ్ అగ్రస్థానంలో ఉందని సీఎం చెప్పారు. "ఖనిజాలు, రేర్ ఎర్త్ మినరల్స్ విషయంలో కొత్త టెక్నాలజీతో పని చేసే సంస్థలతో భాగస్వాములయ్యేందుకు ఏపీ సిద్ధంగా ఉంది. ఏపీలోని సుదీర్ఘ తీరప్రాంతం, గండికోట, అరకు లాంటి ప్రకృతి అందాలు పర్యాటక రంగంలో పెట్టుబడులు పెట్టేవారికి అనుకూలమైన ప్రదేశాలు. అలాగే కొత్తగా భారతీయ రుచులకు సంబంధించిన రంగాల్లోనూ విస్తృత అవకాశాలు వినియోగించుకోవచ్చు. ఏపీలోని వివిధ ప్రాంతాల్లోని సంప్రదాయాలు, చేతివృత్తులను ప్రోత్సహించేందుకు ఎక్స్ పీరియన్స్ సెంటర్లను ఏర్పాటు చేస్తున్నాం. డేటా లేక్, రియల్ టైమ్ డేటా ద్వారా త్వరితగతిన నిర్ణయాలు తీసుకోగలుగుతున్నాం. సాంకేతికత సాయంతో అతి తక్కువ నష్టంతోనే ప్రకృతి విపత్తులను సమర్థంగా ఎదుర్కొంటున్నాం. నూతన ఆవిష్కరణలు, యువతకు నైపుణ్యాల కోసం రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌ను ఏర్పాటు చేశాం" అని ముఖ్యమంత్రి వివరించారు.

**అందుబాటులో 50 వేల ఎకరాలు**

ఆంధ్రప్రదేశ్‌లో పరిశ్రమలు, ప్రాజెక్టుల ఏర్పాటు కోసం 50 వేల ఎకరాల ల్యాండ్ బ్యాంక్ అందుబాటులో ఉంచామని సీఎం చంద్రబాబు అన్నారు.

మానవాళి సంక్షేమం కోసం అంతా కలిసి పనిచేద్దామని దేశవిదేశాలకు చెందిన ప్రతినిధులకు, పారిశ్రామిక వేత్తలకు పిలుపునిచ్చారు. భారతదేశంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో సుస్థిరమైన ప్రభుత్వం ఉందని అన్నారు. బీహార్ రాష్ట్రంలో జరిగిన ఎన్నికల్లో ఎన్డీఏ మళ్లీ విజయం సాధించిందని, ఎన్డీఏపై నమ్మకం ఉంచిన ప్రజలకు సీఎం ధన్యవాదాలు తెలిపారు. ఈ సదస్సుకు ఆర్మేనియా, సింగపూర్, మారిషస్, నేపాల్, అంగోలా, వెనిజులా దేశాలకు చెందిన మంత్రులు యూఏఈ ప్రతినిధులు కూడా హాజరయ్యారు.

### పరకామణి కేసు ఫిర్యాదుదారు

## సతీశ్ కుమార్ ది హత్యే... డాక్టర్ల ప్రాథమిక నిర్ధారణ

తిరుమల శ్రీవారి ఆలయ పరకామణి కేసులో ఫిర్యాదుదారుడైన సతీశ్ కుమార్ మృతి కేసులో మిస్టరీ వీడింది. ఆయనది ప్రమాదవశాత్తు మరణం కాదని, పక్కా హత్యేనని వైద్యులు ప్రాథమికంగా నిర్ధారించారు. సతీశ్ తల వెనుక భాగంలో గొడ్డలి వంటి పదునైన ఆయుధంతో నరికి చంపినట్లు పోస్టుమార్టంలో తేలింది. ఈ ఘటనపై పోలీసులు దర్యాప్తును ముమ్మరం చేశారు.

అనంతపురం జిల్లా కలెక్టర్ ప్రత్యేక అనుమతితో అనంతపురం సర్వజన ఆసుపత్రిలో సతీశ్ కుమార్ మృతదేహానికి శుక్రవారం శవపరీక్ష నిర్వహించారు. ఫోరెన్సిక్ నిపుణుల సమక్షంలో సీటీ స్కాన్ కూడా చేశారు. పోస్టుమార్టంలో సతీశ్ శరీరంలోని పలుచోట్ల ఎముకలు విరిగిపోయినట్లు, తీవ్ర గాయాలున్నట్లు వైద్యులు గుర్తించారు. తెల్లవారుజామున 2 నుంచి 4 గంటల మధ్య ఆయన మృతి చెంది ఉండవచ్చని అంచనా వేశారు.పరకామణి కేసు విచారణకు హాజరయ్యేందుకు సతీశ్ కుమార్

గురువారం రాత్రి గుంతకల్‌లో రైలు ఎక్కారు. అయితే, అనుమానాస్పద స్థితిలో తాడిపత్రి సమీపంలోని రైలు పట్టాల పక్కన ఆయన శవమై కనిపించడం కలకలం రేపింది. విషయం తెలుసుకున్న అనంతపురం జిల్లా ఎస్పీ జగదీశ్ స్వయంగా దగ్గరుండి పోస్టుమార్టం ప్రక్రియను పర్యవేక్షించారు. ఈ కేసును ఛేదించేందుకు 12 ప్రత్యేక పోలీసు బృందాలను ఏర్పాటు చేశారు. సతీశ్ కుమార్ ఫోన్‌ను విజయవాడ ఫోరెన్సిక్ ల్యాబ్ కు పంపారు.గతంలో టీటీడీ అసిస్టెంట్ విజిలెన్స్ ఆఫీసర్ గా పనిచేసిన సతీశ్ కుమార్ ప్రస్తుతం గుంతకల్లులో జీఆర్ పీ ఇన్ స్పెక్టర్ గా పనిచేస్తున్నారు.

### జానపద గాయకురాలి నుంచి ఎమ్మెల్యేగా..

## అతిచిన్న వయస్సులో అలీ నగర్ నుంచి గెలిచిన మైథిలీ ఠాకూర్

బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో అలీనగర్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ప్రముఖ జానపద గాయని మైథిలీ ఠాకూర్ (25) విజయం సాధించారు. అతి చిన్న వయసులో ఆమె బీహార్ అసెంబ్లీకి ఎన్నికైన రికార్డు సృష్టించారు. అలీనగర్ నుంచి ఆమె తన సమీప ఆర్జేడీ అభ్యర్థి వినోద్ మిశ్రాపై 11,730 ఓట్ల ఆధిక్యంతో గెలుపొందారు.తన గెలుపుపై మైథిలీ ఠాకూర్ స్పందిస్తూ, తనకు మాటలు రావడం లేదని అన్నారు. ఈ విజయం ప్రజలదేనని ఆమె పేర్కొన్నారు. అలీనగర్ నియోజకవర్గ ప్రజలు గెలిచినట్లుగా భావిస్తున్నానని ఆమె సంతోషం వ్యక్తం చేశారు. బీజేపీ పట్ల ప్రజలు నమ్మకం ఉంచారని ఆమె తెలిపారు.మైథిలీ ఠాకూర్‌తో పాటు పాతికేళ్ల వయస్సులో ఎమ్మెల్యేలుగా గెలిచిన వారిలో సోను కుమార్ (గోహ్), నవీన్ కుమార్ (భట్నాహా), కుందన్ కుమార్ (షేక్‌పురా), శంభూబాబు (సుపాల్), రాజ్ కుమార్ సాదా (సిమ్రీ భక్తియార్‌పూర్) ఉన్నారు.బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో 25 నుంచి 30 ఏళ్లు కలిగిన ఎమ్మెల్యేలు నలుగురు, 31-40 ఏళ్లు కలిగిన వారు 32 మంది, 41-50 ఏళ్ల వారు 83 మంది, 51-60 ఏళ్లు కలిగినవారు 65 మంది, 61-70 ఏళ్ల వారు 47 మంది, 71-80 ఏళ్లు కలిగిన వారు 10 మంది ఉన్నారు. బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యేల సగటు వయస్సు 51 సంవత్సరాలుగా ఉంది.

# ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించిన అధికారులు

**ఆలమూరు, పెన్ పవర్,నవంబర్ 14:**మండలంలోని పెదపళ్ళ గ్రామంలో ఉన్నటువంటి ప్రాథమిక పాఠశాల, అంగన్వాడి కేంద్రాన్ని శుక్రవారం ఎంపీడీవో ఏ రాజు, ఎంఈఓ 1 బి అప్పాజీ కలిసి పరిశీలించారు. తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థులకు పలు ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు. వారు అడిగిన ప్రశ్నలకు విద్యార్థులు చకచకా సమాధానాలు చెప్పడంతో అధికారులు ఉపాధ్యాయులను అభినందించారు. అంగన్వాడి కేంద్రంలోని రికార్డులు తనిఖీచేశారు. అనంతరం పాఠశాల ఆవరణంలోని సుమారు తొమ్మిది లక్షల వ్యయంతో సమగ్ర శిక్ష నిధులతో ఏర్పాటు చేస్తున్న ప్రహరీ నిర్మాణాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో



పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్వాడి సిబ్బంది పాల్గొన్నారు.


# పెన్ పవర్

## ఉభయ గోదావరి

కాకినాడ । డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ । తూర్పు గోదావరి । పశ్చిమ గోదావరి । ఏలూరు


## గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభించిన గెద్దనాపల్లి మాజీ సర్పంచ్ సూరిశెట్టి వెంకట శివ

గెద్దనాపల్లిలో ఘనంగా బాలల దినోత్సవం.
-గ్రంథాలయ వారోత్సవాలను ప్రారంభించిన మాజీ సర్పంచ్ సూరిశెట్టి వెంకటశివ.





**కిర్లంపూడి,పెన్ పవర్, నవంబర్ 14:** గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని,గెద్దనాపల్లి మాజీ సర్పంచ్ సూరిశెట్టి వెంకటశివ అన్నారు.కిర్లంపూడి మండలం గెద్దనాపల్లిలో ఉన్న గ్రంథాలయంలో 585 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు సూరిశెట్టి వెంకటశివ చేతుల మీదుగా ప్రారంభించారు.ఈ వారోత్సవాలులో భాగంగా మొదటి రోజైన శుక్రవారం చిన్నారులచే బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించచారు.ఈ సందర్భంగా పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ సూరిశెట్టి వెంకట శివ మాట్లాడుతూ భారత తొలి ప్రధాని నెహ్రు పుట్టినరోజు సందర్భంగా నవంబర్ 14 మొదలుకుని 20 వ తేది వరకు గ్రంథాలయ వారోత్సవాలు జరుపుకోవడం అనవాయితీ అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ భీశెట్టి సూరిబాబు,సీనియర్ ఉపాధ్యాయులు టి ఎస్ ఆర్ పురుషోత్తం, గుడాల చిట్టిబాబు,టీడీపీ నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# ఓఎన్జీసీ అగ్ని ప్రమాదం ప్రభావంపై కీలక సమీక్ష





* మత్స్యకారుల సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడతాం: జిల్లా కలెక్టర్ షణ్మోహన్
* మత్స్యకారుల జీవనోపాధికి శాశ్వత పరిష్కారం అవసరం: ప్రజాప్రతినిధుల అభిప్రాయాలు

**కాకినాడ, పెన్ పవర్, నవంబర్ 14:**జిల్లా కలెక్టర్ షణ్మోహన్ ఆధ్వర్యంలో శుక్రవారం కాకినాడ కలెక్టరేట్‌లో ఓఎన్జీసీ అధికారులు, యానం పరిపాలన అధికారి అంకిత్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు, యానం మాజీ మంత్రి మల్లాడి కృష్ణారావు, కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు (కొండబాబు)తో కలిసి ఒక కీలక సమీక్ష సమావేశం జరిగింది.గత ఆగస్టు 22న జరిగిన ఓఎన్జీసీ అగ్ని ప్రమాదం వల్ల మత్స్య సంపదకు, మత్స్యకారుల జీవనోపాధికి సంభవించిన నష్టాన్ని అంచనా వేయడానికి సెంట్రల్ మెరైన్ ఫిషరీస్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ సైంటిస్ట్ డాక్టర్ జోయ్ పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సమగ్ర వివరాలు వెల్లడించారు. "మత్స్యకారులకు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు" – మల్లాడి కృష్ణారావు.యానం మాజీ మంత్రి మల్లాడి కృష్ణారావు మాట్లాడుతూ, అగ్ని ప్రమాదం తరువాత మత్స్యకారులకు మత్స్య సంపద తగ్గిపోవడంతో గణనీయమైన ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. స్థానిక మత్స్యకారులకు పారిశ్రామిక సంస్థల్లో అర్హత ఆధారంగా ఉపాధి కల్పించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు."సముద్రంలోనూ నదుల్లోనూ మత్స్య సంపద తగ్గుతోంది" – ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు.ప్రభుత్వ విప్ దాట్ల సుబ్బరాజు మాట్లాడుతూ, ప్రస్తుతం మత్స్య సంపద గత సంవత్సరాలతో పోల్చితే తీవ్రంగా తగ్గిపోయిందని పేర్కొన్నారు. పారిశ్రామిక ప్రమాదాలు ప్రజల్లో ఆందోళన కలిగిస్తున్నాయనీ, ఇలాంటి ఘటనలు జరగకుండా కంపెనీలు భవిష్యత్తులో మరింత జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు."కాలుష్యం కారణంగా కాకినాడ మత్స్యకారులకు కూడా నష్టం" – ఎమ్మెల్యే కొండబాబుకాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు మాట్లాడుతూ అగ్ని ప్రమాదం వల్ల ఏర్పడిన కాలుష్యం కారణంగా కాకినాడ తీర ప్రాంత మత్స్యకారుల జీవనోపాధి నష్టపోయిందని తెలిపారు. గతంలో ఓఎన్జీసీ–జీఎస్పీసీ పరిహారం కాకినాడ మత్స్యకారులకు అందలేదు కాబట్టి ఈసారి వారికి కూడా పరిహారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు."మత్స్యకారుల సమస్యలపై చర్యలు తీసుకుంటాం" – కలెక్టర్ షణ్మోహన్.జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ, మత్స్యకారుల జీవనోపాధికి ఎటువంటి ఇబ్బందులు రాకుండా ఓఎన్జీసీ పైపులైన్ల విషయంలో అవసరమైన చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ప్రజా ప్రతినిధులు సూచించిన అంశాలను ఓఎన్జీసీతో చర్చించి తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు."ఇలాంటి విపత్తులు మళ్లీ జరగకుండా చర్యలు" %–% ఓఎన్జీసీ ఈడీ ప్రబల్ సేన్‌గుప్తా.ఓఎన్జీసీ ఈడీ ప్రబల్ సేన్‌గుప్తా మాట్లాడుతూ భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు మళ్లీ జరుగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నామని, పైపులైన్ రిపేర్ల కోసం పూర్తి ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. రిపేర్ల సమయంలో స్థానికుల సహకారం అవసరం అని విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో జిల్లా మత్స్యశాఖ అధికారి వి. కృష్ణారావు సహా పలువురు అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడదాం.





### వైఎస్సార్సీపీ జిల్లా అధ్యక్షులు జగ్గిరెడ్డి పిలుపు

**ఆలమూరు,పెన్ పవర్, నవంబర్ 14:**రాష్ట్రంలో చంద్రబాబు ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై వైఎస్సార్సీపీ తరపున రాజీ లేని పోరాటం చేద్దామని ఆపార్టీ జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి పిలుపునిచ్చారు. మండలంలోని పెదపళ్లలో వైఎస్సార్సీపీ పార్లమెంట్ పరిశీలకురాలు జక్కంపూడి విజయలక్ష్మితో కలిసి శుక్రవారం ఆయన పర్యటించారు. ఈసందర్భంగా పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు నెక్కంటి వెంకట్రాయుడు (బుజ్జి) నివాసంలో మండల కన్వీనర్ తమ్మన శ్రీనివాస్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో మాజీ ఎమ్మెల్యే జగ్గిరెడ్డి స్థానిక పార్టీ ప్రజా పతినిధులు, నేతలతో నేటి సమకాలీన సమాజ రాజకీయ స్థితి గతులుపై చర్చించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే జగ్గిరెడ్డి ఆధ్వర్యంలో గ్రామ వైఎస్సార్సీపీ నేతలు పార్లమెంట్ పరిశీలకురాలు హోదాలో తొలిసారిగా గ్రామానికి విచ్చేసిన విజయలక్ష్మిని, రాష్ట్ర పదవుల్లో నియమితులైన కర్రి నాగిరెడ్డి, కటకం విజయ ధర్మ ఆదిత్యను ఘనంగా సత్కరించారు.

**మహా మృత్యుంజయ హోమం లో ప్రత్యేక పూజలు**

కార్తీక మాసం విశిష్టతను పురస్కరించుకుని స్థానిక శ్రీ పార్వతి సమేత రామలింగేశ్వర స్వామి ఆలయంలో నిర్వహించిన మహా మృత్యుంజయ హోమం కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే జగ్గిరెడ్డి, పార్లమెంట్ పరిశీలకురాలు విజయలక్ష్మీ పాల్గొని వేద పండితుల మంత్రోచ్చారాణల ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవతామూర్తులను దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. సర్పంచ్ ఏడిద సత్యశ్రీ, ఎంపీటీసీలు నెక్కంటి ప్రమీల, చుండ్రు సునీత వైయస్ఆర్సీపీ నాయకులు పాలంగి ఉమాదేవి, మేడపాటి లక్ష్మణరావు, గంటా శ్రీనివాస్, దొడ్డారపు సుబ్బారావు పెంటపాటి వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.



# నేతాజీ స్కూల్ ఆధ్వర్యంలో ఘనంగా బాలల దినోత్సవం

**ఆలమూరు, పెన్ పవర్,నవంబర్ 14** :చదువే బంగారు భవిష్యత్తుకు పునాదని నేతాజీ స్కూల్ కరస్పాండెంట్, డైరెక్టర్ తుమ్మ శ్రీనివాస్ అన్నారు. మండలంలోని చెముడులంక నేతాజీ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన బాలల దినోత్సవం సందర్భంగా చాచా నెహ్రూ చిత్రపటానికి ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలలు చదువుతోపాటు క్రీడలు, మిగిలిన అన్ని రంగాల్లోనూ ముందుండాలన్నారు. అలాగే చదువుతోనే మన నడవడిక ముడిపడి ఉందని తెలిపారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన వివిధ సంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకర్షించాయి. చదువుతోపాటు, క్రీడల్లో రాణించిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# గ్రంథాలయాలు సద్వినియోగం చేసుకోవాలి





**గంగవరం, పెన్ పవర్, నవంబర్ 14:** విద్యార్థులు విద్యార్థి స్థాయి నుండి గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని గంగవరం సర్పంచ్ కలుముల అక్కమ్మ పిలుపునిచ్చారు. 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా స్థానిక శాఖ గ్రంథాలయంలో మొదటి రోజు భారత తొలి ప్రధాన మంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకొని ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. గంగవరం ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వరలక్ష్మి, ఉపాధ్యాయినిలు . రాజ్యలక్ష్మి, వెంకటలక్ష్మి పాల్గొని గ్రంథాలయాల ఆవశ్యకతను విద్యార్థులకు వివరించారు . నెహ్రూ చిత్రపటానికి మరియు సరస్వతి దేవి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గ్రంథాలయ వారోత్సవాల ఉద్దేశ్యం, వారంతా నిర్వహించబడే కార్యక్రమాలు, పోటీలు గురించి పాఠకులకు విద్యార్థినులకు గ్రంథాలయ అధికారి గంగాభవాని వివరించారు. ఈ సందర్భంగా జరగబోయే వివిధ పోటీలలో విద్యార్థులు చురుకుగా పాల్గొనాలని కూడా సూచించారు.

# ఘనంగా జాతీయ గ్రంథాలయ వారోత్సాలు





**అంబాజీపేట, ఎన్ పవర్, నవంబర్ 14:** జిల్లా గ్రంథాలయసంస్థ కాకినాడ ఆధీనుసారం గ్రామీణ ప్రాంతాలలో ఉన్న గ్రంథాలయంల ద్వారా విద్యార్థులు విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని మాచవరం గ్రామ సర్పంచ్ నాగాబాత్తుల శాంతకుమారి, ఎం.పి.పి. దొమ్మేటి వెంకటేశ్వరరావు లు అన్నారు. స్థానిక గ్రంథాలయ రికార్డు అసిస్టెంట్ జి శ్రీనివాసు ఆధ్వర్యంలో 58 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ నాగాబత్తుల శాంతకుమారి ఎం.పి.పి. దొమ్మేటి వెంకటేశ్వరరావు లు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించినారు. జాతీయ పతాకను ఆవిష్కరించారు బాలల దినోత్సవం సందర్భంగా నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ శాంతకుమారి మాట్లాడుతూ మన దేశానికి వారు చేసిన సేవలను కొనియాడారు ఈ సందర్భంగా "బాలలదినోత్సవ" పురస్కరించుకొని బాలలకు శుభాకాంక్షలు తెలుపుతూ గ్రంథాలయాలను ప్రతి విద్యార్థి వినియోగించుకునివవిజ్ఞాన సంపదను పెంపొందించు కోవాలని తెలిపినారు. మండల పరిషత్ అద్యక్షులు దొమ్మేటి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కాంపిటేటివ్ పరంగా ప్రిపేర్ అయ్యే విద్యార్థులు స్టడీ సెంటర్లుగా వినియోగించుకుని మన గ్రంథాలయంలో శిక్షణ ఫౌండేషన్ వారు కల్పించిన ఉచిత ఇంటర్నెట్ సౌకర్యం కూడా వినియోగించుకుని విద్యలో రాణించాలని సూచించారు. కోకో ఫెడ్ చైర్మన్ అరిగెల బలరామమూర్తి మాట్లాడుతూ హైస్కూల్ విద్యార్థులు ప్రతిరోజు ఒక గంట గ్రంథాలయానికి వచ్చి పుస్తక పఠనం చేయాలని తెలిపినారు. గ్రంథాలయ అధికారి మాట్లాడుతూ గ్రంథాలయం పాఠకులకు, ప్రజలకు విద్యార్థులకు మరింత దగ్గర చేరువ అయ్యేందుకు ఈ వారోత్సవములు దోహదపడతాయని తెలుపారు. 14వ తారీకు మొదలుకొని 20వ తేదీ వరకు వారోత్సవాములు నిర్వహించ బడునని పుస్తక ప్రదర్శన ఏర్పాటు, గ్రంథాలయ ఉద్యమకారులను స్మరించుట, కవి సమ్మేళనం, విద్యార్థులకు వ్యాసరచన క్రీడలు ఇతర పోటీలు, మహిళా దినోత్సవం, అక్షరాస్యత దినోత్సవంలను నిర్వహించుకుంటూ 20వ తారీకు ముగింపు సభ నందు పోటీల్లో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులు అందజేయబడునని అన్నారు.

## ధాన్యం పాలెం సచివాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన అడ్డతీగల ఎంపీడీవో కుమార్....






**అడ్డతీగల, పెన్ పవర్, నవంబర్ 14:** శుక్రవారంఅడ్డతీగల మండలం ధాన్యంపాలెం సచివాలయం ని అడ్డతీగల ఎంపీడీవో కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆ సమయంలో పంచాయతీ కార్యదర్శి, ఇంజనీరింగ్ అసిస్టెంట్, వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్, వెటర్నరీ అసిస్టెంట్, అందుబాటులో ఉన్నారని ఎంపీడీవో కుమార్ తెలిపారు . అగ్రికల్చర్ అసిస్టెంట్ 13,14 వ తేదీన అటెండెన్స్ రిజిస్టర్ ప్రకారం విధులకు గైర్హాజర్ అయినట్టు గుర్తించామన్నారు. మూమెంట్ రిజిస్టర్ లో కూడా నమోదు చేయలేదు, మరియు గ్రామ సచివాలయంలో నిర్వహించవలసిన రిజిస్టర్లు,అటెండెన్స్ రిజిస్టర్ మరియు మూమెంట్ రిజిస్టర్ తప్ప మిగిలిన ఏ రిజిస్టర్లు నిర్వహించడం లేదని ఎంపీడీవో అన్నారు . సేవ పోస్టర్లు మరియు ఎమర్జెన్సీ కాంటాక్ట్ నంబర్స్ గ్రామ సచివాయం యందు డిస్ప్లే చేయలేదని ఎంపీడీవో అసంత వ్యక్తం చేశారు. తదనంతరం ప్రతి శుక్రవారం జరుగు మన మిత్ర వాట్స్ యాప్ గవర్నెన్స్ నిమిత్తమై ధాన్యంపాలెం గ్రామ పంచాయతీ, జల్లూరు గ్రామం సందర్శించారు. సచివాలయ సిబ్బంది తమకు కేటాయించిన క్లస్టర్ నందు మ్యాప్ కాబడిన ఇండ్లను సందర్శించి, మన మిత్ర సేవలు గురించి వివరించి ప్రజలకు అవగాహన కల్పించి వారికి ప్రజల చేతిలో ప్రభుత్వం అని ప్రభుత్వ వాట్స్ యాప్ నెంబర్ 9552300009 ద్వారా ప్రజలకు కావలసిన సేవలను పొందడానికి వారికి అవగాహన కల్పించారు. ప్రజలందరికీ అవగాహన కల్పించుటలో సచిలయం సిబ్బంది కి తగిన సూచనలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపిడిఓ %%. అశోక్ బాబు మరియు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## కాకినాడలో 72వ అఖిల భారత సహకార వారోత్సవాలు



**ధ్వజావిష్కరణతో ఘనంగా ప్రారంభం**

**కాకినాడ, పెన్ పవర్,నవంబర్ 14:** 72వ అఖిల భారత సహకార వారోత్సవాలు గురువారం కాకినాడలో ఘనంగా ప్రారంభమయ్యాయి. జిల్లా సహకార అధికారి బి. శ్రీనివాస రెడ్డి తమ కార్యాలయంలో ఏడు రంగుల సహకార పతాకాన్ని ఆవిష్కరించి వారోత్సవాలకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా సహకార శాఖ ఉద్యోగులను ఉద్దేశించి మాట్లాడిన ఆయన, సహకార రంగ ప్రాధా న్యాన్ని, సమాజ అభివృద్ధిలో సహకార వ్యవస్థ పోషించే కీలక పాత్రను వివరించారు. తదుపరి, జిల్లా కేంద్ర సహకార బ్యాంకులో జరిగిన కార్యక్రమంలో తుమ్మల వీరస్వామి (బాబు) సహకార పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ రెండు కార్యక్రమాల్లో జిల్లా సహకార అధికారి బి. శ్రీనివాస రెడ్డి, సహకార విద్యాధికారి ఆదిమూలం వెంకటేశ్వరరావు, కేంద్ర సహకార బ్యాంకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అడ్డతీగలలో జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు...




**అడ్డతీగల ,పెన్ పవర్,నవంబర్14:** శుక్రవారం మండలకేంద్రమైనఅడ్డతీగల గ్రంథాలయంలో నేటి నుండి 58 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అడ్డతీగల ఎంఈఓ పి. శ్రీనివాస్. ఎంపీపీ స్కూల్ హెచ్ఎం పాతర. సత్యనారాయణ పాల్గొన్నారు. అనంతరం ఎంఈఓ శ్రీనివాస్ ముందుగా చాచా నెహ్రూ చిత్రపటానికి జ్యోతి ప్రజ్వలన చేశారు. నవంబర్ 14 చాచానెహ్రూజన్మదినసందర్భంగావిద్యార్థిని,విద్యార్థులందరికీ ఎంఈఓ శుభాకాంక్షలు తెలియజేశారు. పిల్లలందరూ కూడా మంచి నడవడిక కలిగి ఉండాలి అని ఎంఈఓ శ్రీనివాస్ అన్నారు. అనంతరం గ్రంథాలయం 58 వ, గ్రంథాలయ వారోత్సవాలకు వేదిక అయినటువంటి మన అడ్డతీగల లైబ్రరీ కార్యక్రమానికివిచ్చేసినటువంటి గ్రంథాలయ అధికారులకు పెద్దలకు అదేవిధంగాదంగేటి. సత్తిబాబుఅలాగేఉపాధ్యాయులుసత్యనారాయణ మరియు గ్రామస్తులకు అందరికీ కూడా నా నమస్కారాలు అదేవిధంగా విద్యార్థులు అందరికీ కూడా శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను అని గ్రంథాలయ అధికారి ప్రియదర్శిని అన్నారు. గ్రంథాలయాలు అనేవి గ్రామానికి చాలా ముఖ్యమైనవి అదేవిధంగా చిరిగిన చొక్కా అయినా ధరించు కానీ ఒక మంచి పుస్తకాన్ని కొనుక్కో అని మనకి కందుకూరి. వీరేశలింగం చెప్పారు,అదేవిధంగా గ్రంథాలయాలు మనకి ఒక గురువుగా బోధించడానికి, తండ్రిగా ఆదేశాలు ఇస్తాయి, తల్లిగా లాలిస్తాయి ఒక మిత్రుడుగా మనకి సహాయపడతాయి అనివక్తలుకొనియాడారు. ఈ గ్రంథాలయ వారోత్సవాలు వారం రోజులు పాటు అనగా 14వ తారీకు నుంచి 20వ తారీకు వరకు నిర్వహిస్తామని గ్రంథాలయ అధికారి కుంజం.ప్రియదర్శిని తెలిపారు. ఈ కార్యక్రమంలో రమణ,విద్యార్థిని విద్యార్థులు. గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఖరీఫ్ సీజన్లో జిల్లాలో 4 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ లక్ష్యం

**సంయుక్త కలెక్టర్ వై. మేఘా స్వరూప్**

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, నవంబర్ 14**

ఖరీఫ్ 2025-2026 సీజన్లో తూర్పుగోదావరి జిల్లాలో వరి సేకరణ అంచనా 4 లక్షల మెట్రిక్ టన్నులుగా నిర్ణయించినట్లు సంయుక్త కలెక్టర్ వై. మేఘా స్వరూప్ శుక్రవారం తెలిపారు. జిల్లాలో ఈనెల 14నాటికి 5,890 ధాన్యం కొనుగోలు కూపన్లు పంపిణి చేయగా, 16 మండలాల్లో ఏర్పాటు చేసిన 122 ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా 3,695 మంది రైతుల నుంచి 27,616.360 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించరని పేర్కొన్నారు. రైతులకు చెల్లింపుల్లో ప్రభుత్వం తీసుకున్న పారదర్శక చర్యలతో, కొనుగోలు చేసిన 48 గంటలలోపే 3,191 మంది రైతులకు రూ. 56.84 కోట్లు జమ చేసినట్లు వెల్లడించారు.రైతులు తమ ధాన్యాన్ని 17శాతం తేమ స్థాయికి ఆరబెట్టుకొని కేంద్రాలకు తెచ్చుకోవాలని సూచించారు. జిల్లాకు అవసరమైన గోనెసంచులను మొత్తం 212 ఆర్ బి కె ల వద్ద అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ప్రభుత్వం నిర్ణయించిన కనీస మద్దతు ధర ప్రకారం కామన్ రకానికి కి రూ. 2,389, గ్రేడ్%-%ఏ రకానికి రూ. 2,369 చొప్పున చెల్లింపులు జరుగుతాయని పేర్కొన్నారు. , గోనెసంచుల వినియోగానికి ఒక్కింటికి రూ. 4.74, హమాలీకి ప్రతి క్వింటాకు రూ. 22ను ప్రభుత్వం చెల్లిస్తుందని వివరించారు. రైతులకు అవసరమైన అన్ని సదుపాయాలు సమకూర్చినట్లు తెలియజేశారు. ధాన్యం కొనుగోలు సంబంధిత సందేహాలు, ఫిర్యాదుల కోసం కలెక్టర్ కార్యాలయంలో ఉదయం 8.00 గంటల నుంచి రాత్రి 8.00 గంటల వరకు పని చేసే కంట్రోల్ రూమ్ నంబర్: 8309487151 ఏర్పాటు చేసినట్లు తెలిపారు.



## ఘనంగా అయ్యప్ప స్వాముల కొండకు పయనం



**అంబాజీపేట, పెన్ పవర్, నవంబర్ 14:** కార్తీక మాసంలో శబరిమల యాత్ర చేసి అయ్యప్ప ను దర్శించుకొనేమదు స్వాములు 41 రోజులు అయ్యప్ప దీక్ష చేపట్టిన భక్తులు శబరిమలై పయనమయ్యారు. ఇఉ సందర్భంగా గంగలకుర్రు అగ్రహారం శ్రీ పార్వతి వీరేశ్వర స్వామి, శ్రీ భూదేవి శ్రీదేవి సమేత కేశవ స్వామి వారి ఆలయంలో శుక్రవారం రాయుడు సుబ్బారావు గురుస్వామి ఆధ్వర్యంలో ఇరుముడి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. సుమారు 45 మంది అయ్యప్ప స్వాములు ఇరుముడుల తో ఊరేగింపు నిర్వహించారు. ఇరుముడి కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. అనంతరం బస్సులలో శబరిమలై బయలుదేరి వెళ్లారు

## ఎలక్ట్రికల్ వాహనాలను ప్రారంభించిన ఎమ్మెల్యే బండారు





**ఆత్రేయపురం పెన్ పవర్ నవంబర్ 14:** కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి క్షేత్రంలో దాతలు అందించిన ఎలక్ట్రికల్ వాహనాలను కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు శుక్రవారం ప్రారంభించారు. తొలుత స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే అనంతరం ఆలయ ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్నారు. సుమారు రూ.20 లక్షల విలువ చేసే ఈ వాహనాలను విక్టరీ బజార్ అధినేత గొలుగూరి వెంకటరెడ్డి ఆలయానికి విరాళంగా అందజేశారని ఆలయ ఛైర్మన్ ముదునూరి వెంకట్రాజు, డిప్యూటీ కమిషనర్ నల్లం చక్రధరరావు తెలిపారు.

భక్తుల సౌకర్యార్థం ఈ వాహనాలను వినియోగించనున్నట్లు ఆలయ అధికారులు చెప్పారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, అర్చకులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యా బ్యాంకును ప్రారంభించిన బాల గాంధీ బాల నెహ్రూ






**ఆత్రేయపురం పెన్ పవర్ నవంబర్ 14:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం ర్యాలి గ్రామంలో మండల ప్రజా పరిషత్ ప్రధాన ఫౌండేషన్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చింతా శ్యామ్ కుమార్ సౌజన్యంతో శుక్రవారం పాఠశాల ఆవరణలో చిన్నారుల విద్యాసామాగ్రి అవసరాలను తీర్చడానికి విద్యా బ్యాంకును గాంధీ నెహ్రూ వేషధారణ వేసుకున్న చిన్నారులు శరణ్య, రాజు లు బాలల దినోత్సవం సందర్భంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్యామ్ మాట్లాడుతూ జిల్లాలో ఎంపిక చేసిన పది పాఠశాలలో ఈ విద్యాబ్యాంక్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దీని ద్వారా విద్యార్థులకు కావలసిన పుస్తకాలు, పలకలు, పెన్నులు స్టేషనరీ వంటివి ఉచితంగా అందజేయడం జరుగుతుందని అన్నారు. అనంతరం చిన్నారుల వేషధారణఅందరిని విశేషంగా ఆకట్టుకున్నాయి.

## జిల్లా వైద్య , ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో మధుమేహ అవగాహన ర్యాలీ




**రాజమహేంద్రవరం, పెన్ పవర్, నవంబర్ 14:**ప్రపంచ మధుమేహ దినోత్సవం సందర్భంగా స్థానిక జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో శుక్రవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి కె. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, ఈ సంవత్సరం దినోత్సవం "మధుమేహం ముప్పు – అందరికీ ఉందని చెప్పు" అనే నినాదంతో ముందుకు సాగుతున్నట్లు పేర్కొన్నారు. మధుమేహం చాలా ప్రమాదకరమైన వ్యాధి అయినప్పటికీ, చాలా మందికి ఈ వ్యాధి ఉన్న విషయం కూడా తెలియకుండా పోతుందని, దీని ప్రభావం ఆరోగ్య సమస్యలకు దారితీస్తుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండి, ఆరోగ్య పరీక్షలు క్రమం తప్పకుండా చేయించుకోవాలని, ఆహారపు అలవాట్లు మార్చుకోవాలని సూచించారు. మధుమేహం నిర్ధారణ అయిన వెంటనే వైద్యులు సూచించిన మందులను నియమితంగా వాడాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా, జిల్లా వ్యాప్తంగా ప్రతి ఆయుష్మాన్ ఆరోగ్య మందిరం, ప్రైమరీ హెల్త్ సెంటర్, అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ లలో కూడా మధుమేహంపై అవగాహన సదస్సులు నిర్వహించడంతో పాటు, సిబ్బందికి షుగర్ పరీక్షలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఇమ్యూనైజేషన్ ఆఫీసర్ డాక్టర్ బి. శ్రీదేవి, ఎన్ సి డి ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ హరిచంద్ర ప్రసాద్, డాక్టర్ షమ్మీ కుమార్, డిప్యూటీ డెమో సత్యవతి, సి ఎచ్ ఓ శర్మ తదితర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు సంప్రదాయ గిరిజన స్వాభిమాన ఉత్సవాలు ముగింపు





**రాజమహేంద్రవరం, పెన్ పవర్, నవంబర్ 14:**భగవాన్ బిర్సా ముండా 150వ జయంతి సందర్భంగా జిల్లా వ్యాప్తంగా నిర్వహి స్తున్న గిరిజన స్వాభిమాన్ ఉత్సవాలు వివిధ సాంస్కృతిక, అవగాహన కార్యక్రమాలతో ఉత్సాహంగా సాగుతున్నాయి. బొమ్మూరు గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాలలో ఈ ఉత్సవాల్లో భాగంగా సంప్రదాయ గిరిజన వస్త్రధారణల ఫ్యాషన్ షో లో విద్యార్థినులు వివిధ గిరిజన సమాజాల సంప్రదాయ వస్త్రధారణల్లో ఆకర్షణీయంగా పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా జిల్లా గిరిజన సంక్షేమ అధికారి కె.ఎన్. జ్యోతి మాట్లాడుతూ,
"గిరిజన సంప్రదాయాలు, సంస్కృతి, వారసత్వాన్ని నేటి యువతకు పరిచయం చేయడం గిరిజన స్వాభిమాన్ ఉత్సవాల ప్రధాన ఉద్దేశ్యమన్నారు.
పోటీలో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు పొందిన విద్యార్థినులకు నవంబర్ 15న రాజమహేంద్రవరం కలెక్టరేట్‌లో జరగనున్న గిరిజన స్వాభిమాన్ ముగింపు ఉత్సవాలు భగవాన్ బిర్సా ముండా 150వ జయంతి బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు. బొమ్మూరూ లో జరిగిన సంప్రదాయ వేడుకలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి ఎం. ఇందిరా ప్రియదర్శిని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో గిరిజన కళారూపాలు, నృత్యాలు, పాటలు ఆకట్టుకున్నాయి. జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నవంబర్ 1 నుంచి 15 వరకు వివిధ కార్యక్రమాలు నిర్వహించామన్నారు. నవంబర్ 15 కలెక్టరేట్ లో భగవాన్ బిర్సా ముండా జయంతి ప్రధాన వేడుకలు (గిరిజన ఆశ్రమ పాఠశాలలు, పి ఎం ఎస్ విద్యాసంస్థలు) ముగింపు వేడుకల సందర్భంగా గిరిజన స్టాల్స్, సంప్రదాయ నృత్యాలు, సాంస్కృతిక ప్రదర్శనలు, గిరిజన ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ వేడుకలకు పార్లమెంట్ సభ్యురాలు దగ్గుబాటి పురంధరేశ్వరి, ఇతర ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొంటారని తెలియ చేశారు.

## వృద్ధులకు దుప్పట్లు పంపిణీ.



**ఆలమూరు,పెన్ పవర్,నవంబర్ 14:**మండలంలోని గుమ్మిలేరు గ్రామ సర్పంచ్ గుణ్ణం రాంబాబు ఆధ్వర్యంలో వృద్ధులకు శుక్రవారం దుప్పట్లు పంపిణీ చేసినట్లు ఆయన తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్న నేపథ్యంలో చలి తీవ్రత పెరుగుతున్న కారణంగా ఈ దుప్పట్లు పంపిణీ చేసినట్లు ఆయన తెలియజేశారు. వృద్ధులు ఇబ్బందులు పడకుండా తమ వంతు బాధ్యతగా దుప్పట్లు పంపిణీ చేయడం అభినందనీయమని పలువురు వక్తలు కొనియాడారు. ఈ సందర్భంగా వంద మంది వృద్ధులకు దుప్పట్లు అందజేశారు.

# పరిశోధన సహకారాన్ని విస్తరించాలి





★ ఏఎన్ఆర్ఎఫ్ పెయిర్ ప్రాజెక్ట్ డైరెక్టర్ చంద్రశేఖర్ శర్మ

**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, నవంబర్ 14.**
పరిశోధన రంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు ప్రభుత్వ సంస్థలతో పరిశోధనా సహకారాన్ని విస్తరించాల్సిన అవసరం ఉందని ఏఎన్ఆర్ఎఫ్ పెయిర్ ప్రాజెక్ట్ డైరెక్టర్, హైదరాబాద్ ఐఐటీ ఆచార్యులు డాక్టర్ చంద్రశేఖర్ శర్మ సూచించారు. శుక్రవారం తాడేపల్లిగూడెం ఏపీ నిట్ విద్యా సంస్థ పరిపాలనా భవనంలో, ఏఎన్ఆర్ఎఫ్ పెయిర్ ప్రథమ్ ప్రాజెక్ట్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఏపీ నిట్ ఇంచార్జ్ డైరెక్టర్ ప్రొఫెసర్ డాక్టర్ ఎన్.విరమణారావు అధ్యక్షత వహించారు.
ఈ సందర్భంగా డాక్టర్ చంద్రశేఖర్ శర్మ మాట్లాడుతూ పెయిర్ ప్రాజెక్ట్ ద్వారా విద్యార్థులు, ఆచార్యులకు అందుతున్న పరిశోధనా అవకాశాలు, భవిష్యత్తు సంయుక్త పరిశోధనల ప్రణాళిక, సాంకేతిక నైపుణ్యాల అభివృద్ధి వంటి అంశాలపై వివరించారు. ఏపీ నిట్‌లోని ఏడుగురు ఆచార్యులు, 11 మంది విద్యార్థులకు హైదరాబాదు ఐఐటీలో రెండు నెలలపాటు ప్రత్యేక శిక్షణ ఇచ్చే కార్యక్రమాన్ని త్వరలో ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ శిక్షణలో ప్రాజెక్టు డిజైన్, ప్రయోగాత్మక పరిశోధన పద్ధతులు, డేటా విశ్లేషణ, ఆధునాతన సాంకేతిక నైపుణ్యాలు బోధించనున్నట్లు పేర్కొన్నారు. ఇలాంటి శిక్షణలు పరిశోధనాభిలాషను పెంచడంలో కీలకపాత్ర పోషిస్తాయని అన్నారు. పరిశోధనల పురోగతికి మద్దతుగా మినిస్ట్రీ ఆఫ్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలోని ఏఎన్ఆర్ఎఫ్ ప్రాజెక్ట్ నిమిత్తం రూ.2.6 కోట్ల నిధులు మంజూరు చేసినందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.
కార్యక్రమం ముగింపులో డీన్ రీసెర్చ్ అండ్ కన్సల్టెన్సీ, ఏఎన్ఆర్ఎఫ్ ఫెయిర్ ప్రాజెక్ట్ ఏపీ నిట్ కార్యనిర్వహణ అధికారి డాక్టర్ జి.రవికిరణ్ శాస్త్రి, రిజిస్ట్రార్ డాక్టర్ పి.దినేష్ శంకర్ రెడ్డి కలిసి జ్ఞాపిక, పుష్పగుచ్చం అందించి డాక్టర్ చంద్రశేఖర్ శర్మను ఘనంగా సత్కరించారు.
ఈ కార్యక్రమంలో ఆచార్యులు డాక్టర్ కార్తీక్ శేషాద్రి, వినో?? కుమార్ రాజా, డీన్ లు డాక్టర్ వి.సందీప్, డాక్టర్ వీరేశ్ కుమార్, డాక్టర్ పి.శంకర్, డాక్టర్ శ్రీ ఫణి కృష్ణ కర్రి, డాక్టర్ కిరణ్ తీపర్తి, డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ నగేష్ భట్టు, డాక్టర్ రాముడు, డాక్టర్ రఫీ మహమ్మద్, డాక్టర్ నరసింహారావు, డాక్టర్ కృష్ణమూర్తి, డాక్టర్ సురేంద్ర, డాక్టర్ కృష్ణ చైతన్య, డాక్టర్ శ్రీనివాసన్, డాక్టర్ సుదర్శన దీప, డాక్టర్ శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

## విశ్వదుర్గేశ్వరి సమేత ఆనందేశ్వర స్వామి కార్తీక వన సమరాధన ఘనంగా పాల్గొన్న ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్, కూటమి నాయకులు






**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, నవంబర్ 14.**తాడేపల్లిగూడెం పట్టణంలోని 17వ వార్డు విశ్వదుర్గేశ్వరిపేటలో శ్రీ విశ్వదుర్గేశ్వరి సమేత ఆనందేశ్వర స్వామి వారి ఆలయంలో దసరా మహోత్సవాలు పురస్కరించుకుని ఈరోజు కార్తీక వన సమరాధన కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ, పట్టణ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీ గొర్రెల శ్రీధర్ ఆధ్వర్యంలో సుమారు మూడు వేల మంది భక్తులకు అన్నసమారాధనను ఏర్పాటు చేశారు.
కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నియోజకవర్గ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ శ్రీ బొలిశెట్టి శ్రీనివాస్, ఏపీ భవన నిర్మాణ మరియు ఇతర నిర్మాణ కార్మికుల బోర్డు చైర్మన్, తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ శ్రీ వలవల మల్లికార్జునరావు (బాబ్జి), బిజెపి నాయకులు నరిసే సోమేశ్వరరావు హాజరయ్యారు. మాజీ కౌన్సిలర్లు గొర్రెల సునీత, కొల్లి రమావతి, గుండుమోగుల పద్మప్రియ, పెంట రాజేశ్వరి, కాకర్ల సుభద్ర, లింగంపల్లి స్వాతి, కసిరెడ్డి మధులత, పైబోయిన వైదేహి, లీలావతి తదితరులు పాల్గొన్నారు.
ఇదే కార్యక్రమంలో కూటమి ముఖ్య నాయకులు ఎరుబండి సతీష్, పరిమి రవి కుమార్, ఎగ్గిన నాగబాబు, పాలూరీ వెంకటేశ్వరరావు, మైలవరపు రాజేంద్ర ప్రసాద్, శనగన శ్రీనివాస్ గౌడ్, కిలపర్తి వెంకటరావు, కొవ్వూరి లక్ష్మణ్ రెడ్డి, దారపురెడ్డి శ్రీనివాస్, దాసరి అప్పన్న, చుక్కాకన్నం నాయుడు, రాంప్రసాద్ చౌదరి, నల్లిమిల్లి గోపిరెడ్డి, పోతుల అన్నవరం, ముత్యాల సత్యనారాయణ, పద్మనాభుని మురళీమోహన్, మద్దిపాటి ధర్మేంద్ర, బిరుదుకోట వెంకటేశ్వరరావు, బొడ్డు సాయి బాబా తదితరులు పాల్గొన్నారు.
గొర్రెల శ్రీధర్ ఆధ్వర్యంలో యువసేన సభ్యులు, భక్తులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

## భాష్యం పాఠశాల లో ఘనంగా బాలల దినోత్సవం




**రాజమహేంద్రవరం, పెన్ పవర్, నవంబర్ 14**
స్థానిక బాబా నగర్ భాష్యం పాఠశాలలో తొలి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా బాలల దినోత్సవం శుక్రవారం ఘనంగా జరిగింది. పాఠశాల, ప్రిన్సిపాల్ కెవివి సత్యనారయణ నెహ్రూ జీవిత విశేషాలు బాలలు పట్ల ఆయనకు గల ప్రేమానురాగాలు, నెహ్రూ ఆశయాలు ,త్యాగాలు వివరించారు. ఈ సందర్భంగా నిర్వహి%శీ%చిన వివిధ పోటీలు విజేతలకు స%శీ%స్థ జోనల్ అధికారి ఆంజనేయలు బహుమతి ప్రధానం చేశారు. అనంతరం చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమ%శీ%లో తల్లి తండ్రులు, ఉపాధ్యాయలు పాల్గొన్నారు.

## జిల్లా లో 14 నుండి సదరం సర్టిఫికెట్ల జారీకి శిబిరాలు

★ డిసిహెచ్ఎస్ డా. ఎం. పద్మ (



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, నవంబర్ 14**
రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా కొత్త సదరం సర్టిఫికెట్ల జారీ కోసం ప్రత్యేక శిబిరాలను నిర్వహించేందుకు స్లాట్‌ల విడుదల ఈనెల 14బినుండి ప్రారంభమైందని తూర్పు గోదావరి జిల్లా హాస్పిటల్ సర్వీసెస్ సమన్వయకర్త డా ఎం. పద్మ శుక్రవారం తెలిపారు. ప్రతి సోమవారం కమ్యూనిటీ హెల్త్ సెంటర్లలో, ప్రతి మంగళవారం ఏరియా హాస్పిటళ్లు, జిల్లా ఆసుపత్రులు, జి జి ఎచ్ ల్లో సదరం సర్టిఫికెట్ల కోసం అవసరమైన అసెస్‌మెంట్‌లు , స్క్రీనింగ్‌లు నిర్వహించనున్నట్లు తెలిపారు.
డి ఎస్ ఎచ్ డి ఎం ఎస్ ఆసుపత్రుల్లో రెగ్యులర్ స్లాట్‌ల కేటాయింపు జరుగుతాయన్నారు. సదరం శిబిరాల నిర్వహణ కోసం వివిధ వైకల్యాలకు సంబంధించిన రోజువారీ స్లాట్‌లను దిగువ పేర్కొన్న విధంగా కేటాయించడం జరిగిందని తెలిపారు. రాజమహేంద్రవరం ప్రభుత్వ సాధారణ ఆసుపత్రి లో లోకోమోటర్ (30) , విజువల్ (15) బీ ఈ ఎన్ టి (30), మానసిక వికలాంగ్యం (10) , మానసిక అనారోగ్యం (10).
అనపర్తి ఏరియా హాస్పిటల్ లో 30,
కొవ్వూరు లో కమ్యూనిటీ హెల్త్ సెంటర్ కొవ్వూరు విజువల్ (15) ,డాక్టర్లు సాంకేతిక సిబ్బంది ని రోస్టర్ ప్రకారం డి ఎస్ ఎచ్ ఆసుపత్రుల్లో సదరం శిబిరాల రోజున విధులను నిర్వర్తించడం జరుగుతోందని, ఆమేరకు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు.
అనపర్తి ఏరియా హాస్పిటల్, లో లోకోమోటర్ డాక్టర్ టి. సతీష్ చంద్ర రెడ్డి సి ఎచ్ సి కొవ్వూరు లో విజువల్ డాక్టర్ కె. శాంతి కమల ,టి. రాంబాబు, ఆప్తలోమిక్ అసిస్టెంట్, జి జి ఎచ్ సూపరింటెండెంట్ డా పి వి వి సత్యనారాయణ సూచనలనీ అనుసరించి సదరం శిబిరాల రోజున పిడబ్ల్యూడి దివ్యాంగులకి అసెస్‌మెంట్ స్క్రీనింగ్ నిర్వహించేందుకు సంబంధించిన వైద్యులు, సాంకేతిక సిబ్బంది రోస్టర్ షెడ్యూల్‌ను రూపొందించి సమర్పించాలని కోరారు. ఈ మేరకు దివ్యాంగులైన పౌరులకు ఇబ్బందులు లేకుండా, పారదర్శకంగా, వేగంగా సేవలు అందించేందుకు ప్రభుత్వ సాధారణ ఆసుపత్రి లో తగిన ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆమె పేర్కొన్నారు.

## నేడు నగరం లో మోడల్ కెరీర్ సెంటర్‌లో జాబ్ మేళా



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, నవంబర్ 14:**తూర్పు గోదావరి జిల్లా ఉపాధి కార్యాలయం ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు అర్బన్ నియోజకవర్గంలోని మోడల్ కెరీర్ సెంటర్ ప్రాంగణంలో నవంబర్ శనివారం ఉదయం 10 గంటలకు జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి అధికారి కె. హరీష్ చంద్ర ప్రసాద్, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి వి.డి.జీ. మురళి బుధవారం తెలిపారు.
ఈ మేళాలో రాజేంద్ర ఎనర్జీ పవర్ సొల్యూషన్, వారహి పవర్ సొల్యూషన్ తదితర సంస్థలలోని ఖాళీలకు ఇంటర్వ్యూలు నిర్వహించనున్నారని తెలిపారు. 10వ తరగతి నుండి డిగ్రీ పూర్తిచేసిన, అనుభవం ఉన్న లేదా ఆసక్తి గల 19 నుండి 40 సంవత్సరాల వయస్సు గల అభ్యర్థులు ఈ ఉద్యోగాలకు అర్హులని వివరించారు. ఎంపికైన వారికి తక్షణమే ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు తెలిపారు.
ఆసక్తి గల అభ్యర్థులు ముందుగా నైపుణ్యం పోర్టల్ , ఎంప్లాయిమెంట్ పోర్టల్ ద్వారా తమ పూర్తి వివరాలతో రిజిస్టర్ అయి, రెజ్యూమే, ఆధార్ కార్డు, సంబంధిత సర్టిఫికెట్ల జిరాక్స్ కాపీలతో సిద్ధంగా మేళాకు హాజరుకావాలని సూచించారు. మరిన్ని వివరాలకు 9533221189 నంబర్‌ను సంప్రదించవచ్చని జిల్లా ఉపాధి అధికారి హరీష్ చంద్ర ప్రసాద్, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి వి.డి.జీ. మురళి తెలిపారు.

# ఘనంగా ప్రజా కళాకారుడు, ప్రసాదుల గురుమూర్తి 8వ వర్ధంతి





గురుమూర్తి స్మారక అవార్డును బి.ఉమామహేశ్వరికి ప్రదానం

**రాజమహేంద్రవరం, పెన్ పవర్ నవంబర్ 14**
సీనియర్ సిటిజన్స్ ప్రజా సంక్షేమ వేదిక ప్రజా నాట్య మండలి ఆధ్వర్యంలో సీనియర్ సిటిజన్స్ వ్యవస్థాపక అధ్యక్షులు ప్రజా కళాకారుడు ప్రసాదుల గురుమూర్తి 8వ వర్ధంతి ఆర్యాపురం డాక్టర్ ఎ.బి.నాగేశ్వరరావు పార్కు లో ఉన్న సీనియర్ సిటిజన్స్ డే కేర్ భవనం లో అశోక్ కుమార్ జైన్ అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిలుగా మాజీ యం.పి.ఉండవల్లి అరుణ్ కుమార్, కాకుళపు శివరామ సుబ్రహ్మ ణ్యం,సి.సి.సి.చానల్ యం. డి పంతం కొండలరావు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా అరుణ్ కుమార్ మాట్లాడుతూ, గురుమూర్తి నిబద్ధత కలిగిన వ్యక్తిగా, క్రమశిక్షణ కలిగిన కళాకారుడుగా పని చేసారన్నారు.
తనన్ను కూడా ఒకసారి స్వాతంత్ర్యలో శంఖారావం నాటకం లో నెహ్రూ వేషం వేయించారని కొనియాడారు. ప్రస్తుతం దేశంలో జరుగుతున్న మత తత్వ వాదులకు వ్యతిరేకంగా మతసామ రస్యాన్నీ కాపాడుట కోసం ప్రజా నాట్యమండలి కళాకారులు కళారూ పాలు తయారు చేయాలన్నారు . ప్రజల మధ్యక ప్రజా నాట్యమండలి తీసుకువెళ్లాలన్నారు. ప్రముఖ రంగస్థల నటుడు సి.ఎ.సత్యనారాయణ మాట్లాడుతూ గురుమూర్తి పేరు మీద ఇస్తున్న అవార్డుని శ్రీ మతి బి.ఉమామహేశ్వరికి ఇవ్వడం చాలా సంతోషం కలిగిందన్నారు.
బొడ్డు బుల్లబ్బాయి మాట్లాడుతూ మేమంతా గురుమూర్తి నీ చూసి స్ఫూర్తిపొందామని, గురుమూర్తి ప్రాచుర్యం పొందిన నాటికలలో పద్మవ్యూహం, ఎవ్వనిచే జనించు నాటికలు చాలా ప్రాచుర్యం పొందాయిన్నారు .పద్మవ్యూహం నాటికను ఎన్నో సార్లు పరిషత్తు లో ప్రదర్శించి ఉత్తమ నటుడు, ఉత్తమ దర్శకుడు అవార్డులు అందుకున్నారన్నారు. ఈ కార్యక్ర మంలో కె.కె.సంజీవరావు జర్నలిస్టు కృష్ణ కుమార్, రిటైర్ లెక్చరర్ జి.రమణయ్య . రేలంగిబాబ్జి, నల్లారామారావు, యం. పార్వతి మాట్లాడారు.గురుమూర్తి స్మారక అవార్డును బి.ఉమామహేశ్వరికి ప్రదానం చేశారు. కాసాని శంకరరావు, బండి నరేంద్ర బాబు. రేలంగి సూర్య భాస్కరరావు జట్లు సంఘ అధ్యక్ష కార్యదర్శులు కె.రాంబాబు సప్పా రమణ జి.భూషణబాబు. వంగపూడి కొండలరావు.జామిశెట్టి అప్పాజీ.మారిశెట్టి సత్యనారాయణ. శెట్టి నాగమణి. బండారు కుట్టి. యం.డి.వజీరుద్దీన్. టేకి రామరాజు. గురుమూర్తి గారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు సమావేశానికి ముందు జిల్లా ప్రజా నాట్య మండలి కళాకారులు వి.వి.శామ్యూల్.యం. ప్రేమానందం.బండి నరేంద్ర బాబు. టి.రామరాజు. ఉమా మహేశ్వరి అభ్యుదయ దేశభక్తి గేయాలు ఆలపించారు. ఈసమావేశంలో ఇటీవల మరణించిన అందెశ్రీకి సంతాపం తెలియజేస్తూ మౌనం వహించారు. తొలుత వేదిక కార్యదర్శి మహంతి లక్ష్మణరావు మాట్లాడుతూ గురుమూర్తి జీవిత విశేషాలను తెలియజేస్తూ మాట్లాడారు.గంతకూర అప్పారావు వందన సమర్పణ తో సమావేశం ముగిసింది.

# ర్యాలి శ్రీ జగన్మోహిని కేశవ స్వామివారి దేవస్థానంలో దివ్య కళ్యాణం



**ఆత్రేయపురం పెన్ పవర్ నవంబర్ 14:**ఆత్రేయపురం మండలం ర్యాలి గ్రామంలోని చారిత్రాత్మక శ్రీ జగన్మోహిని కేశవ స్వామివారి దేవస్థానంలో నవంబర్ 15వ తేదీ ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు దివ్య కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించనున్నారు. యర్నగూడెం గ్రామం (దేవరపల్లి మండలం)కు చెందిన శ్రీ కళ్యాణ వెంకటేశ్వర భజనమండలి ఆధ్వర్యంలో శ్రీ పద్మావతి అలివేలు మంగా సమేత శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారి దివ్య కళ్యాణం జరగనుంది.
ప్రతీ సంవత్సరం వేలాది మంది భక్తులు తిలకించే ఈ కళ్యాణోత్సవం ఈసారి మరింత వైభవోపేతంగా నిర్వహించేందుకు ఆలయ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొననున్న నేపథ్యంలో దేవస్థానం పరిసర ప్రాంతాల్లో శ్రద్ధపూర్వక ఏర్పాట్లు చేపట్టినట్లుగా తెలిపారు.
నేరుగా హాజరు కాలేని భక్తుల కోసం ఉదయం 11 గంటలకు ఆన్‌లైన్ ప్రత్యక్ష ప్రసారాన్ని కూడా ఏర్పాటు చేసినట్లు ఆలయ అనధికారి బి. వెంకట రమణమూర్తి పేర్కొన్నారు. దివ్య కళ్యాణం తిలకించి తీర్థప్రసాదాలు స్వీకరించవలసిందిగా అన్ని భక్తులను ఆయన కోరారు.

# భవన నిర్మాణ కార్మికులు ఛలో కలెక్టరేట్ జయప్రదం చేయాలి.



**కిర్లంపూడి, పెన్ పవర్, నవంబర్ 14:** భవన నిర్మాణ కార్మికులు సంక్షేమ బోర్డు పునరుద్ధరణ చేయాలని నవంబర్ 20 న నిర్వహించతలపెట్టిన చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సిఐటియు నాయకులు తెలగా శివ అన్నారు. స్థానిక కిర్లంపూడి సెంటర్ లోని చలో కాకినాడ పోస్టర్ ను విడుదల చేసారు. ఈ సందర్భంగాఎ.పి బిల్లింగ్ %ఊ%అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా సహాయ కార్యదర్శి తెలగరెడ్డి శివా ఈసందర్భంగా మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో భవన నిర్మాణ కార్మికులకు తీరని అన్యాయం జరిగిందని, సంక్షేమ బోర్డు పథకాలు నిలుపుదల చేస్తూ 1214 మెమోని తీసుకొచ్చి భవన కార్మికులకు తీరని అన్యాయం చేశారని ఈ సందర్భంగా అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే సంక్షేమ బోర్డు పథకాలు పునరుద్ధరిస్తామని మేనిఫెస్టోలో పెట్టడం జరిగిందని ప్రభుత్వం వచ్చి సంవత్సరం ఆరు నెలలు పూర్తి అవుతున్నప్పటికీ సంక్షేమ బోర్డు పథకాలు ఊసే లేదన్నారు. పలుసార్లు మంత్రులను కలిసినా ఎటువంటి స్పందన లేదని ఈ సందర్భంగా అన్నారు తక్షణమే భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు పెండింగ్ క్లైములు విడుదల చేసి, సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని,అలాగే భవన నిర్మాణ కార్మిక కార్మికులకు 50 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి పెన్షన్ ఇవ్వాలని,ఇళ్ళు కట్టుకొనే లబ్ధిదారులకు లోన్లు విడుదల చేసి భవన నిర్మాణ కార్మికులకు ఉపాధి కల్పించాలన్నారు. రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా కలెక్టరేట్ వద్ద ధర్నా కు జిల్లాలో ఉన్న భవన నిర్మాణ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని ఈ సందర్భంగా అన్నారు.ఈ కార్యక్రమంలో కె.రమణ,పి.అప్పలరాజు, ఎస్.అంజిబాబు,కె.వీరబాబు, బి.వీరబాబు,డి.రాంబాబు,తదితరులు పాల్గొన్నారు.

# రూరల్ నియోజక వర్గం లో మరో రూ. 30కోట్లతో అభివృద్ధి పనులు





రూరల్ టిడిపి కమిటీల ప్రమాణ స్వీకార సభ లో ఎమ్మెల్యే గోరంట్ల

**రాజమహేంద్రవరం,పెన్ పవర్ నవంబరు 14:** కార్యకర్తలే పార్టీకి బలమని, కార్యకర్తలు పనిచేయడం వల్లనే ఏడుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నిక కాగలిగానని టిడిపి సీనియర్ నాయకుడు, రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యులు, రాజమహేంద్రవరం రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి అన్నారు. స్థానిక ప్రియాంక గార్డెన్స్ లో రాజమండ్రి రూరల్ నియోజకవర్గం బూత్, యూనిట్, క్లస్టర్, గ్రామ, మండల, వార్డు అనుబంధ కమిటీల ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమం జరిగింది. నూతన కమిటీల చేత ప్రమాణ స్వీకారం చేయించిన అనంతరం ఎమ్మెల్యే గోరంట్ల మాట్లాడుతూ, టిడిపి, జనసేన, బిజెపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక, ఆర్థిక ఇబ్బందులున్నా సరే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని ఆయన అన్నారు. రూరల్ నియోజక వర్గంలో కోట్లాది రూపాయల పనులు జరుగుతున్నాయని, మరో 30కోట్ల రూపాయలతో పనులు చేపడతారని ఎమ్మెల్యే గోరంట్ల చెప్పారు. ప్రభుత్వం చేసే కార్యక్రమాలను ప్రచారం చేయ డంతో పాటు, వైసిపి విమర్శలను తిప్పికొట్టాలని ఆయన పిలుపు నిచ్చారు. జనసేన, బిజెపి శ్రేణుల సమన్వయంతో పనిచేద్దామని ఎమ్మెల్యే గోరంట్ల సూచించారు. కష్టపడి పనిచేసే కార్యకర్తలకు గుర్తింపు వస్తుందని, కల్పిస్తున్నామన్నారు. కార్యకర్తల్లో పేదలకు ప్రభుత్వ పథకాలు వర్తించేలా , వయస్సు మళ్ళిన కార్యకర్తలను ఆదుకునే చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో ఎం.పీ.పీ వెలుగుబంటి సత్య ప్రసాద్, రాష్ట్ర హెల్త్ వింగ్ ప్రధాన కార్యదర్శి గోరంట్ల రవి రామ్ కిరణ్, రూరల్ మండల తెదేపా అధ్యక్షులు మత్సేటి ప్రసాద్, కడియం మండల తెదేపా అధ్యక్షులు వెలుగుబంటి రఘురాం, టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్ వాసిరెడ్డి రాంబాబు, రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి మజ్జి పద్మావతి, ఏపీఐఐసీ డైరెక్టర్ మార్గాని సత్యనారాయణ, ఏఎంసి వైస్ చైర్మన్ బోడపాటి గోపి, రాష్ట్ర శాలివాహన కార్పొరేషన్ డైరెక్టర్లు పండూరి అప్పారావు, దాలిపర్తి వేమన, ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ మద్దా మణి, డైరెక్టర్ కర్రీ అప్పలస్వామి, గంగిన హనుమంతరావు, నున్న కృష్ణ, అన్నదేవుల చంటి, కురుకూరి కిషోర్, చెల్లుబోయిన శ్రీనివాస్, ప్రత్తిపాటి రామారావు చౌదరి, కామిని భాస్కర్ చౌదరి, శీలం గోవిందు, వాసంశెట్టి నాగబాబు, పెన్నమరెడ్డి ఈశ్వరుడు, గంగిన జాహ్నవి, పిల్ల తనూజ, గంగిన నాని, అడ్డాల శ్రీను, బొప్పన శ్రీను, దండమూడి బాపినీడు, వట్టికూటి దత్తుడు, షేక్ సిద్దయ్య, రొంపిచర్ల అంటోని, ఏడాకుల వెంకటేశ్వరరావు, చలమూరి సత్యనారాయణ, పల్లి సాయి, కొప్పిశెట్టి చిన్ని, బంగారు రాజు, పాలిక వెంకటరమణ, గ్రామ, మండల, వార్డు అనుబంధ కమిటీల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సాఫ్ట్వేర్ ఇంజనీర్ సౌజన్యంతో విద్యార్థులకు స్టీల్ బాటిల్స్ పంపిణీ



**ఆలమూరు, పెన్ పవర్, నవంబర్ 14:**బాలల దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని కండ్రిగపేట మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు మండల కేంద్రానికి చెందిన ప్రముఖ సాఫ్ట్వేర్ ఇంజనీర్ ఎలుగుబంట్ల శ్రీనివాస్ సుమారు రూ. 5 వేలు ఆర్థిక సౌజన్యంతో స్టీలు వాటర్ బాటిల్లను ఎంపీడీవో ఏ.రాజు, ఎంఈఓ లు బి.అప్పాజీ, ఎన్.రాజు, వార్డు మెంబర్ ఎలుగుబంట్ల బూరయ్య, కమిటీ సభ్యులు గోపి, యుటిఎఫ్ మండల అధ్యక్షుడు,హెచ్ఎం అద్దరి శ్రీనివాసరావు, ఉపాధ్యాయుడు పిల్లి రాంబాబు,సిఆర్ఎంటి జ్యోతి, తదితరులు పంపిణీ చేశారు. అలాగే మండల పరిధిలోని అన్ని పాఠశాలల్లో బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో రాజు మాట్లాడుతూ బాలల దినోత్సవం పురస్కరించుకుని విద్యార్థులకు స్టీల్ బాటిల్స్ ఉదారంగా పంపిణీ చేయడం ఎంతో ఆనందదాయకమని దాతను కొనియాడారు. చాచా నెహ్రూ జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన కేకును ఉపాధ్యాయులు అధికారులు చేత కట్ చేయించి విద్యార్థులకు మిఠాయిలు పంచిపెట్టారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రదానం చేశారు.

# వాడపల్లి వెంకన్న నిత్య అన్నదానానికి విరాళం అందించిన భక్తులు





**ఆత్రేయపురం పెన్ పవర్ నవంబర్ 14:**తిరుమల వాడపల్లి క్షేత్రంలో శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దర్శనానికి తెలుగు రాష్ట్రాలను ఉండే కాకుండా ఇతర రాష్ట్రాల నుండి కూడా తండోపతండాలుగా తరలివచ్చి ఆ స్వామివారి నిలువెత్తు దర్శనం చేసుకుంటున్నారు. శుక్రవారం ఆలయ సన్నిధిలో విశిష్ట పూజా కార్యక్రమాలు ఆలయ అర్చకులు అత్యంత వైభవంగా నిర్వహించారు. స్వామివారి వసంత మండపంలో స్వామివారి నిత్య కళ్యాణం అష్టోత్తరం పూజలు కార్యక్రమంలో భక్తులు అర్చన సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ఆలయ సన్నిధిలో జరిగే నిచ్చే అన్నదాన పథకానికి విరాళం అందించిన భక్తులు నిడదవోలు కు చెందిన పసుపులేటి హరి వెంకట రామ్ ప్రసాద్ వారి కుటుంబ సభ్యులు 43,000 రూపాయలు విరాళం సమర్పించారు వీరిని ఆలయ అర్చకులు వేదమంత్రోచ్చాలతో ఆశీర్వచనం చేయగా ఆలయ సూపరిండెంట్ పులపర్తి రాంబాబు స్వామివారి చిత్రపటాన్ని బహుకరించారు.

# ప్రజా సమస్యలపై నిరంతర ప్రజా సేవలో ఎమ్మెల్యే బొలిశెట్టి



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, నవంబర్ 14:**తాడేపల్లిగూడెం శాసనసభ్యులు, రాష్ట్ర ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం అంకితభావంతో కృషి చేస్తామన్నారు. స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో శుక్రవారం ప్రజల నుంచి వినతిపత్రాలు స్వీకరించే కార్యక్రమాన్ని నిర్వహించారు.
ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. ప్రజలు ప్రత్యక్షంగా తమ సమస్యలను వివరించగా, ఎమ్మెల్యే బొలిశెట్టి వెంటనే సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసి సమస్యల పరిష్కారానికి చర్యలు ప్రారంభించారు. ప్రజలకు సేవ చేయడమే తన ధ్యేయమని, వారి సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించేందుకు కట్టుబడి ఉన్నామని తెలిపారు.
ప్రజా సంక్షేమం, నియోజకవర్గ అభివృద్ధే తమ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మార్గదర్శకత్వంలో ప్రజల క్షేమం కోసం పనిచేస్తున్నామని అన్నారు. ప్రజల సమస్యలను అర్థం చేసుకుని వాటి పరిష్కారానికి సహకరించాలని కోరారు.
ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా తన ప్రజా సేవ కొనసాగుతుందని ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ స్పష్టం చేశారు.

## అంగన్వాడీ సెంటర్లను బలోపేతం చేయాలి



**సీతానగరం, పెన్ పవర్, నవంబర్ 14:** అంగన్వాడీ సెంటర్లను బలోపేతం చేయాలని ఐసిడిఎస్ కు నిధులు పెంచాలని ఐదు సంవత్సరాల లోపు పిల్లల్ని అంగన్వాడీ సెంటర్లలోఉంచే విధంగా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయాలని. అదనపు పనులను అప్పగించకూడదని డిమాండ్ చేస్తూ మండలంలోని 69మంది అంగన్వాడీ టీచర్లు గ్రామల పరిధిలో ఉన్న పంచాయతీ కార్యదర్శులకు శుక్రవారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ముగ్గళ్ళ అంగన్వాడీ టీచర్ సుబ్బలక్ష్మి మాట్లాడుతూ ఐసిడిఎస్ లక్ష్యం నిర్వీర్యమతుందని ప్రీ స్కూల్ నిర్వహణకు అడ్డంకిగా అనేక పనులను అప్పగిస్తున్నారని ఆన్లైన్ పనులతో పని భారం విపరీతంగా పెరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. అంగన్వాడీ సెంటర్లో పిల్లలకు పాఠాలు చెప్పడానికి సమయం ఉండటం లేదన్నారు. ప్రైవేటు స్కూల్లో ఆరు సంవత్సరాల లోపు పిల్లల్ని. జాయిన్ చేయకుండా ప్రభుత్వం. ఉత్తర్వులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పిల్లలకి ఇస్తున్న మెనూ పెంచాలని అంగన్వాడీల నిర్వహణకు కొత్త మొబైల్ ఫోన్లు ఇవ్వాలని కనీస వేతనం రూ.26000అమలు చేయాలని డిమాండ్ చేశారు.

## ఘనంగా శిరిగినీడి పుట్టినరోజు వేడుకలు




**అంబాజీపేట: పెన్ పవర్, నవంబర్ 13:**
రాష్ట్ర నీటిపారుదల శాఖ కార్పొరేషన్ డైరెక్టర్ శిరిగినీడి వెంకటేశ్వరరావు పుట్టినరోజు వేడుకలను అంబాజీపేటలో శుక్రవారం జనసేన నాయకులు జనసైనికులు, ఘనంగా నిర్వహించారు. స్థానిక సెంటర్ లో కూటమి నాయకులు దాసరి వీరవెంకట సత్యనారాయణ, ఏ.ఎం.సి. చైర్మన్ చిట్టూరి శ్రీ నివాస్, సొసైటీ అధ్యక్షులు అరిగెల సూరిబాబు, కొర్లపాటి గోపి, సుంకర బాలాజీ, నాగాబత్తుల సుబ్బారావు, దొమ్మేటి సాయికృష్ణ లు కేక్ కట్ చేసి వెంకటేశ్వరరావు కు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జనసైనికులు బాణా సంచాకాల్చి తమ ఆనందాన్ని వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమం లో అరిగెల బలరామమూర్తి, రవణం రాము, కొప్పనీడి ఈశ్వరరావు, వంగా చిన్నా, దాసరి శ్రీనివాసరావు, పేరాబత్తుల సుబ్బరాజు, పితాని రామకృష్ణ, బండారు అబ్బు, అంబటి మణికంఠ, పితాని వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## సత్వర చికిత్స కేంద్రాన్ని సందర్శించిన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీ లక్ష్మీ



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, నవంబర్ 14:** జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ సివిల్ జడ్జ్ శ్రీమతి ఎన్. శ్రీ లక్ష్మీ శుక్రవారం రాజమహేంద్రవరం గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ లోని జిల్లా సత్వర చికిత్స కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా చికిత్స పొందుతున్న బాలలతో మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితులను తెలుసుకున్నారు. చిన్నపిల్లల్లో ఎదురయ్యే ఆరోగ్య సమస్యలను ప్రారంభ దశలోనే గుర్తించి సమయానుకూలమైన వైద్య సేవలు అందిస్తే వారు ఆరోగ్యవంతమైన, సంతోషకరమైన జీవితాన్ని గడపగలరని శ్రీమతి ఎన్. శ్రీలక్ష్మీ పేర్కొన్నారు. జిల్లా సత్వర చికిత్స కేంద్రం అందిస్తున్న వైద్య సేవలను ఆమె ఈ సందర్భంగా అభినందించారు. కార్యక్రమంలో గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ పీడియాట్రిక్స్ విభాగ హెచ్ఓడి డాక్టర్ మోహనకృష్ణ, ఆర్‌బీఎస్‌కే జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ హరిచంద్ర ప్రసాద్, జిల్లా సత్వర చికిత్స కేంద్రం పీడియాట్రిషన్ డాక్టర్ ఇంద్రజ, వారి బృంద సభ్యులు, పీఎల్‌వీలు పాల్గొన్నారు.

## జగ్గంపేట భాష్యం స్కూల్లో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు



**జగ్గంపేట, పెన్ పవర్, నవంబర్ 14:** జగ్గంపేట రావులమ్మ నగర్ లోని భాష్యం పాఠశాలలో శుక్రవారం బాలల దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ కుసిరెడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ మన దేశంలో ప్రతి సంవత్సరం నవంబర్ 14న భారత ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ జన్మ దినోత్సవాన్ని పురస్కరించుకుని బాల దినోత్సవం నిర్వహించుకుంటామన్నారు. నెహ్రూకు పిల్లలతో ఉన్న బాంధవ్యాన్ని తెలుపుతూ ఈ ఉత్సవాన్ని జరుపుకుంటామన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఆటపాటలు, నృత్యాలతో అలరించారు. విద్యార్థులకు భాష్యం విద్యాసంస్థల చైర్మన్ భాష్యం రామకృష్ణ, జోనల్ ఇన్చార్జ్ గోవిందరాజు బాలల దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రైమరీ ప్రిన్సిపాల్ వాణి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# జగనన్న సీఎం అయితేనే ప్రజలకు న్యాయం





- సంపూర్ణ ఆరోగ్యంతో ప్రజల ముందుకు ముద్రగడ పద్మనాభం
- ముద్రగడను కలసిన కలిసిన మాజీ మంత్రి చెల్లుబోయిన,డాక్టర్ గూడూరి శ్రీనివాస్,తదితరులు.

**కిర్లంపూడి,పెన్ పవర్,నవంబర్ 14:** మళ్లీ జగనన్న సీఎం అయితేనే ప్రజలకు న్యాయం జరుగుతుందని, ఆ దిశగా పార్టీ శ్రేణులంతా కృషి చేయాలని మాజీమంత్రి ముద్రగడ పద్మనాభం అన్నారు. మాజీ మంత్రి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తూర్పు గోదావరి జిల్లా అధ్యక్షులు చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ, రాజమండ్రి పార్లమెంటరీ నియోజకవర్గం ఇన్చార్జి డాక్టర్ గూడూరి శ్రీనివాస్, కొవ్వూరు మాజీ ఎమ్మెల్యే తలారి వెంకట్రావు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ జిల్లా మాజీ అధ్యక్షులు తోట రామకృష్ణ శుక్రవారం కిర్లంపూడిలోని మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం స్వగృహంలో ముద్రగడ పద్మనాభంతోపాటు ఆయన తనయుడు ప్రత్తిపాడు నియోజకవర్గం ఇన్చార్జ్ ముద్రగడ గిరిబాబులను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ముద్రగడ పద్మనాభం నాయకులతో ముచ్చటిస్తూ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరించడం కూటమి ప్రభుత్వం చేసిన పెద్ద తప్పిదమని, దీనికి సంబంధించి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ప్రజా ఉద్యమానికి ప్రజల నుంచి స్వచ్ఛందమైన సంఘీభావం తోడైందన్నారు. పేద విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేసే విధంగా కూటమి ప్రభుత్వం ప్రైవేటీకరణ దుశ్చర్యకు పాల్పడిందని ఈ సందర్భంగా ప్రత్తిపాడు నియోజకవర్గం ఇన్చార్జ్ ముద్రగడ గిరిబాబు అన్నారు. మళ్ళీ జగనన్న ముఖ్యమంత్రి అయినప్పుడే ప్రజలకు న్యాయం దక్కుతుందని, సంక్షేమ పాలన సాగుతుందని ప్రజలు ఎదురు చూస్తున్నారన్నారని మాజీ మంత్రి వేణు అన్నారు. ముద్రగడ పద్మనాభం సంపూర్ణ ఆరోగ్యంతో మళ్ళీ ప్రజల ముందుకు రెట్టింపు ఉత్సాహంతో వస్తున్నారని జిల్లా పార్టీ అధ్యక్షులు మాజీ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస్ వేణుగోపాలకృష్ణ,డాక్టర్ గూడూరి శ్రీనివాస్ లు అన్నారు.కల్లబొల్లి మాటలతో అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం నిజస్వరూపం ప్రజలు ఇప్పటికే గుర్తించారని, జగనన్న సాగించిన సంక్షేమ పాలన గురించి నెమరు వేసుకోవడమేకాకుండా,తాము ఏమి కోల్పోయామో అనేది ప్రజలు అర్థం చేసుకుంటూ.. తర్కంలో పడ్డారని వైఎస్ఆర్సిపి రాజమండ్రి పార్లమెంటరీ నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ గూడూరి శ్రీనివాస్, మాజీ శాసనసభ్యులు కొవ్వూరు నియోజకవర్గ ఇన్చార్జ్ తలారి వెంకట్రావు అన్నారు. ఈ సందర్భంగా పలువురు స్థానిక నాయకులు, స్థానిక సీనియర్ నాయకులు తదితరులు ఉన్నారు.

## శ్రీ ప్రజ్ఞ విద్యా సంస్థలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు




**జగ్గంపేట, పెన్ పవర్, నవంబర్ 14:** భారత తొలి ప్రధాని చాచా నెహ్రూ జయంతి, బాలల దినోత్సవం సందర్భంగా జగ్గంపేట శ్రీ ప్రజ్ఞ విద్యా సంస్థల చైర్మన్ బండారు నాగబాబు అధ్యక్షతన శుక్రవారం వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జగ్గంపేట మండల టీడీపీ అధ్యక్షులు జే వి ఆర్ గ్రూప్స్ అధినేత జీను మణి బాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తొలుత పండిట్ జవహర్ లాల్ నెహ్రూ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చిన్నారులు ప్రదర్శించిన ప్రాజెక్టులు, వేషధారణలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకర్షించాయి. ఆటల పోటీలలో గెలుపొందిన వారికి విద్యా సంస్థల డైరెక్టర్ తుమ్మల శ్వేత బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాలేజ్ ప్రిన్సిపాల్ కె.అభి, స్కూల్ ప్రిన్సిపాల్ అడపా సాయి దీప్తి, ఇంచార్జ్లు కొల్లా శ్రీనివాస్, పులిగ పవన్, అడపా ఆనంద్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## చౌక డిపో 39 పై 6ఎ ఆకస్మిక తనిఖీ, కేసు నమోదు సరుకు స్వాధీనం

- ఆర్డీవో ఆర్. కృష్ణ నాయక్

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, నవంబర్ 14**

రాజమహేంద్రవరం అర్బన్ మండలంలోని నెం.39 చౌక ధరల దుకాణాన్ని రాజమహేంద్రవరం రెవెన్యూ డివిజనల్ అధికారి ఆర్. కృష్ణ నాయక్ శుక్రవారం ఆకస్మికంగా సందర్శించి పరిశీలించారు. తనిఖీల సందర్భంగా సంబంధిత దుకాణంలో స్టాక్ అందుబాటు, పంపిణీ రిజిస్టర్లు, ఆన్‌లైన్ రికార్డులను సమగ్రంగా పరిశీలించడం జరిగిందన్నారు. పరిశీలనలో భాగంగా స్టాక్ కు, ఆన్‌లైన్ రికార్డులకు మధ్య 360 కిలోల బియ్యం అదనంగా ఉన్నట్లు గుర్తించడంతో, సంబంధిత చౌక ధరల దుకాణ డీలర్‌పై నిత్యవసర సరుకుల యాక్ట్ సెక్షన్ 6ఏ కింద కేసు నమోదు చేసినట్లు ఆర్‌డీఓ ఆర్. కృష్ణ నాయక్ తెలిపారు. అక్రమాల నివారణ కోసం మొత్తం స్టాక్‌ను ఫ్రీజ్ చేయడం జరిగిందనీ తెలిపారు. ఆర్‌డీఓ ఆర్ కృష్ణ నాయక్ మాట్లాడుతూ, పౌరులకు ప్రభుత్వం అందించే నిత్యావసర సరుకుల పంపిణీలో ఎటువంటి అవకతవకలను సహించబోమని తెలిపారు. జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ఆదేశాలు మేరకు చౌక ధరల దుకాణాలపై ఆకస్మిక తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని స్పష్టం చేశారు. అర్హులైన కార్డుదారులకు న్యాయమైన పంపిణీ జరిగేలా అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## వాసవి మాత ఆలయంలో ఘనంగా లక్ష పత్రి పూజ



**అంబాజీపేట: పెన్ పవర్, నవంబర్ 14:** కార్తీక మాసం పురస్కరించుకొని మండలంలో ని శివాలయాలు ఆధ్యాత్మిక తను సంతరించుకొని భక్తులతో కిటకిటలాడాయి. స్థానిక బస్టాండ్ సమీపంలో వేంచేసియున్న శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరీ ఆలయంలో లక్ష పత్రి పూజ శుక్రవారం ఘనంగా నిర్వహించారు. అంబాజీపేట ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో ఈ పూ జా కార్యక్రమం నిర్వహించారు. అధిక సంఖ్యలో పూజా కార్యక్రమం లో భక్తులు పాల్గొన్నారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. అలాగే స్థానిక వెంకట్రాజు ఆయిల్ మిల్ ఆవరణలో కొబ్బరి నూనె వర్తకులు కార్తీక వన సమారాధన నిర్వహించారు. ఉదయం ఉసిరి చెట్టు వద్ద పూజలు నిర్వహించారు.

## జగ్గంపేట ఎంపీడీవోగా వై.వి.వి.ఎన్.ఎస్ లక్ష్మి బాధ్యతల స్వీకరణ



**జగ్గంపేట, పెన్ పవర్, నవంబర్ 14:** జగ్గంపేట మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారిణిగా వై.వి.వి.ఎన్.ఎస్ లక్ష్మి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. రాజానగరం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఉప మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా పనిచేస్తూ పదోన్నతి పై ఇక్కడికి వచ్చారు. ఈ సందర్భంగా ఇన్చార్జ ఎంపీడీవోగా విధులు నిర్వహిస్తున్న ఏవీఎస్ చంద్రశేఖర్ నుంచి ఆమె బాధ్యతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా నూతన ఎంపీడీవో లక్ష్మిను ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## పిల్లలు చదువుతో పాటు సంస్కారం, క్రమశిక్షణ అలవరుచుకోవాలి

### న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎన్ శ్రీలక్ష్మి



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, నవంబర్ 14:** పిల్లలు చదువుతో పాటు సంస్కారం, క్రమశిక్షణ అలవరుచుకోవాలని, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులను గౌరవించాలని కార్యదర్శి ఎన్ శ్రీలక్ష్మి పిలుపునిచ్చారు. బాలల దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. స్థానిక దానవాయిపేట రవీంద్ర విద్యా నికేతన్ హై స్కూల్‌లో శుక్రవారం బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ, సీనియర్ సివిల్ జడ్జి శ్రీమతి ఎన్. శ్రీలక్ష్మి ముఖ్య అతిథిగా హాజరవ్వడం జరిగింది.

ఈ సందర్భంగా కార్యదర్శి ఎన్. శ్రీలక్ష్మి మాట్లాడుతూ, "చట్టం దృష్టిలో అందరూ సమానమే అన్నారు. న్యాయం ప్రతి ఒక్కరికీ అందేలా చేయడం న్యాయ సేవాధికార సంస్థ ప్రధాన లక్ష్యం" అని పేర్కొన్నారు. రాజ్యాంగం లోని ఆర్టికల్ 39(ఎ) ప్రకారం బడుగు బలహీన వర్గాలు, ఆర్థికంగా వెనుకబడిన వారు, మహిళలు, బాలికలు, సీనియర్ సిటిజన్లకు ఉచిత న్యాయ సేవలు అందించేందుకు న్యాయ సేవాధికార సంస్థ ఏర్పాటైందని వివరించారు.

జిల్లాలో న్యాయసేవల్ని మరింత పటిష్టం చేయడానికి వివిధ ప్రభుత్వ సంస్థలతో సమన్వయం చేసి, 9 మంది లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ సభ్యులు, 30 మంది ప్యానెల్ న్యాయవాదులు, 120 మంది లీగల్ వాలంటీర్లు ఉచిత సేవలను అందిస్తున్నారని తెలిపారు. ప్రజల్లో న్యాయ అవగాహన పెంచేందుకు తరచూ విభిన్న ప్రాంతాల్లో ఉచిత న్యాయ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు.

ఈ కార్యక్రమంలో డీఈవో వాసుదేవరావు, స్త్రీ శిశు సంక్షేమ అధికారిణి సూర్యప్రభావతి, శ్రీదేవి, ప్రధానోపాధ్యాయురాలు రాధామాధవి, లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ న్యాయవాదులు ఉదయ్, ఫణీంద్ర, లీగల్ వాలంటీర్లు, స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

# షెడ్యూల్ ప్రాంత ఉద్యోగ నియామక చట్టం వెంటనే ప్రకటించాలి





## సీఎం చంద్రబాబు హామీ నెరవేర్చాలని ఆదివాసి జేఏసీ డిమాండ్

**చింతూరు, పెన్ పవర్, నవంబర్ 14:** ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జేఏసీ ఆధ్వర్యంలో జరుగుతున్న రాష్ట్రవ్యాపి ఆదివాసి సత్యాగ్రహ యాత్ర ఆరో రోజు చింతూరు డివిజన్‌లో విజయవంతంగా ముగిసింది. చింతూరు మండల కేంద్రంలో జరిగిన సభ అనంతరం ఐటీడీఏ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ప్రాజెక్టు అధికారికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆదివాసి సత్యాగ్రహ యాత్ర రథసారథి, ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జేఏసీ అల్లూరి సీతారామరాజు జిల్లా చైర్మన్ రామారావు దొర మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదివాసీలకు ఇచ్చిన షెడ్యూల్ ప్రాంత ఉద్యోగ నియామక చట్టం హామీని వెంటనే అమలు చేయాలని కోరారు. భారీ పరీక్ష పేరుతో ఆదివాసీలను మోసం చేసిన తరువాత ఇప్పుడు మరో పరీక్షకు సిద్ధమవుతుండగా, ఆదివాసీల హక్కులు ఏమయ్యాయని ఆయన ప్రశ్నించారు. మా ఉద్యోగాలను అపహరించిన వెలివాసి ఉపాధ్యాయులే మా బడిలో మా పిల్లలకు బోధించడం పెద్ద అన్యాయమని ఆగ్రహం వ్యక్తం చేశారు. హామీలు నెరవేర్చేవరకు మా పోరాటం ఆగదని హెచ్చరించిన రామారావు దొర, డిసెంబర్ నెల నుండి ఏజెన్సీ విద్యాసంస్థలను పూర్తిగా మూసివేసి వెలివాసి ఉపాధ్యాయులు తిరిగి వెళ్ళాలి అనే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని ప్రకటించారు. ఆదివాసీల న్యాయహక్కులు సాధించే వరకు ఈ సత్యాగ్రహ యాత్ర నిరవధికంగా కొనసాగుతుందని తెలిపారు. అదేవిధంగా రంపచోడవరం కేంద్రంగా ప్రత్యేక ఏజెన్సీ జిల్లా ఏర్పాటు చేయాలన్న హామీ ఇప్పటికీ నెరవేరలేదని, పోలవరం ప్రాజెక్టు బాధితులకు పూర్తి న్యాయం చేసిన తరువాతే పనులు కొనసాగించాలని ఆయన డిమాండ్ చేశారు. భూమిలేని ప్రతి బాధిత కుటుంబానికి ఒక ఎకరం చొప్పున భూమి, అలాగే ప్రతి కుటుంబానికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని కోరారు. భారీ పరీక్ష ద్వారా నియమితులైన వెలివాసి ఉపాధ్యాయులను ఏజెన్సీ నుంచి తొలగించి, స్థానిక ఆదివాసీలతో భర్తీ చేయాలని స్పష్టం చేశారు. చింతూరు డివిజన్‌లో ముగిసిన ఈ ఆదివాసి సత్యాగ్రహ యాత్ర రానున్న రోజుల్లో రంపచోడవరం డివిజన్‌లో కొనసాగనుంది. ఈ యాత్ర ఉత్తరాంధ్ర ప్రాంతం చేరుకునేలోపు ప్రభుత్వం ఆదివాసీల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాల్సిందేనని జేఏసీ నాయకులు హెచ్చరించారు. కార్యక్రమంలో జేఏసీ జాతీయ నాయకులు మడివి నెహ్రు, డివిజన్ చైర్మన్ జల్లి నరేష్, ఉపాధ్యక్షులు వెటకాని మల్లయ్య, కారం సాయి, మడివి రాజు, ముర్ల కనకరెడ్డి, పాయం లక్ష్మణ్, సర్పంచ్‌లు పాయం చంద్రయ్య, బి. సుభాలక్ష్మి, రవ్వ భద్రమ్మ, చింతూరు మండల జేఏసీ అధ్యక్షుడు పొడియం రామకృష్ణ, మాజీ ప్రజాప్రతినిధులు, యువ ఆదివాసి నిరుద్యోగులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కాకినాడలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం





**కాకినాడ, పెన్ పవర్ నవంబర్ 14:** ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో కాకినాడ జిల్లా కేంద్ర గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు గురువారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి కాకినాడ జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ మనీషా గౌరవ అతిధిగా హాజరయ్యారు. బాలల దినోత్సవం సందర్భంగా ప్రారంభ వేడుకలు జ్యోతి ప్రజ్వలనతో మొదలై, జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అసిస్టెంట్ కలెక్టర్ మనీషా మాట్లాడుతూ చిన్న వయస్సు నుంచే పుస్తకాలపై ఆసక్తి పెంపొందించుకోవాలని, పాఠ్యపుస్తకాలతో పాటు లోకజ్ఞానం పెంచే పుస్తకాలు చదవాలన్నారు. ఏ విజ్ఞానం కావాలన్నా గ్రంథాలయంలో లభిస్తుందని, పుస్తక పఠనం భవిష్యత్ నిర్మాణానికి పునాది అవుతుందన్నారు. మార్కెట్ కమిటీ అధ్యక్షులు బచ్చు శేఖర్ మాట్లాడుతూ పుస్తక పఠనం ద్వారా జ్ఞానంతో పాటు మానసిక అభివృద్ధి పెరుగుతుందని, ప్రతి విద్యార్థి గ్రంథాలయాలను వినియోగించుకోవాలని సూచించారు. కాకినాడ నగర టిడిపి అధ్యక్షులు మల్లిపూడి వీరు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ ఉద్యమానికి అయ్యంకి వెంకటరమణయ్య నాంది పలికారని, పాతూరి నాగభూషణం ఐదు దశాబ్దాలపాటు ఉద్యమాన్ని ముందుకు నడిపారని గుర్తుచేశారు. స్వాతంత్ర్య ఉద్యమ కాలంలో గ్రంథాలయాలు కీలక కేంద్రాలుగా పనిచేశాయన్నారు. జిల్లా ఉప విద్యాశాఖాధికారి కె.వి.వి. సత్యనారాయణ మాట్లాడుతూ పోటీ పరీక్షలకు ఉపయోగపడే పుస్తకాలు, సాహిత్యం, చరిత్ర, ఆరోగ్యం వంటి విభాగాలకు సంబంధించిన పుస్తకాలు గ్రంథాలయాల్లో విస్తృతంగా లభిస్తాయని, విద్యార్థులు తప్పనిసరిగా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి (ఎఫ్ఏసి) ఆర్.చి. వెంకటరావు మాట్లాడుతూ నవంబర్ 14 నుంచి 20 వరకు జాతీయ గ్రంథాలయ వారోత్స వాలు అన్ని శాఖ గ్రంథాలయాల్లో నిర్వహిస్తున్నామని, విద్యార్థుల కోసం వివిధ పోటీలు ఏర్పాటు చేశామని తెలిపారు. మొదటి రోజు కార్యక్రమాల్లో భాగంగా విద్యార్థులు స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణ పోటీల్లో పాల్గొని సందర్శకులను ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కేంద్ర గ్రంథాలయ ఉప గ్రంథాలయ అధికారి ఇన్‌ఛార్జ్ కె. కిషోర్, కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ ఎం. శ్రావ్య, గ్రంథాలయ సిబ్బంది ఎ.వి.ఎస్. నాగేంద్రకుమార్, ఎన్.వి.ఎస్. ఫణీంద్రకుమార్, టి. వీరరాజు, జి. దుర్గా ప్రసాద్, వి. అరుణ, కార్యాలయ సిబ్బంది ఎస్. రాజు, టి. సాయి వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

# భక్తుల మనోభావాలకు అనుగుణంగా ఆలయ ప్రతిష్ట, ఆస్తులను పరిరక్షించాలి

ధ్వజస్తంభం , ఆర్వో ప్లాంట్ ఏర్పాటు చేసే దాతలకు అభినందనలు

ఘనంగా శ్రీ ఉమా మార్కండేయ స్వామి ఆలయ నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవ సభలో సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాసు



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, నవంబర్ 14**

చోళ రాజుల కాలం నుంచి తరతరాలుగా ప్రతిష్టాత్మకమైన ఆలయంగా ప్రసిద్ధి చెందిన శ్రీ ఉమా మార్కండేయ స్వామి ఆలయం ప్రతిష్టను, సనాతన ధర్మాన్ని కాపాడుతూ , భక్తులకు ఆధ్యాత్మిక భావనతో సేవలు అందించాలని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాసు (వాసు)అన్నారు. శ్రీ ఉమా మార్కండేయ స్వామి ఆలయానికి నూతన పాలకమండలి ప్రమాణ స్వీకారోత్సవం ఘనంగా జరిగింది. స్థానిక ఆలయం వద్ద శుక్రవారం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు మాజీ కార్పొరేటర్ వర్రీ శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సభలో ఎమ్మెల్యే ఆదిరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని పాలకమండలి కమిటీని అభినందించారు . అనంతరం ఆయన మాట్లాడుతూ, నగర చరిత్రలో మొట్టమొదటిసారిగా నగరంలో అంతర్భాగమైన రాజస్థానీలకు చెందిన వ్యక్తికి (జైనులు, మార్వాడీలు ) ఆలయ కమిటీ చైర్మన్ పదవి ఇవ్వడం దేవుని ముందు అందరూ సమానులేనని మరోసారి నిరుపితమైందన్నారు. నగరంలోని అన్ని దేవాదాయ కమిటీలను సామాజిక వర్గాలని సమన్వయం చేసుకొని కూటమి పార్టీల ఐక్యతకు నిదర్శనంగా నియామకాలు చేపడుతున్నామని అన్నారు. రాజస్థానీ జైనులు ఎక్కడికి వెళ్ళిన రాజమండ్రి నగరాన్ని మాతృభూమి భావిస్తారని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఆనాటి పాలకమండలి సభ్యులు ఎన్నో తప్పులు చేశారని, వారికి ఆ మహాదేవుడే తగిన శిక్ష విధించారని అన్నారు. సనాతన ధర్మం పరిరక్షిస్తూ, ఆధ్యాత్మిక భావంతో, భక్తులకు సేవలు అందించడం బాధ్యతగా భావించాలని అన్నారు. ఆలయ కమిటీ చైర్మన్ గా నియమితులైన మదన్ సింగ్ పురోహిత్ కు ఆ మహాదేవుడే పదవిని అందించినట్లుగా భావించాలన్నారు. ధ్వజ స్తంభానికి అవసరమైన 58 అడుగుల చెట్టు కాండం త్వరలో నగరానికి వస్తుందని, భారీ ఎత్తున ధ్వజస్తంభం పునః ప్రతిష్ట కార్యక్రమం చేపడతామన్నారు. గత పాలకుల తప్పిదాలకు భవిష్యత్తులో మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. ఆలయానికి నూతన కమిటీ చైర్మన్ గా నియమితులైన మదన్ సింగ్ పురోహిత్ మాట్లాడుతూ, ఆ మహాదేవుడు తమ కుటుంబ ఇవేల్పని, ప్రతిష్టాత్మక ఆలయానికి చైర్మన్ గా నియమితులు కావడం తన పూర్వ జన్మ సుకృతం అన్నారు. ప్రజాప్రతినిధుల, అధికారుల, దాతల , పాలకమండలి సహకారంతో ఆలయం అభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు, జనసేన నగర అధ్యక్షులు వై శ్రీనివాసు, జనసేన జిల్లా పార్టీ కన్వీనర్ అత్తి సత్యనారాయణ , ఉప్పులూరి జానకి రామయ్య కిలపర్తి శ్రీనివాసు, కాశీ నవీన్ కుమార్, శ్రీనివాసు తెలుగుదేశం నగర అధ్యక్షుడు మజ్జి రాంబాబు, తదితరులు ప్రసంగిస్తూ నూతన కమిటీ ఆలయం అభివృద్ధికి కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు సత్యనారాయణ, రూప్ సింగ్, దీపిక, రవి ,పద్మావతి, బి గౌతమి, నీలకంఠ శర్మ, పి నాగేశ్వరావు, పుచ్చల లీలావతి పాలకమండలి సభ్యులను అభినందించారు. అనంతరం కూటమీ పార్టీల నాయకులు కార్యకర్తలు మహిళలు మిత్రులు, శ్రేయోభిలాషులు నూతన కమిటీ పూలమాలతో ఘనంగా సత్కరించి, అభినందనలు తెలిపారు

# జాతీయ రహదారిపై బోల్తా పడ్డ లారీ



**గోపాలపురం, పెన్ పవర్, నవంబర్ 14.** జాతీయ రహదారిపై గోపాలపురం మినీ బైపాస్ లో గురువారం రాత్రి పంచదార లారీ బోల్తా పడింది. హైదరాబాదు నుండి పంచదార లోడుతో శ్రీకాకుళం వెళ్తున్న లారీ ఎదురుగా వస్తున్న వాహనాన్ని తప్పించబోయి బోల్తా పడింది. ఒక్కసారిగా బ్రేక్ కొట్టడంతో ఈ ప్రమాదము జరిగిందని, డ్రైవర్ని స్థానికులు బయటికి తీయడంతో పెద్ద ప్రమాదం తప్పినట్లు అయిందని స్థానికంగా ఉన్నవారు చెబుతున్నారు.

# ఘనంగా అబ్దుల్,కలాంపాఠశాలోబాలల దినోత్సవం

- అబ్దుల్,కలాం పాఠశాలకరస్పాండెంట్,ఎం.డి.సాదత్,
- ప్రిన్సిపాల్,మాదిరెడ్డి రామలక్ష్మి,ఉపాధ్యాయులు





**వి.ఆర్.పురం పెన్.పవర్.నవంబర్.14**

మండలంలోని వి.ఆర్.పురంఅబ్దుల్,కలాంపాఠశాల ప్రాంగణంలోశు క్రవారంఅబ్దుల్,కలాంపాఠశాల కరస్పాం డెంట్,ఎం.డి.సాదత్,పాఠశాలసిబ్బంది.ఆధ్వర్యం లోజవహర్,లాల్,నెహ్రూచిత్రపటానికి పూలమాలలు వేసి,నివాళులర్పించి,బాలల దినోత్సవంవేడుకలను ఘనంగా నిర్వహించడంజరిగింది.బాలబాలికలతల్లి దండ్రులుబాలబాలికలను నెహ్రూవేషదారణలోఅలం కరణచేసి,అబ్దుల్,కలాంపాఠశాలకుపంపించారు.ఈసందర్భంగా అబ్దుల్,కలాంపాఠశాలకరస్పాండెంట్,యం.డి. సాదత్,మాట్లాడుతూ భారతతొలి ప్రధానిపండిట్, జవహర్‌లాల్ నెహ్రూ,సంస్కరణలతోదేశ విద్యవ్యవస్థ కుపునాదివేసిన స్వాతంత్ర్య సమరయోధుడుఅని కొనియాడారు.జవహర్ లాల్,నెహ్రూకు విద్యార్థులు అంటేచాలాఇష్టం అందుకేఆయన పుట్టినరోజును మన దేశంలోచిల్డ్రన్,డే,గాజరుపుకుంటారని,సమయం ఉన్న ప్పుడల్లాపిల్లలతో గడపడానికి జవహర్‌లాల్,నెహ్రూ, ప్రాధాన్యతఇచ్చేవారని,నెహ్రూపుట్టినరోజునుకూడా పిల్లలతోకలిసి చేసుకునేవారని,పిల్లలుఅందరూ కూడా జవహర్,లాల్ నెహ్రూ,ను చాచాఅనికూడా పిలిచే వారని,పిల్లలపై ఉన్నఅపారమైన ప్రేమతోనెహ్రూ పుట్టినరోజును బాలలదినోత్సవంగా ప్రకటించారని, జవహర్‌లాల్,నెహ్రూపుట్టినరోజునుఈరోజుమనం జరుపుకుంటున్నామని,నేటిబాలలే,రేపటిపౌరులు అనికొనియాడారు.ఈకార్యక్రమంలోపాశాల ప్రిన్సిపాల్, మాదిరెడ్డిరామలక్ష్మి,ఉపాధ్యాయులురమ్య,లహరి,మీనా కుమారి,అశ్విని,సుధారాణి,దుర్గా భవాని,విద్యార్థులు తదితరులుపాల్గొన్నారు.

# రాజకీయాలకు అతీతంగా ఐక్యతకు వన సమారాధనలు





**అంబాజీపేట: పెన్ పవర్, నవంబర్ 14:** గ్రామీణా ప్రాంతాలలో గ్రామస్తులు అందరూ కలిసి గతంలో కార్తీక వన సమారాధనలు నిర్వహించు కొనేవారని నేడు అందరూ రాజకీయాలాకు అతీతంగా వన సమారాధన లు నిర్వహించుకోవాలని అంబాజీపేట తో నాకు 40లుగా అనుబంధం ఉందని ఈ కార్యక్రమం లో పాల్గొనటం సంతోషంగా ఉందని ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు అన్నారు. స్థానిక కొర్లపాటివారి పాలెంలో శుక్రవారం జరిగిన కాపు కార్తీక వన సమారాధన లో కార్యక్రమంలో త్రిమూర్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో పి. గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు గిడ్డి సత్యనారాయణ, కొత్తపేట నియోజకవర్గ శాసనసభ్యులు బండారు సత్యానంద రావు లు పాల్గొని మాట్లాడుతూ, కార్తీక మాసాన్ని భక్తి శ్రద్ధలతో ఆచరించడం ప్రతి ఒక్కరి జీవనంలో పవిత్రతను తీసుకువస్తుందని పేర్కొన్నారు. సమూహంగా కలిసి వన సమారాధనలో పాల్గొనడం ఎంతో శ్రేయస్కరమని, ఈ అన్న సమారాధనలో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. ఇంజినీరింగ్ చదువుతున్న నిరుపేద కాపు విద్యార్థికి ఎన్నారై కృష్ణ కుమార్ అందించేసారు. అంతకముందు కార్తీక దామోదర పూజ నిర్వహించారు. అనంతరం ఇటీవల రాష్ట్ర చిన్న మధ్య తరహా పరిశ్రమల కార్పొరేషన్ డైరెక్టర్ గా అంబటి భూలక్ష్మి, అంబాజీపేట సొసైటీ అధ్యక్షులు గా నియమితులైన అరిగెల సూరిబాబు, ఏఎమ్ సి వైస్ చైర్మన్‌గా కొర్లపాటి వెంకటేశ్వరరావు లను కాపు నాయకులు ఘనంగా సత్కరించారు.

ఈ కార్యక్రమంలో కల్వకొలను తాతాజీ, నల్లా పవన్, ఆర్డీ ఎస్ ప్రసాద్, అడబాల తాతకాపు,

వంటెద్దు వెంకన్నాయుడు, జక్కంపూడి వాసు, కొమ్ముల రాము, చిన్నా, కొర్లపాటి గోపి, సుంకర బాలాజీ, మైపాల తాతాజీ, రవణం రాము, మేడిది శ్రీ ను, పత్తి దత్తుడు, సూదాబత్తుల రాము, సూదాబత్తుల రవి, నల్లా నాగమౌళి, సూదా నూకల గౌరీస్, అరిగెల కళ్యాణ్, రవణం విజయ్, కాపు నాయకులు భారీ సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# ఇంటింటా చెత్త సేకరణ పై గ్రామాలలో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు

* వాట్సాప్ గవర్నెన్స్ పై అవగాహన కల్పించుకోండి - -జెడ్ పి సీఈవో శ్రీహరి



**ఏలూరు నవంబర్ 14 పెన్ పవర్:** గ్రామాలలో ప్రజల ఇంటి వద్ద నుండి పంచాయతీ సిబ్బంది చెత్త సేకరణపై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. కార్యక్రమంలో భాగంగా దెందులూరు నియోజకవర్గం పెదపాడు మండలం కలపర్రు గ్రామంలో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో చెత్త సేకరణ ఎలా జరుగు తొందని గృహస్తు మహిళలను అడిగి తెలుసుకున్నారు. ప్రతిరోజు చెత్త సేకరించే వాహనం వస్తుందా, ఎన్ని బుట్టలలో చెత్తను పారిశుద్ధ్య కార్మికులకు అందిస్తున్నారు, అనే విషయాన్ని మహిళలను అడిగి తెలుసుకున్నారు. గ్రామాలలో ప్రజలకు గ్రామపంచాయతీ కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణాలు చేయకుండా కూటమి ప్రభుత్వం వాట్సాప్ గవర్నెన్స్ ను అందుబాటులోకి తెచ్చిందని, చెరవాణిని ఉపయోగించి నేరుగా 161 సేవలు పొంద వచ్చున్నారు. ప్రజలు నేరుగా తమ ఫిర్యాదులను పంపవచ్చుని, అదేవిధంగా, ఫిర్యాదు దారులు చేసిన తమ ఫిర్యాదు స్థాయిని తెలుసుకోవచ్చు అన్నారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ, ఆర్టీసీ, సీఎంఆర్టి , విద్యుత్, రెవెన్యూ సేవలను పొందవచ్చుని, తమ సమస్యలను పరిష్కారం కోసం ఈ విధానం సులభతరం అవుతుందని అన్నారు.

ఫిర్యాదుదారుడు చేసిన ఫిర్యాదు పై తన అభిప్రాయాన్ని పంపవచ్చు అన్నారు. ప్రజలు, నాయకులు,సిబ్బంది చొరవ చూపితే గ్రామాల్లో సంపద కేంద్రాలలో సంపద సృష్టించడం జరుగుతుందని, జిల్లా పరిషత్ సీఈఓ శ్రీహరి అన్నారు. స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా మండలంలోని పలు గ్రామాలలో రూ. 8 లక్షల నుంచి 14 లక్షల వ్యయంతో ప్రభుత్వం సంపద కేంద్రాలను నిర్మించిడం జరుగిందని అన్నారు. గ్రామంలో ఇళ్లల్లో పొడి చెత్త ,తడి చెత్తను వేరువేరుగా పారిశుధ్య కార్మికులకు అందించే విషయంలో పంచాయతీ సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. శుక్రవారం పెదపాడు మండలం కలపరు గ్రామంలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో సేకరించిన చెత్తను, కేంద్రాలకు సంపద కేంద్రాలకు తరలించేందుకు పారిశుద్ధ్య కార్మికులను, హరిత రాయబారులను నియమించిందని,కృత్రిమ ఎరువుల తయారీకి ప్రభుత్వం యంత్రాలను ఏర్పాటు చేసిందని, సేకరించిన తడి పొడి చెత్త నుంచి వర్మీ కంపోస్ట్ తయారు చేసి రైతులకు విక్రయించి,సంపద సృష్టించేందుకు కూటమి ప్రభుత్వం ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని పలు ప్రాంతాలను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పెదపాడు ఇన్చార్జి ఎంపీడీవో ఇందిర, కూటమి నాయకులు, సుంకర రాజేశ్వరరావు, తదితర నాయకులు,పంచాయతీ కార్యదర్శి సుమలత సచివాలయం సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు, పాల్గొన్నారు.

## గ్రంథపఠనమే జ్ఞాన సముపార్జనకు పునాది - డిప్యూటీ డైరెక్టర్ నాగార్జున





**కాకినాడ, పెన్ పవర్,నవంబర్ 14:**సమ సమాజ నిర్మాణానికి, పురోభివృద్ధికి జ్ఞానమే మూలమని, పుస్తక పఠనం అలవర్చుకున్నప్పుడే విజ్ఞాన సముపార్జన సాధ్యమవుతుందని కాకినాడ జిల్లా సమాచార, పౌర సంబంధాల శాఖ డిప్యూటీ డైరెక్టర్ డి. నాగార్జున అన్నారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో కాకినాడ వివేకానంద పార్క్‌లో ఉన్న గాంధీనగర్ శాఖా గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను శుక్రవారం ఉదయం ఆయన ఘనంగా ప్రారంభించారు. "పుస్తకాలతో స్నేహం పెంచుకోవాలి" – డిప్యూటీ డైరెక్టర్. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన, గ్రంథాలయాల సందర్శన ద్వారా పఠనాసక్తి పెరుగుతుందని, పుస్తకాల అనుభవం వ్యక్తిత్వ వికాసానికి, సామాజిక చైతన్యానికి దోహదపడుతుందని చెప్పారు. జ్ఞానం సమాజాన్ని ముందుకు తీసుకెళ్లే శక్తి కాబట్టి ప్రతి విద్యార్థి, యువకుడు పుస్తక పఠనానికి పెద్దపీట వేయాలని సూచించారు.

వారోత్సవాల్లో భాగంగా వివిధ పోటీలు నిర్వహన. వ్యాసరచన, చిత్రలేఖనం, వక్తృత్వం వంటి పోటీలు పాఠశాల విద్యార్థుల కోసం నిర్వహిస్తున్నట్టు గ్రంథాలయ అధికారి ములంపాక శ్రీనివాసరావు తెలిపారు. వారోత్సవాల ముగింపు రోజు అయిన నవంబర్ 20న, కాకినాడ రెవెన్యూ డివిజనల్ అధికారి ఎస్. మల్లిబాబు చేతుల మీదుగా గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేయనున్నట్టు వివరించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉపాధ్యాయులు వై. సత్యనారాయణమూర్తి, సంస్కార భారతి ప్రధాన కార్యదర్శి, ఆధ్యాత్మికవేత్త గునుపూడి సావిత్రి ప్రసాద్, గ్రంథాలయ సిబ్బంది మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## "భాజపా సకల జనుల పార్టీ" - బీహార్ ఎన్నికల విజయంపై కాజులూరులో సంబరాలు

* బీజేపీ విజయోత్సవంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సలాది వీరబాబు వ్యాఖ్యలు



**కాజులూరు, పెన్ పవర్ నవంబర్ 13:**బీహార్‌లో ఎన్‌డిఏ సాధించిన ఘనవిజయం నేపథ్యంలో కాజులూరు మండలంలోని కోలంక గ్రామంలో బీజేపీ విజయోత్సవం ఘనంగా నిర్వహించారు. మండల బీజేపీ అధ్యక్షులు పుణ్యమంతుల శివాజీ నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. విజయోత్సవం సందర్భంగా పార్టీ నాయకులు స్థానికులకు స్వీట్లు పంచిపెట్టి, బీహార్ ప్రజలు ఇచ్చిన తీర్పు దేశ రాజకీయాలకు కొత్త దిశనిచ్చిందని ఆనందం వ్యక్తం చేశారు. "బీజేపీ మతతత్వ పార్టీ కాదు – సకల జనుల పార్టీ" ఈ సందర్భంగా జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి సలాది వీరబాబు మాట్లాడుతూ, కాంగ్రెస్ సహా కొన్ని పార్టీలు మరియు మీడియా సంస్థలు బీజేపీపై "మతతత్వ పార్టీ" అనే తప్పుడు ప్రచారం చేస్తున్నా, బీహార్ ప్రజలు ఆ అబద్ధాలను విశ్వసించలేదని అన్నారు. "భాజపా సకల జనుల పార్టీ అని బీహార్ ప్రజలు మరోసారి నిరూపించారు," అని ఆయన స్పష్టం చేశారు. "రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు బీహార్ ప్రజలను ఆశ్చర్యపరిచాయి" ఇటీవల తెలంగాణలోని జూబ్లీహిల్స్ ఉపఎన్నిక సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు కూడా బీహార్ ఓటర్లను ఆశ్చర్యపరిచినట్లు వీరబాబు అన్నారు "కాంగ్రెస్ పార్టీ ముస్లింల పార్టీ అని సీఎం రేవంత్ రెడ్డి బహిరంగంగా చెప్పడం, తమ పార్టీదే మతతత్వం అని అంగీకరించినట్టే. ఈ వ్యాఖ్యలతో ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు," అని పేర్కొన్నారు. "దేశమంతా భాజపానే కోరుకుంటోంది" ప్రస్తుతం దేశవ్యాప్తంగా ప్రజలు భాజపాను ఏకైక అభివృద్ధి, పారదర్శకత, సామాన్యుడి సంక్షేమం కోసం ఎన్నుకుంటున్నారని వీరబాబు అభిప్రాయపడ్డారు. "భవిష్యత్తులో కేంద్రంలోనే కాకుండా రాష్ట్రాల్లో కూడా భాజపా అధికారంలో ఉండాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారు," అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షులు బొండా వెంకన్న, బీజేపీ జిల్లా ఎగ్జిక్యూటివ్ సభ్యులు పైడికొండల రామకృష్ణ, మండల ఉపాధ్యక్షులు పోలిశెట్టి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శులు నిమ్మన రాజేష్, వాసంశెట్టి రామకృష్ణ, గ్రామ బీజేపీ నాయకులు, గ్రామ పెద్దలు ,స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## సూర్యనారాయణపురం వద్ద లెవల్ క్రాసింగ్ గేట్ నం.12ను 17-26 నవంబర్ వరకు మూసివేత

**కాకినాడ, పెన్ పవర్, నవంబర్ 14:**కాకినాడ ఓల్డ్ పోర్ట్ స్టేషన్–న్యూ కాకినాడ పోర్ట్ స్టేషన్‌ల మధ్య (సూర్యనారాయణపురం వద్ద) కి.మీ 12/14/22–24 ప్రాంతంలో ప్రధాన ట్రాక్ మరమ్మతులు నిర్వహించనున్నట్లు దక్షిణ మధ్య రైల్వే, కాకినాడ సీనియర్ సెక్షన్ ఇంజనీర్ ఎం. రమేశ్ ప్రకటించారు. ఈ మేరకు లెవల్ క్రాసింగ్ గేట్ నం. 12ను నవంబర్ 17 ఉదయం 7 గంటల నుంచి నవంబర్ 26 సాయంత్రం 7 గంటల వరకు రోడ్డు ట్రాఫిక్‌కు పూర్తిగా మూసివేయ నున్నారు. వాహనదారులు, ప్రయాణికులు ఈ విషయాన్ని గమనించి ప్రత్యామ్నాయ మార్గాలను వినియోగించాలని రైల్వే అధికారులు సూచించారు.

## "నైతికత విలువ మరవకూడదు" - బాలల దినోత్సవ సందేశంగా రొక్కాల సత్తిబాబు పిలుపు

మారాల్సింది యువత కాదు.. పెద్దల ఆలోచనలు మారాలి



**కాజులూరు, పెన్ పవర్,నవంబర్ 14:**"నేటి బాలలే రేపటి పౌరులు" అనే నానుడిని ప్రతిరోజూ పలకరిస్తూ ఉన్నప్పటికీ, సమాజంలో జరుగుతున్న పరిణామాలు ఆ సూక్తికి విరుద్ధంగా మారుతున్నాయని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ రొక్కాల సత్తిబాబు ఆందోళన వ్యక్తం చేశారు. బాలల దినోత్సవం సందర్భంగా ప్రత్యేక సందేశం వెలువరించిన ఆయన, కొందరు పెద్దల బాధ్యతారాహిత్యం వల్ల మైనర్ బాలలు అన్యాయ, అక్రమ కార్యకలాపాల్లోకి నెట్టబడుతున్నారన్న తీవ్రమైన ఆవేదన వ్యక్తం చేశారు. "పెద్దల నిర్లక్ష్యం వల్లే మైనర్లుదారితప్పుతున్నారు""ప్రజాస్వామ్యంలో పెద్దలు చూపవలసిన ఉదాహరణాత్మక జీవన విధానం లేకపోవడం, కొందరి తప్పుదారులు మైనర్ బాలలను అక్రమాలకు ఉపయోగించడం వల్లే యువత రౌడీలుగా, స్మగ్లర్లుగా మారుతున్నారు," అని రొక్కాల సత్తిబాబు అన్నారు. ముఖ్యంగా గంజాయి అక్రమ రవాణాలో మైనర్లను ఉపయోగించడం వల్ల, వారు మైనార్టీ పూర్తయ్యాక మరింత ప్రమాదకర దారుల్లోకి వెళ్లిపోతున్నారని హెచ్చరించారు. "గంజాయి ప్రభావం అమాయక ఆడపిల్లల జీవితాలను దెబ్బతీస్తోంది" గంజాయి దుష్ప్రభావం సమాజంలో భయంకర స్థాయికి చేరిందని, దీని వల్ల ఎన్నో అమాయక మహిళలు, యువతులు ఆత్మహత్యకు దారి తీస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. "మారాలి యువత కాదు%ొ% పెద్దల ఆలోచనా విధానం"

సమాజంలో యువతను విమర్శించడం కంటే, పెద్దలు తమ ఆలోచన విధానాన్ని మార్చుకోవాల్సిన సమయం వచ్చిందని ఆయన స్పష్టం చేశారు.

"మారవలసింది యువత కాదు%ొ% మనమే. మన మెదళ్లు కాదు, మన ఆలోచనలు మారాలి," అని ఆయన స్పష్టం చేశారు.

**తల్లిదండ్రులకు పిలుపు**

సంపాదన కోసం చిన్నారులను దుర్వినియోగం చేసే తల్లిదండ్రులు, పెద్దలు సమాజాన్ని నాశనం చేసే మూలకారణమవుతున్నారని రొక్కాల సత్తిబాబు పేర్కొన్నారు. తల్లిదండ్రులు పిల్లల్లో నైతిక విలువలు నాటితేనే సమాజ భవిష్యత్ సురక్షితమవుతుందని అన్నారు.

## లక్షపత్రి పూజలో పాల్గొన్న కొత్తపేట ఎమ్మెల్యే సత్యానందరావు





**కొత్తపేట, పెన్ పవర్, నవంబరు14:**కొత్తపేట మండలం అవిడి గ్రామంలోని శ్రీ పార్వతి కైలాసేశ్వర స్వామి ఆలయంలో నిర్వహించిన లక్షపత్రి పూజా కార్యక్రమంలో కొత్తపేట నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పాల్గొన్నారు. ఆలయ అర్చకులు ఎమ్మెల్యేకు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తరువాత కమ్మిరెడ్డిపాలెం శ్రీ తాళ్లమ్మ గుడి వద్ద జరిగిన వన సమారాధనలో, అంబాజీపేట కోర్లపటివారిపాలెం నిర్వహించిన కాపు వన సమారాధనలోనూ ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ కార్యక్రమాలలో ఆకుల రామకృష్ణ, రెడ్డి రామకృష్ణ, సూరవరపు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు

## డిసెంబర్ లోపు డెఫ్ ఖాతాల సొమ్ము రీఫండ్ చేయాలి : ఆర్‌బిఐ జీఎం ఆర్కే మహాన






**కాకినాడ, పెన్ పవర్,నవంబర్14 :**బ్యాంక్ ఖాతాలలో జమ చేసిన సొమ్మును మరిచిపోయి యాక్టివ్‌గా లేని ఖాతాలను (డఫ్ అకౌంట్స్ ) తిరిగి చెల్లించే ప్రక్రియను వేగవంతం చేయాలని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డిసెంబర్ 2025 వరకు గడువు నిర్ణయించినట్టు ఆర్‌బిఐ జనరల్ మేనేజర్ ఆర్కే మహాన తెలిపారు. కాకినాడ తిలక్ వీధిలోని యూనియన్ బ్యాంక్ స్టేట్ కార్యాలయంలో డెఫ్ ఖాతాలపై అవగాహన కార్యక్రమం లీడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ చి.ఎస్.వి. ప్రసాద్ అధ్యక్షత వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆర్కే మహాన మాట్లాడుతూ బ్యాంకులు డిసెంబర్ నెలాఖరికల్లా డెఫ్ ఖాతాలలో ఉన్న సొమ్మును సంబంధిత ఖాతాదారులకు చెల్లించే చర్యలను పూర్తి చేయాలని సూచించారు. ప్రజలు కూడా తమ మరిచిపోయిన ఖాతాలను ధృవీకరించుకొని గడువు ముగియకముందే ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సుమారు రూ. 2.89 కోట్ల రూపాయలను కస్టమర్లకు రీఫండ్ చేసినట్టు అధికారులు వెల్లడించారు. మిగిలిన రూ. 99 కోట్లను కూడా డిసెంబర్ 2025 లోపు ఖాతాదారులకు సెటిల్ చేయాలని ఆర్కే మహాన బ్యాంకర్లకు ఆదేశించారు. కార్యక్రమంలో మేనేజర్ రామకృష్ణ, యు బి ఐ డిప్యూటీ రీజినల్ మేనేజర్ సునీత, ఏపీజీబీరీజినల్ మేనేజర్ శ్రీనివాస్, ఎల్ఐసి బ్రాంచ్ మేనేజర్ సుబ్రహ్మణ్యం, ఎస్బిఐ చీఫ్ మేనేజర్ సుబ్రహ్మణ్యేష్, మరియు వివిధ బ్యాంకుల అధికారులు పాల్గొన్నారు.

## అంగన్వాడి సెంటర్లు ప్రభుత్వ పాఠశాలల్లో విలీనం ఆపాలి.

అంగన్వాడీ సెంటర్లను ప్రీ స్కూల్ పిల్లలతో బలోపేతానికి చర్యలు తీసుకోవాలి.



**కిర్లంపూడి, పెన్ పవర్ నవంబర్, 14:**అంగన్వాడీ కేంద్రాలలో ప్రీ స్కూల్ పిల్లలు తగ్గిపోతున్నారని నెపంతో అంగన్వాడీ సెంటర్లను విలీనం చేయాలని ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తుందని పలువురు అంగన్వాడీ కార్యకర్తలు ఆరోపించారు. అంగన్వాడీ సెంటర్లలలో ప్రీ స్కూల్ బలోపేతం చేయాలంటే 3 నుండి 6 సంవత్సరాల లోపు పిల్లలను రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీ కేంద్రాలలో నమోదు అయ్యే విధంగా జి ఓ ఇవ్వాలని, ప్రీ స్కూల్ పిల్లలకు తల్లికి వందనం అమలు చేయాలని, ఎఫ్ఆర్ఎస్ రద్దు చేయడమే కాకుండా, మెనూ క్వాంటిటీ పెంచాలని, ప్రీ స్కూల్ పిల్లలకు యూనిఫామ్, టై, బెల్టు, బూట్లు ఇవ్వాలని, అంగన్వాడీలకు, ఆన్ లైన్ వర్క్ తగ్గించడంతోపాటు, అదనపు పనిబారం తగ్గించాలని పలు డిమాండ్ లతో కూడిన వినతిపత్రాన్ని ఈఓపిఆర్డికి అందజేశారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ రత్నం, పి మంగయమ్మ, షేక్ హసీనా బేగం, పి ప్రభావతి, ఎం నూకరత్నం, కె కుమారి, కె విజయదుర్గ, అధిక సంఖ్యలో అంగన్వాడీ పిల్లలతల్లులు పాల్గొన్నారు.

# బీహార్‌లో ఎన్డీఏ ఘనవిజయం -నరేంద్రమోదీ నీతివంతమైన నాయకత్వానికి పట్టం





బీజేపీ విజయోత్సవంలో నేతల హర్షం

**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, నవంబర్ 14:**బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి ఘనవిజయం సాధించడం ద్వారా నరేంద్రమోదీ నాయకత్వంలోని నీతివంతమైన, అభివృద్ధి ప్రధాన పరిపాలనకు ప్రజలు పట్టం కట్టారని బీజేపీ నాయకులు అన్నారు. గురువారం సాయంత్రం తాడేపల్లిగూడెం శ్రీకృష్ణదేవరాయ సర్కిల్ పోలీస్ ఐలాండ్ వద్ద బీజేపీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో విజయోత్సవ కార్యక్రమం జరిగింది. పట్టణ అధ్యక్షులు దువ్వ శ్రీనివాస్ ఆధ్వర్యం వహించారు.

ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యదర్శి భోగి రెడ్డి ఆదిలక్ష్మి మాట్లాడుతూ "కాంగ్రెస్ పార్టీతోపాటు మహాఘట్ బంధన్ పై ప్రజలు నమ్మకం కోల్పోయారు. అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న నరేంద్రమోదీ ఎన్డీఏకి బీహార్ ప్రజలు పట్టం కట్టారు" అని పేర్కొన్నారు. మైనార్టీలపై ప్రతిపక్షాలు చేసిన తప్పుడు ప్రచారం ప్రజలు తిరస్కరించారని, 25 మైనార్టీ ప్రభావిత నియోజకవర్గాల్లో 24 స్థానాలను ఎన్డీఏ గెలుచుకోవడం ప్రజల విశ్వాసానికి నిదర్శనమన్నారు. కాంగ్రెస్ పార్టీ కేవలం రెండు సీట్లకే పరిమితమైందని తెలిపారు.

బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఈతకోట తాతాజీ మాట్లాడుతూ "ప్రతిపక్షాల దుష్ప్రచారాన్ని తిప్పికొట్టి అభివృద్ధికి పట్టం కట్టిన ప్రజలకు కృతజ్ఞతలు" అన్నారు. దేశ అభ్యున్నతి దిశగా ఎన్డీఏ ప్రభుత్వం చేస్తున్న కృషి వల్లే ఈ భారీ విజయం సాధ్యమైందన్నారు. పూర్వ పట్టణ అధ్యక్షులు ముప్పిడి సురేష్ రెడ్డి, పెంటపాడు మండల అధ్యక్షులు ఇమంది శ్రీనివాస్ మాట్లాడారు. బీహార్ ఎన్నికల ఫలితాలు మోదీ నాయకత్వంపై ప్రజల నమ్మకానికి నిదర్శనం అని అభిప్రాయం వ్యక్తం చేశారు.

కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కంచుమర్తి నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి చిట్యాల రాంబాబు, ఉపాధ్యక్షులు లచ్చిరెడ్డి సత్యనారాయణ, కావ్యరెడ్డి, కార్యదర్శులు కసిరెడ్డి నాగదుర్గ, తుమరాడ చిన్నా, మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్నేటి వెంకటలక్ష్మి, అలాగే పలు బీజేపీ మోర్చాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. కార్యకర్తలు భారీగా నినాదాలు చేస్తూ జెండాలు ఊపడంతో ప్రాంతం సందడిగా మారింది. అనంతరం మిఠాయిలు పంచుకున్నారు.

# పరకామణి కేసులో ఫిర్యాది సతీష్ కుమార్ మరణం ముమ్మాటికి హత్యే

ఎమ్మెల్యే, టిటిడి బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ



**జగ్గంపేట, పెన్ పవర్, నవంబర్ 14:** టిటిడి పరకామణి కేసులో ప్రధాన కంప్లైంట్ దారుడు విజిలెన్స్ ఏవి ఏఎస్ఓ అధికారి సతీష్ కుమార్ ను హత్య చేసి ఆత్మహత్యగా చిత్రీకరిస్తున్నారని జగ్గంపేట ఎమ్మెల్యే, తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండల సభ్యులు జ్యోతుల నెహ్రూ ఆరోపించారు. ఈ సందర్భంగా జగ్గంపేట క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. గుంతకల్లు నుండి ఆయన ప్రయాణం చేస్తున్నాడని వారు అంటున్నారని దుండగులు ట్రైన్ కింద పెట్టి హత్య చేశారని నేను నమ్ముతున్నానన్నారు. లోక్ అదాలత్ లో పెట్టీ కేస్ విత్ డ్రా చేయించిన వారు ఇప్పుడు సతీష్ కుమార్ వస్తున్న సంధర్భంగా హత్య చేసి ఆత్మహత్యగా క్రియేట్ చేశారని ఆరోపించారు. గతంలో పరిటాల కేసుల్లో ఉన్న సాక్షులను, వివేకానంద రెడ్డి హత్య కేసులో సాక్షలను ఇదేవిధంగా హతమార్చారన్నారు. ఈ కేసులో ముద్దాయిలుగా ఉన్నవారే వైసిపి గుండాలు సతీష్ కుమార్ ను హత్య చేశారని ఈ విషయాన్ని నేను ఖండిస్తున్నానన్నారు. ప్రభుత్వం సుమోటో కేసు గా తీసుకుని నిగ్గ తేల్చాలన్నారు. సిట్టింగ్ జడ్జితో వాస్తవాలను బయటకు తీయాలన్నారు. వందల కోట్ల రూపాయలు తాడేపల్లి ప్యాలస్ వరకు సంబంధం ఉంది కాబట్టి ఇందులో ఉన్న ప్రతి ఒక్కరిని వెలికి తీసి తీవ్రంగా శిక్షించాలని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఎస్వీఎస్ అప్పలరాజు, జీను మణి బాబు, కొత్త కొండబాబు, పాండ్రంగి రాంబాబు పాల్గొన్నారు.

# ఉమర్ అలీషా ఇంగ్లీష్ మీడియం స్కూల్లో ఘనంగా చిల్డ్రన్స్ డే వేడుకలు






**కిర్లంపూడి,పెన్ పవర్, నవంబర్,14:**కాకినాడ జిల్లా కిర్లంపూడి మండలం గెద్దనాపల్లి గ్రామంలో డా.ఉమర్ అలీషా ఇంగ్లీష్ మీడియం స్కూల్లో చిల్డ్రన్స్ డే శుక్రవారం వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉమర్ అలీషా ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ ఇనకోటి గంగాధర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.బాలల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు ఆటల పోటీలు,పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి గెలుపొందిన వారికి చైర్మన్ ఇనకోటి గంగాధర్ చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారు.ఈ సందర్భంగా ఇనకోటి గంగాధర్ మాట్లాడుతూ భారత తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ జన్మదినం సందర్భంగా బాలల దినోత్సవం జరుపుకుంటామని బాల బాలికలకు వివరించారు.సమాజంలో చెడు అలవాట్లకు పిల్లల దూరంగా ఉండాలని,అందుకు తల్లిదండ్రుల పర్యవేక్షణ ఖచ్చితంగా ఉండాలని తెలిపారు.నేటి సమాజంలో విద్యార్థులను చెడు మార్గం వైపు ఉసిగొల్పుతున్న మొబైల్ ఫోన్లకు విద్యార్థుల దూరంగా ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆకుల నవీన్, ఆకుల కృష్ణ,శీతాల రవి తదితరులు పాల్గొన్నారు.

# సమిష్టి కృషితో సహకార సంఘాలు బలోపేతం



**పెద్దాపురం, పెన్ పవర్, నవంబర్ 14:** సమిష్టి కృషితోనే సహకార సంఘాలు బలోపేతమవుతాయని కట్టమూరు ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం సీఈవో శానపల్లి నాగభూషణం అన్నారు. అఖిల భారత సహకార వారోత్సవాలు మండల పరిధిలోని కట్టమూరు గ్రామంలో శు క్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా స్థానిక ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం కార్యాలయంలో సీఈవో నాగభూషణం కార్యాలయ సిబ్బందితో కలిసి ఏడురంగుల సహకార పతాకాన్ని ఆవిష్కరించి సహకార ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సహకార వారోత్సవాలు ఈ నెల 14 నుంచి 20 వరకు నిర్వహిస్తున్నామన్నారు. పీఏసీఎస్ లు బలోపేతానికి డిసీసీబీ, ఆప్కాబ్ లు కృషి చేస్తున్నాయని, అందుకు అనుగుణంగా సంఘ సిబ్బంది బాధ్యత, అంకితభావంతో పనిచేయాలని పేర్కొన్నారు. అలాగే ఈ వారోత్సవాల్లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న రైతు సంక్షేమ కార్యక్రమాలను, సహకార బ్యాంకులు ఇస్తున్న రుణాలు, రాయితీలపై ప్రజలకు అవగాహన కల్పించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ సిబ్బంది రాజమండ్రి హిమ శేషాద్రి, తదితరులు పాల్గొన్నారు. అలాగే కాండ్రకోట, పులిమేరు, రాయభూపాలపట్నం గ్రామాల్లోని పీఏసీఎస్ కార్యాలయాల్లో సీఈవోలు, సిబ్బంది సహకార వారోత్సవాలను ఘనంగా ప్రారంభించారు.

# ఏపీ ఎన్జీవో జగ్గంపేట యూనిట్ అధ్యక్షులుగా పెట్టా ప్రభాకర్



**జగ్గంపేట, పెన్ పవర్, నవంబర్ 14:** జగ్గంపేట తాలూకా యూనిట్ ఏపీ ఎన్జీవో అసోసియేషన్ ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయి. శుక్రవారం జగ్గంపేటలోని వ్యవసాయ మార్కెట్ కార్యాలయం నందు జగ్గంపేట యూనిట్ ఎన్నికలను ఎన్నికల అధికారి టీవీ సత్యనారాయణ, వి.క్రాంతి కుమార్, సరేలే చంద్రరావు పర్యవేక్షణలో నిర్వహించారు. జగ్గంపేట, కిర్లంపూడి, గండేపల్లి మండలాల ఉద్యోగులకు యూనిట్ నందు ఎన్నికలో జగ్గంపేట ఏపీ ఎన్జీవో అధ్యక్షులుగా సోషల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ డబ్ల్యూహెచ్వో పెట్టా ప్రభాకర్ ఎన్నికయ్యారు. అసోసియేషన్ అధ్యక్షులుగా ఏ.చల్లారావు, ఎల్. నాగేశ్వరరావు, ఉపాధ్యక్షులుగా సిహెచ్ పారా పాల్ కుమార్, కే.రాజరత్నం, సెక్రటరీగా ఎం.సునీల్ కుమార్, పి.గణేష్ కుమార్, జాయింట్ సెక్రటరీగా ఎస్.బాబ్జి, ఎన్ ఎస్ జి ప్రసన్న కృష్ణ, మహిళ జాయింట్ సెక్రటరీగా పి.రోజా, కోశాధికారిగా సిహెచ్ వెంకటేశ్వరరావు నియమితులయ్యారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఏపీ ఎన్జీవో జిల్లా అధ్యక్షులు జి.రామ్మోహన్ నాయుడు, జిల్లా కార్యదర్శి పాలపర్తి మూర్తిబాబు, జిల్లా సహాధ్యక్షుడు మట్టపర్తి వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షులు కెవిఎన్వి ప్రసాద్, కార్యనిర్వాహక కార్యదర్శి ఏరు బండి రామకృష్ణ, సంయుక్త కార్యదర్శి టి.చార్లెస్ పాల్ తదితరులు సాలువాలు పూలమాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

# గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు

నేటి బాలలు, యువత పఠనంపై దృష్టి సారించాలి - ఎమ్మెల్యే బండారు





**కొత్తపేట, పెన్ పవర్, నవంబరు14:**

కొత్తపేట శాఖా గ్రంథాలయంలో శుక్రవారం ప్రారంభమైన గ్రంథాలయ వారోత్సవాల్లో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పాల్గొన్నారు. అనంతరం సరస్వతీదేవి, తొలి ప్రధాని నెహ్రూ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు, ఆధునిక దేవాలయాలంటూ కొనియాడారు. అయ్యంకి వెంకట రమణయ్య, పాతూరి నాగభూషణం, గాడిచర్ల హరిసర్వోత్తమరావు వంటి మహామహులు గ్రంథాలయ ఉద్యమానికి ఊపిరి పోశారని గుర్తుచేశారు. ప్రతి సంవత్సరం నెహ్రూ జయంతి (నవంబర్ 14) నుండి 20 వరకూ గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహించడం ఆనవాయితీగా కొనసాగుతోందని వివరించారు.

డిజిటల్ యుగంలో పుస్తక పఠనం తగ్గిపోతున్న నేపథ్యంలో, పుస్తక పఠనమే మేధాశక్తిని పెంపొందిస్తుందన్నారు. బాలలు, యువత పఠనంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. ఒకప్పుడు గ్రంథాలయాలు జ్ఞానార్జన కేంద్రాలుగా ఉండేవి ఆ స్వర్ణయుగం తిరిగి రావాలి అని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

కొత్తపేట గ్రంథాలయం తన హయంలోనే నిర్మాణం పొందిందని, అప్పట్లో జి.ఎం.సి బాలయోగి, కోడెల శివప్రసాద్, మెట్ల సత్యనారాయణ వంటి నాయకులు ప్రారంభోత్సవానికి విచ్చేసిన సంఘటనలను స్మరించారు.విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో డిజిటల్ లైబ్రరీల అభివృద్ధి జరుగుతోందని, తమ పరిధిలోని గ్రంథాలయాలను కూడా అభివృద్ధి చేయడానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో కంఠంశెట్టి శ్రీనివాస్, బూసి జయలక్ష్మి భాస్కరరావు, పాలూరి సత్యానందం, విల్లా మారుతీ, తమ్మన సాయి ప్రసాద్, యెలిశెట్టి ప్రభాకర్, వాసంశెట్టి సత్యనారాయణతో పాటు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్రంథాలయాలు విజ్ఞానానికి దేవాలయాలు




**మున్సిపల్ చైర్ పర్సన్ బొడ్డు తులసి మంగతాయారు**

**ఘనంగా ప్రారంభమైన జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు**

**పెద్దాపురం, పెన్ పవర్, నవంబర్ 14:** గ్రంథాలయాలు విజ్ఞానానికి దేవాలయాలు వంటివని పెద్దాపురం మున్సిపల్ చైర్ పర్సన్ బొడ్డు తులసి మంగతాయారు అన్నారు. పట్టణ పరిధిలోని స్థానిక ప్రథమశ్రేణి శాఖా గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి మున్సిపల్ చైర్ పర్సన్ బొడ్డు తులసి మంగతాయారు, వైస్ చైర్మన్ నెక్కంటి సాయిప్రసాద్ ముఖ్య అతిథులుగా హాజరై జ్యోతి ప్రజ్వలన గావించారు. గ్రంథాలయాధికారి పాలంకి నాగరాజు అధ్యక్షతన జరిగిన ప్రారంభోత్సవ సభలో వారు మాట్లాడుతూ గ్రంథాలయాలు సమాజ అభివృద్ధిలో అంతర్భాగమని, గ్రంథాలయాలను అన్ని తరగతుల వాళ్లు ఉపయోగించుకుని అభివృద్ధి చెందాలని కోరారు. గ్రంథాలయానికి వచ్చే విద్యార్థులు ఎంతో క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించి ఉన్నత చదువులు చదివి ఉద్యోగావకాశాలు సంపాదించాలని కోరారు. ఈ సందర్భంగా గ్రంథాలయోద్యమ పితామహుడు అయ్యంకి వెంకట రమణమూర్తి సేవలను కొనియాడారు. గ్రంథాలయాలు స్వాతంత్ర్య సముపార్జనలో భాగంగా సామాన్య ప్రజానీకానికి సమాచారాన్ని అందజేయడంలో ప్రముఖ పాత్ర వహించాయని గుర్తుచేశారు. అనంతరం గ్రంథాలయ వారోత్సవాల ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినీ, విద్యార్థుల స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణ ప్రదర్శన విశేషంగా ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు గవరసాన సూర్య చక్రరావు, గుర్రాల యాకోబు, గ్రంథాలయ సిబ్బంది సింగం బుల్లియ్య, పాఠకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉత్సాహంగా బాలల దినోత్సవం



**పెద్దాపురం, పెన్ పవర్, నవంబర్ 14 :** నేటి బాలలే రేపటి భావి భారత పౌరులని జవహర్ నవోదయ విద్యాలయ ప్రిన్సిపాల్ బి. సీతాలక్ష్మి అన్నారు. భారతదేశ తొలి ప్రధానమంత్రి, స్వాతంత్ర సమరయోధుడు జవహర్ లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకుని బాలల దినోత్సవాన్ని స్థానిక పిఎంశ్రీ జవహర్ నవోదయ విద్యాలయాలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నెహ్రూ చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ప్రిన్సిపాల్ సీతాలక్ష్మి మాట్లాడుతూ పిల్లల సృజనాత్మకతను వెలికితీయడానికి విద్యాలయాలు ఒక మంచి వేదికలని అన్నారు. బాలల బంగారు భవిష్యత్ కోసం సమిష్టిగా కృషి చేయాలని తెలిపారు. అనంతరం విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతుల ప్రధానం చేశారు. అలాగే విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు, వేషధరణలు, తదితర కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు హేమలత, లైబ్రేరియన్ రాజ్యలక్ష్మి, సనపల సత్యనారాయణ, ఎం. భాస్కరరావు, తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలు పాటించకుంటే లైసెన్సులు రద్దు

* జిల్లా వ్యవసాయాధికారి విజయ్ కుమార్



**పెద్దాపురం, పెన్ పవర్, నవంబర్ 14 :** ఎరువులు, విత్తనాలు, పురుగుమందుల విక్రయాల్లో నిబంధనలు పాటించకుంటే లైసెన్సులు రద్దు చేయడంతో పాటు కేసులు నమోదు చేస్తామని జిల్లా వ్యవసాయాధికారి ఎన్. విజయకుమార్ హెచ్చరించారు. స్థానిక వ్యవసాయ సహాయ సంచాలకులు కార్యాలయంలో పెద్దాపురం, కిర్లంపూడి మండలాలకు చెందిన ఎరువులు, పురుగుమందుల డీలర్లతో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీలర్లను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ పెద్దాపురం మండలంలో 16, కిర్లంపూడి మండలంలో 18 ధాన్యం కొనుగోలు ఇప్పటికే ప్రారంభించడం జరిగిందని, ధాన్యాన్ని ప్రభుత్వం నిర్ధారించిన మద్దతు ధరకు కొనుగోలు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. రాబోయే దాళ్వా సీజనుకు కావలసిన ఎరువులను అవసరమైన మేరకు ముందుగానే నిల్వ చేసుకోవాలని, ఎవరైనా ఎరువులను ఎంఆర్పీకి మించి అమ్మినవారిపై కఠిన చర్యలు తీసుకోవటం జరుగుతుందని హెచ్చరించారు. ప్రతీ రోజు స్టాకు రిజిస్టర్, ఈ పోస్ మిషన్లలో ఎరువుల అమ్మకాల వివరాలు తప్పనిసరిగా నమోదు చేయాలన్నారు. ప్రతీ విక్రయానికి సంబంధించి రైతులకు బిల్లులు ఇవ్వాలని, అలాగే విత్తనాలు మొలకశాతం చూసిన తర్వాతే విక్రయించాలన్నారు. పంట కోత ప్రయోగాలను అత్యంత శ్రద్ధతో నిర్వహించాలని గ్రామ వ్యవసాయ సహాయకులను ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పెద్దాపురం సహాయ వ్యవసాయ సంచాలకులు నల్లి దైవకుమార్, పెద్దాపురం మండల వ్యవసాయ అధికారి కొమ్మోజు సంజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో లక్ష బిల్వార్చన



**పెద్దాపురం, పెన్ పవర్, నవంబర్ 14 :** మండల పరిధిలోని కట్టమూరు గ్రామంలో గల శ్రీరాజరాజేశ్వరీ సమేత రామలింగేశ్వరస్వామి వారి దేవాలయంలో కార్తీక బహుళ దశమి తిథి పురస్కరించుకుని లక్ష బిల్వార్చన కార్యక్రమం శుక్రవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆలయ అర్చకుడు కొత్తలంక శివరామమూర్తి ఆధ్వర్యంలో వేద పండితులు తొలుత రామలింగేశ్వరస్వామి వారిని వివిధ రకాల సుగంధ పుష్పాలతో విశేషంగా అలంకరించి గణపతి పూజ, కలశస్థాపన, మహారుద్రాభిషేకం, మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, పంచామృత అభిషేకాలు, సకల దేవతా పూజలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఆలయ పరిసరాలన్నీ భక్తుల శివనామ స్మరణలతో మార్మోగాయి. త్రినేత్రుడు, త్రిగుణాతీతుడు అయిన పరమేశ్వరుడికి మారేడు దళాలంటే మహా ఇష్టమని, ఆ పరమ శివుడిని మారేడు దళాలతో అర్చిస్తే పుణ్యఫలాలు పొందవచ్చని, మారేడు చెట్టు మహిమ గురించి శివ పురాణం విద్యేశ్వర సంహిత సాధ్యసాధన ఖండం ఇరవై రెండో అధ్యాయం వివరిస్తుందని ఈ సందర్భంగా వేద పండితులు భక్తులకు వివరించారు. సాయంత్రం స్వామి వారికి మహా మంగళహారతి, దీపోత్సవం నిర్వహించిన అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు పంచిపెట్టారు.

## మరిడమ్మ సన్నిధిలో వైభవంగా స్వర్ణ పుష్పార్చన



**పెద్దాపురం, పెన్ పవర్, నవంబర్ 14 :** పెద్దాపురం పట్టణంలో కొలువైన మరిడమ్మ దేవస్థానంలో శుక్రవారం అమ్మవారికి స్వర్ణ, రజత పుష్పాలతో ప్రత్యేక పూజలు అత్యంత వైభవంగా నిర్వహించారు. వేకువజామున నిత్య కైంకార్యాలు నిర్వహించిన అనంతరం ఉత్సవమూర్తులను మేళతాళాలు, మంగళ వాయిద్యాల నడుమ గర్భగుడి నుంచి ఆస్థాన మండపానికి తీసుకొచ్చారు. మండపంలోని ప్రత్యేక వేదికపై అమ్మవారిని అధిష్టింపచేసి వేదపండితుల పవిత్ర మంత్రోచ్ఛారణల నడుమ ప్రత్యేక పూజలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం అమ్మవారి ప్రసాదాన్ని భక్తులకు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం అసిస్టెంట్ కమీషనర్ కె. విజయలక్ష్మి, దేవస్థానం సిబ్బంది రమణ, వేద పండితులు నాగదేవర వెంకటశాస్త్రి, ఇంద్రగంటి ప్రసాద్ శర్మ, అధిక సంఖ్యలో భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీల అభివృద్ధికి కృషి చేయాలి

### మున్సిపల్ ఆర్డీ నాగనరసింహారావు



**పెద్దాపురం, పెన్ పవర్, నవంబర్ 14 :** మున్సిపాలిటీల అభివృద్ధికి సహకరిస్తూ అదేస్థాయిలో ప్రజలకు మెరుగైన సౌకర్యాల కల్పన, సకాలంలో సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని మున్సిపల్ ఆర్డీ సీహెచ్ నాగనరసింహారావు అన్నారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో రెవెన్యూ, ఇంజనీరింగ్, శానిటేషన్, టౌన్ ప్లానింగ్, సచివాలయ సిబ్బందితో శుక్రవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. పట్టణాల్లో ఆదాయ వనరులు పెంపు, అభివృద్ధి ప్రాధాన్యతలను గుర్తించి ముందుకు సాగాలన్నారు. ఆస్తి పన్ను, త్రాగునీరు, ట్రేడ్ లైసెన్స్ పన్నులు నూరుశాతం పూర్తిచేయాలన్నారు. ఆదాయం వచ్చే వనరులపై దృష్టిసారించడంతో పాటు పట్టణంలో శానిటేషన్ మెరుగుపరచాలని ఆదేశించారు. మున్సిపాలిటీలో అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు చేపట్టాలని, పట్టణములో ఉన్న సినిమా పోస్టర్లు, ప్రకటనల పోస్టర్లు ఎప్పటికప్పుడు తొలగించాలని అన్నారు. అలాగే మేజర్ డ్రైన్లలో సిల్ట్ ను ఏప్రిల్-2026 నాటికి తొలగించుటకు చర్యలు తీసుకోవాలని, నీటి సరఫరా పైపులైన్లలో ఏర్పడే లీకులను అరికట్టాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ కె. శ్రీకాంత్ రెడ్డి, మేనేజర్ యు. జ్యోతీరాణి, డీఈ డి.ఎస్.ప్రకాశరావు, ఆర్ఓ ఎస్. అచ్యుతరాజు, టీపీవో చింతా ఫణికుమార్, తదితరులు పాల్గొన్నారు.

## బీహార్ ఎన్నికల్లో ఎన్డీఏ విజయంతో కంబాల ఆధ్వర్యంలో సంబరాలు





**గోకవరం , పెన్ పవర్,నవంబర్ 14:** శుక్రవారం వెలువడిన బీహార్ ఎన్నికల ఫలితాల్లో ఎన్డీఏ కూటమి భారీ విజయం సాధించడంతో విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో గోకవరం తంటికొండ రోడ్డులోని సీఎండీ కార్యాలయం వద్ద పార్టీ నాయకులు, కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ రోజు బీహార్ ఎన్నికల్లో బీజేపీ ఎన్డీఏ కూటమి భారీ విజయం సాధించడం సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, ఎన్డీఏ కూటమికి, పార్టీ నాయకులు, కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు. నరేంద్ర మోడీ పరిపాలనలో అన్ని రాష్ట్ర ప్రజలు సంతృప్తికరంగా ఉన్నారన్నారు. బీహార్ ఎన్నికల్లో బీజేపీ గురించి తప్పుగా మాట్లాడిన వారికి ఈ ఫలితాలు చెంపపెట్టు అన్నారు. దేశంలోనే అత్యంత ప్రజాధారణ పొందిన పార్టీగా బీజేపీ పార్టీ నిలిచిందన్నారు. ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీని తిరస్కరించారని, బీహార్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి వచ్చిన సీట్లే ఇందుకు నిదర్శనం అన్నారు. కాంగ్రెస్ పార్టీ భారత దేశాన్ని ముక్కలు గా విడదీసి పరిపాలించాలని ప్రయత్నాలు చేస్తుందని, ఆరోపించారు. ఈరోజు బీహార్ లో ఎన్డీఏ భారీ విజయాన్ని ప్రతి ఒక్కరూ సంబరాలు చేసుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం సీఎండీ లే అవుట్ నుంచి దేవి చౌక్ మీదుగా ప్రధాన సెంటర్లో ఉన్న బీజేపీ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం బాణసంచా కాల్పులు చేపట్టి, కేక్ కటింగ్ నిర్వహించి వాహనదారులు, ప్రజలకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు వరసాల ప్రసాద్, దాసరి ధర్మరాజు, బత్తుల నానాజీ, పెద్దాడ వెంకన్న దొర, అచ్చరావు, నాగ రమేష్, మండే గౌతమ్, మణికంఠ, బత్తిన వీరాంజనేయులు, జాజుల నరసింహమూర్తి, చింతల కన్నారావు, నెల్లి శ్రీను, కేబుల్ రాజు, హర్ష, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## అడ్డతీగలలోఘనంగా బాలల దినోత్సవం వేడుకలు...



**అడ్డతీగల పెన్ పవర్ నవంబర్14:** జిపిఎస్ ఎస్ఆర్సి అడ్డతీగల పాఠశాల లో బాలల దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి పి .శ్రీనివాసరావు పాల్గొని విద్యార్థులకు బహుమతులు, చాక్లెట్స్ స్వీట్స్ అందించారు. భారత మొదట ప్రధానమంత్రి శ్రీ జవహర్లాల్ నెహ్రూ పుట్టిన రోజును బాలల దినోత్సవం గా భారత ప్రభుత్వం నిర్వహిస్తుందని ఎంఈఓ శ్రీనివాసరావు అన్నారు. విద్యార్థులు చిన్నప్పటినుండి చదువు పట్ల ,ఆటల పట్ల శ్రద్ధ కలిగి ఉండాలని, గురువుల యందు భక్తి శ్రద్ధలతో ఉండాలని, భవిష్యత్తులో మంచి భావి పౌరులుగా తయారవ్వాలని బాగా చదువుకోవాలని,విద్యార్థులకు తెలియజేశారు. అనంతరం పాఠశాలను పాఠశాల పరిసరాలను పరిశీలించిన ఎంఈఓ , ప్రధానోపాధ్యాయులు ఎస్. నాగన్న దొర ,ఉపాధ్యాయురాలుని ఎంఈఓ శ్రీనివాసరావు అభినందించారు. విద్యార్థులు యొక్క నైపుణ్యాలను వారి పట్ల శ్రద్ధ చక్కగా చూపిస్తున్నారని పాఠశాల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు.

## జవహర్ లాల్ నెహ్రూ సేవలు చిరస్మరణీయం



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, నవంబర్ 14** స్వాతంత్ర్య సమరయోధులు, మాజీ ప్రధాని, భారత రత్న, నవభారత నిర్మాత జవహరలాల్ నెహ్రు జయంతి సందర్భంగా స్థానిక మెయిన్ రోడ్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఎదురుగా పాత కూరగాయలు మార్కెట్ వద్ద గల నెహ్రూ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బాలేపల్లి మురళీధర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు టీకే విశ్వేశ్వరరెడ్డి, పిసిసి ఉపాధ్యక్షుడు మార్టిన్ లూథర్ ముఖ్య అతిథులుగా విచ్చేసారు. బాలేపల్లి మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత అభివృద్ధి పథంలో నడిపించడనికి పంచవర్ష ప్రణాలికలు, పెద్ద డ్యామ్ లు నిర్మాణం చేసిన ఘనత నెహ్రూకే దక్కుతుందన్నారు. మంచి పరిపాలనాదక్షుడిగా దేశాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపించిన అటువంటి నాయకుడిని ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలన్నారు. పంచవర్ష ప్రణాలికలు అమలు చేసి దేశాన్ని అన్ని రంగాల్లో ప్రగతి బాటలో నడిచేలా కృషిచేసిన మహనీయుడు నెహ్రూ అన్నారు. టీకే మాట్లాడుతూ ప్రధాని మోదీ పదే పదే నెహ్రూపై విమర్శలు చేస్తున్నారని, నెహ్రూ దేశానికి చేసిన అభివృద్ధి నేటికి కూడా కళ్లకు కట్టినట్టుగా కనిపిస్తోందన్నారు. నెహ్రూ మార్క్ పాలన చేయలేక దేశాన్ని అప్పుల పాలు చేసిన మోదీ దేశాన్ని ముందుకు నడిపించడంలో విఫలమయ్యారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో పిసిసి కార్యదర్శి బెజవాడ రంగారావు, ఉ పాధ్యక్షుడు మార్టిన్ లూథర్ మాట్లాడుతూ నెహ్రూ దేశానికి చేసిన సేవలను చిరస్మరణీయమని కొనియాడారు. అనంతరం బాలలకు పుస్తకాలు, పెన్నులు, స్వీట్స్ పంపిణీ చేసారు. ప్రచార కమిటీ అధ్యక్షులు డాక్టర్ వడయార్, జిల్లా కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ దేవత సుధాకర్, అధికార ప్రతినిధి అడుసుమిల్లి రమేష్, మచిలీపట్నం జిల్లా కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ చంద్రశేఖర్, సిటీ కాంగ్రెస్ సెక్రెటరీ పట్నాల శ్రీనివాస్, ఎస్సీ సెల్ బత్తిన చంద్రరావు, డాక్టర్స్ సెల్ అధ్యక్షులు డాక్టర్ రాజశేఖర్, జిల్లా లింగ్విస్టిక్ చైర్మన్ కిషోర్ కుమార్ జైన్, కేకేసి జిల్లా చైర్మన్ దొంతమళ్ల రామ్ కుమార్, తాడి హరిబాబు, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## షుగర్ వ్యాధి పై అవగాహన...







**అడ్డతీగల, పెన్ పవర్,నవంబర్ 14:** శుక్రవారం అడ్డతీగల గవర్నమెంట్ హాస్పటల్ లో వరల్డ్ డయాబెటిస్ డే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డయాబెటిస్ యొక్క లక్షణాలను డాక్టర్ శ్రీహర్షవివరిస్తూ,ఉదయం తినకముందు 110,తిన్న గంట్టనరకు 140 దాటకుండా చూసుకోవాలని వివరించారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ కౌన్సిలర్ నారే. వాసు మాట్లాడుతూ అసలు డయాబెటిక్ ఎలా వస్తది? దానికి గల లక్షణాలు, దాని యొక్క ప్రాముఖ్యత వివరించారు. డయాబెటిక్ అనేది ఎక్కువగా వంశపారపర్యంగా, మరియు ఒబేసిటీ ద్వారా, అలాగే అతిగా తినడం, శరీర వ్యాయామం లేకపోవడం, బయట ఫుడ్డు తినడం ద్వారా వస్తుందనీ వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రసన్న దేవి మాట్లాడుతూ ఆడవాళ్ళలో ఎక్కువగా అతిమూత్రం మరియు అలసట నీరసంగా ఉంటే వెంటనే హాస్పటల్ కి వచ్చి వెంటనే పరీక్ష చేయించుకోవాలని తెలియజేశారు. డాక్టర్ అనూష మాట్లాడుతూ ఎక్కువమంది పంటి సమస్యతో బాధపడి ఆస్పత్రికి వచ్చి చూపించుకునే క్రమంలో షుగర్ ఉండవల్ల ఎక్కువగా అది మానకపోవడం దాన్ని తొలగించడం జరుగుతుందని,దానికి గల కారణం డయాబెటిక్ అని చెప్పారు. కార్యక్రమానంతరం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్సిడి స్టాఫ్, సీత దేవి,జానకి దేవి, లక్ష్మి, ఊహ, దేవుడు, రావణరెడ్డి,విజయ, వెంకటలక్ష్మి,అమ్మాజీ, రామలక్ష్మి రామకృష్ణ పాల్గొన్నారు.

# ఘనంగా మండలఅధ్యక్షులు బొర్రానరేష్,కుసన్మానం





- ముస్లింపెద్దలు ఎం.డి.సరఫరాజ్,ముస్లింసోదరులు
- టిడిపిపార్టీ మండలఅధ్యక్షులు బొర్రానరేష్,కుమార్,

**వి.ఆర్.పురం పెన్.పవర్.నవంబర్.14:**మండలంలోని వి.ఆర్.పురం మసీదువద్ద శుక్రవారం ముస్లిం పెద్దలుమసీదుగురువు,ఎం.డి సరఫరాజ్,మండల కో ఆప్షన్,సభ్యులుఎం.డి.రహీం,ఎం.డి.షరీఫ్,జావీద్, మజీద్,అనీఫ్,ముస్తఫా,ఎం.డి,సరీఫ్,ఆరీఫ్,జాహిద్, మైనార్టీ సెల్,అధ్యక్షులు పులి సాహెబ్,అనుముస్లిం సోదరులు ఇటీవలతెలుగుదేశంపార్టీ మండల అధ్యక్షులుగా ప్రమాణస్వీకారం చేసిన బొర్రానరేష్, కుమార్,కుముందుగా హర్షంవ్యక్తంచేస్తూ ఘనంగా శాలువాతో సన్మానంచేశారు.ఈ కార్యక్రమంలో ముస్లిం పెద్దలు మసీదు గురువు,ఎం.డి సరఫరాజ్,మండల కో ఆప్షన్,సభ్యులు ఎం.డి.రహీం,ఎం.డి.షరీఫ్,జావీద్, మజీద్,అనీఫ్,ముస్తఫా,ఆరిఫ్,జాహిద్,మైనార్టీ సెల్, అధ్యక్షులు పులి సాహెబ్,లాల్,ఖాన్,నియోజకవర్గ బీసీ సెల్,అధ్యక్షులు ముత్యాలసిద్ధార్థ (సిద్ధు)గ్రామశాఖ అధ్యక్షులు బొర్రా సూరిబాబు,అప్పాజీ,తదితరులు పాల్గొన్నారు.

# షుగర్ వ్యాధి పై అవగాహన...



**అడ్డతీగల, పెన్ పవర్,నవంబర్ 14:** శుక్రవారం అడ్డతీగల గవర్నమెంట్ హాస్పటల్ లో వరల్డ్ డయాబెటిస్ డే కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డయాబెటిస్ యొక్క లక్షణాలను డాక్టర్ శ్రీహర్షవివరిస్తూ,ఉదయం తినకముందు 110,తిన్న గంట్టనరకు 140 దాటకుండా చూసుకోవాలని వివరించారు.ఈ కార్యక్రమంలో హాస్పిటల్ కౌన్సిలర్ నారే. వాసు మాట్లాడుతూ అసలు డయాబెటిక్ ఎలా వస్తది? దానికి గల లక్షణాలు, దాని యొక్క ప్రాముఖ్యత వివరించారు. డయాబెటిక్ అనేది ఎక్కువగా వంశపారపర్యంగా, మరియు ఒబేసిటీ ద్వారా, అలాగే అతిగా తినడం, శరీర వ్యాయామం లేకపోవడం, బయట ఫుడ్డు తినడం ద్వారా వస్తుందనీ వివరించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రసన్న దేవి మాట్లాడుతూ ఆడవాళ్ళలో ఎక్కువగా అతిమూత్రం మరియు అలసట నీరసంగా ఉంటే వెంటనే హాస్పటల్ కి వచ్చి వెంటనే పరీక్ష చేయించుకోవాలని తెలియజేశారు.డాక్టర్ అనూష మాట్లాడుతూ ఎక్కువమంది పంటి సమస్యతో బాధపడి ఆస్పత్రికి వచ్చి చూపించుకునే క్రమంలో షుగర్ ఉండవల్ల ఎక్కువగా అది మానకపోవడం దాన్ని తొలగించడం జరుగుతుందని,దానికి గల కారణం డయాబెటిక్ అని చెప్పారు. కార్యక్రమానంతరం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్సిడి స్టాఫ్, సీత దేవి,జానకి దేవి, లక్ష్మి, ఊహ, దేవుడు, రావణరెడ్డి,విజయ, వెంకటలక్ష్మి,అమ్మాజీ, రామలక్ష్మి రామకృష్ణ పాల్గొన్నారు.

# కాకినాడ రెవెన్యూ ఉద్యోగుల ధాటికి రాష్ట్ర క్రీడల్లో మెరిసిన ప్రతిభ



**కాకినాడ పెన్ పవర్, నవంబర్ 14:** అనంతపురంలో ఈ నెల 7 నుంచి 9 వరకూ జరిగిన ఏపీ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ (ఏపీఆర్ఎస్ఏ) 7వ రాష్ట్ర స్థాయి క్రీడా పోటీల్లో కాకినాడ జిల్లా రెవెన్యూ శాఖ ఉద్యోగులు అద్భుత ప్రతిభ కనబరిచారు. మొత్తం 60 మంది క్రీడాకారులు వివిధ విభాగాల్లో పోటీ పడి 30 పాయింట్లతో రాష్ట్ర స్థాయి ర్యాంకింగ్స్‌లో జిల్లాకు మూడో స్థానం సాధించారు.జిల్లాల వారీగా అనంతపురం జిల్లా 38 పాయింట్లతో తొలి స్థానాన్ని, విశాఖపట్నం జిల్లా 37 పాయింట్లతో రెండో స్థానాన్ని సాధించగా, కాకినాడ జిల్లా మూడో స్థానంలో శ్రేష్ఠత ప్రదర్శించింది. మార్చ్ పాస్ట్ విభాగంలో కాకినాడ జిల్లా మొదటి స్థానాన్ని దక్కించుకుని ఆకట్టుకుంది. పురుషుల విభాగంలో టగ్ ఆఫ్ వార్ పోటీలో తొలి స్థానం, 100 మీటర్ల పరుగులో రెండో స్థానం, మెన్స్ వాకింగ్‌లో మూడో స్థానం, చదరంగంలో రన్నర్‌గా నిలిచి తమ ప్రతిభను ప్రదర్శించారు. మహిళల విభాగంలో టగ్ ఆఫ్ వార్, క్యారమ్ పోటీల్లో తొలి స్థానాలు, త్రోబాల్‌లో రెండో స్థానం సాధించారు.ఈ విజయాల అనంతరం జిల్లాకు కీర్తి తీసుకొచ్చిన క్రీడాకారులు శుక్రవారం కాకినాడ కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ షణ్మోహన్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. తమ సాధనగా గెలిచిన ట్రోఫీలు, మెడల్స్‌ను కలెక్టర్‌కు అందజేశారు. రెవెన్యూ ఉద్యోగులు క్రీడల్లో చూపిన ప్రతిభను అభినందిస్తూ కలెక్టర్ షణ్మోహన్ ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో ఏపీఆర్ఎస్ఏ జిల్లా అధ్యక్షులు త్రినాధరావు, అసోసియేట్ అధ్యక్షుడు చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి రామ్మోహన్‌రావు, కోశాధికారి వీరబాబు, తహశీల్దారు పిండి గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సిద్ధార్థ స్కూల్లో ఘనంగా బాలల దినోత్సవం



**ఆలమూరు, పెన్ పవర్, నవంబర్ 14:**మండల కేంద్రంలోని శ్రీ సిద్ధార్థ స్కూల్లో పాఠశాల డైరెక్టర్ కె.ముల్లారావు అధ్యక్షతన బాలలు ఎంతో ఘనంగా నిర్వహించారు. ముందుగా భారతరత్న, దేశ మొదటి ప్రధానిగా సేవలందించిన పండిట్ జవహర్లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ ముల్లారావు మాట్లాడుతూ గాంధీ, పటేల్ సహచర్యంతో దేశ స్వాతంత్రోద్యమంలో పాల్గొని నెహ్రూ విశేష కృషి చేశారన్నారు. అకుంఠిత దీక్ష వ్యవహార దక్షత, రాజకీయ నైపుణ్యంతో భారతదేశ గొప్పతనాన్ని ప్రపంచ దేశాలకు చాటి చెప్పినవాడు నెహ్రూ అని ఆయన కొనియాడారు. నెహ్రూకి పిల్లలు అంటే ఎంతో ఇష్టమని మన దేశ సౌభాగ్యం ప్రగతి పిల్లలు చేతిలోనే ఉండేవి అనేవారన్నారు. నేటి బాలలే రేపటి పౌరులు అని నినదించారు. నిజానికి మన దేశానికి బాలల దినోత్సవం కావాలనుకున్నప్పుడు ఆలోచించకుండానే నెహ్రూ జన్మదినాన్ని ఎంచుకున్నారన్నారు. ఇలాంటి పవిత్రమైన రోజున అలాంటి మహనీయుడును స్మరించుకోవాలన్నారు. విద్యార్థినీ విద్యార్థులు క్రమశిక్షణగా విద్యను అభ్యసిస్తూ తల్లిదండ్రులు ఉపాధ్యాయులు పెద్దలను గౌరవిస్తూ వారి మార్గదర్శకత్వంలో నడిచి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం సాంస్కృతిక ప్రదర్శనలలో భాగంగా నిర్వహించిన పిల్లల వేషధారణలు వివిధ స్కిట్లు, బాలల గీతాలు అందర్నీ ఎంతో అలరించాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్ గుణశేఖర్, జెస్సీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఆత్రేయపురం మండలంలో బాలల దినోత్సవ వేడుకలు



**ఆత్రేయపురం పెన్ పవర్ నవంబర్14:**ఆత్రేయపురం మండలంలోని వద్దిపర్రు, మెర్లపాలెం గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో శుక్రవారం బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. చిన్నారులతో పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి ఆనందోత్సాహాలతో జరిపారు.తరువాత మెర్లపాలెం 2వ పిహెచ్ పాఠశాలలో బాలబాలికలకు బాలల హక్కులు, బాల్యవివాహాల ప్రమాదాలు, పిల్లల భద్రతకు సంబంధించిన టోల్‌ఫ్రీ నెంబర్లు గురించి ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ సిబ్బంది అవగాహన కల్పించారు. నిత్య ఆరోగ్యం, పరిశుభ్రత, బాల కార్మికుల నివారణపై ప్రత్యేక చైతన్ మట్లాడించారు.కార్యక్రమంలో సీడీఎస్ సూపర్వైజర్లు కె. పద్మరకుథి, జి.ఎన్ సత్యవేరి పాల్గొని పిల్లలకు ప్రేరణాత్మక సూచనలు అందించారు. స్కూల్ ప్రధానోపాధ్యాయులు, అంగన్‌వాడీ కార్మికులు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# బాలలకు మనోవికాసం- ఆత్మరక్షణే మొదటి అడుగు






**కాకినాడ, పెన్ పవర్,నవంబర్ 14:**బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) ఆధ్వర్యంలో కాకినాడ ఉమెన్స్ జూనియర్ కాలేజీలో విద్యార్థినులకు ఆత్మరక్షణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి కరాటే ట్రైనర్ నాగదేవి హాజరై, విద్యార్థినులకు ప్రాథమిక ఆత్మరక్షణ పద్ధతులను ప్రత్యక్షంగా ప్రదర్శించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, విద్యతో పాటు ఆత్మరక్షణ శిక్షణ ప్రతి అమ్మాయికి అత్యంత అవసరమన్నారు. పాఠశాల స్థాయి నుంచే ప్రభుత్వం ఆత్మరక్షణ కోర్సును ప్రవేశపెడితే మహిళల భద్రత మరింత బలపడుతుందని తెలియజేశారు.ఐద్వా రాష్ట్ర సహాయ కార్యదర్శి సిహెచ్. రమణి మాట్లాడుతూ, విద్యార్థినులు నైపుణ్యంతో కూడిన విద్యను నేర్చుకోవాలని,శారీరక దారుఢ్యాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. దాడి జరిగినప్పుడు తాము ఎదుర్కొనే శక్తి, ధైర్యం కలిగి ఉండేందుకు ఆత్మరక్షణ శిక్షణ ఎంతో అవసరమని చెప్పారు. చదువు పూర్తి చేసి ప్రతి అమ్మాయి ఉద్యోగం చేసి ఆత్మనిర్భంధంగా నిలవాలని పిలుపునిచ్చారు.బాలల హక్కులను కాపాడుకోవడం అందరి బాధ్యతనని అన్నారు.కార్యక్రమంలో కాలేజీ ఇన్‌చార్జ్ ప్రిన్సిపల్, లెక్చరర్లు, ఐద్వా జిల్లా అధ్యక్షురాలు జి. భూలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.విద్యార్థినులు పెద్ద సంఖ్యలో హాజరై ఆత్మరక్షణపై ఆసక్తిగా నేర్చుకున్నారు.

# కాజులూరు మండలంలో ఘనంగా సహకార వారోత్సవాలు

గ్రామాల వ్యాప్తంగా జెండా ఆవిష్కరణలు, ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభం



**కాజులూరు, పెన్ పవర్, నవంబర్ 14:**కాజులూరు మండల పరిధిలోని తణుకువాడ, మంజేరు, గొల్లపాలెం, ఆర్యవటం, జగన్నాథగిరి, కాజులూరు, పెనుమళ్లి, కోలంక, పల్లిపాలెం తదితర గ్రామాల్లో సహకార వారోత్సవాలు శనివారం ఘనంగా నిర్వహించారు. ప్రతి గ్రామంలోని సహకార సొసైటీ కార్యాలయాల్లో జెండా ఆవిష్కరణలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ వారోత్సవాలకు ప్రత్యేక శోభ తీసుకొచ్చారు.గొల్లపాలెం సొసైటీ కార్యాలయంలో అధ్యక్షులు అంగర కృష్ణ, పెనుమళ్ల సొసైటీలో చైర్మన్ కొల్లు వెంకటేశ్వరరావు జెండా ఆవిష్కరించి సెల్యూట్ చేశారు. మంజేరు సొసైటీ అధ్యక్షులు గండి ధనరాజు, తణుకువాడ సొసైటీ అధ్యక్షులు పితాని సతీష్, ఆర్యవటం కార్యాలయంలో కోట తాతబ్బాయి, కోలంక సొసైటీలో చైర్మన్ బొండా నరసింహనాయుడు జెండా ఆవిష్కరించారు.సహకార వారోత్సవాల సందర్భంగా పలుచోట్ల రైతు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి రైతులకు సౌకర్యాలు అందుబాటులోకి తెచ్చారు.ఈ కార్యక్రమాల్లో సొసైటీల పాలకవర్గ సభ్యులు పోతురాజు అప్పారావు, సలాది వీరభద్రరావు, పెద్ద కాపు,కార్యదర్శి



వేగి శ్రీను, మూలారెడ్డి, మాత కృష్ణ, కూటమి నాయకులు వను వీరబ్రహ్మం, పేపకాయల బాబ్జి, నక్కా శ్రీను, పితాని సూరసేను,వల్లు అర్జున్,సిబ్బంది, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మద్దిపాటి పుట్టినరోజు సందర్భంగా ఆశ్రమంలో అన్నదానం





**గోపాలపురం,పెన్ పవర్, నవంబర్ 14**
నియోజకవర్గ శాసనసభ్యులు మద్దిపాటి వెంకట్రాజు పుట్టినరోజు పురస్కరించుకొని దేవరపల్లి, గోపాలపురం గ్రామాల మధ్య గొల్లగూడెం గ్రామ శివారులో ఉన్న భారతీ వికలాంగుల ఆశ్రమంలో శుక్రవారం అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. దేవరపల్లి మండలం బందపురం గ్రామానికి చెందిన ఓటమి అభిమానులు ఔదార్యంతో ఈ కార్యక్రమం చేపట్టారు. ముందుగా ఎమ్మెల్యే పుట్టినరోజు కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. అనంతరం గ్రామానికి చెందిన కూటమి ప్రభుత్వ అభిమానులు మద్దిపాటి పుట్టినరోజును పురస్కరించుకుని ఏర్పడి చేసిన ఆహార పదార్థాలను వృద్ధులకు, వికలాంగులకు అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ ల సహకారంతో నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఈ కార్యక్రమానికి పలువురు పాత్రికేయులు హాజరయ్యారు. వెంకటరాజు పుట్టినరోజు పురస్కరించుకుని కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at printed at SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS FLAT NO: 504, Bharat Towers, 5th lane, Dwaraka Nagar, Visakhaptanam, Andhrapradesh-530016, and published at Flat No F2, Nihar towers, Srinagar, kakinada, kakinada District, Andhrapradesh -533003 Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/2017/73154 , editorpenpower@gmail.com